NEET - 2026
అన్ని కేటగిరీలలో
10 లోపు 7 ర్యాంకులు
100 లోపు 45 ర్యాంకులు
1000 లోపు 163 ర్యాంకులు
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 12+4 వెల: 6.50

NEET - 2026
నారాయణ విద్యార్థుల్లో 33% మంది డాక్టర్లని దేశానికి అందిస్తున్న నారాయణ !
AIR 1 ARYAN GUPTA App. No. 260410023990 (CIP)
AIR 9 GAURAV SINGH App. No. 260410079810 (nPrep)

47 YEARS OF EXCELLENCE
SRAMAYEVA JAYATHE
NARAYANA® EDUCATIONAL INSTITUTIONS
nLearn® Online learning app

NEET 2026లో తెలుగు రాష్ట్రాల నుండి 2135 వరకు డాక్టర్లను సృష్టించి
నారాయణ విద్యార్థులలో ప్రతి ముగ్గురిలో ఒకరిని డాక్టర్‌ని చేసి 33% మంది డాక్టర్లని దేశానికి అందిస్తున్న నారాయణ

ఆల్ ఇండియా అన్ని కేటగిరీలలో

AIR 1 ARYAN GUPTA App. No. 260410023990 (CIP)
AIR 2 RANVEER KUMAR App. No. 260410035204 nPrep (Gen EWS)
AIR 3 ADITYA SHARMA App. No. 260410342685 nPrep (Gen EWS)
AIR 9 GAURAV SINGH App. No. 260410079810 nPrep
AIR 9 ANUSHKA CHOUDHARY App. No. 260410021314 nPrep (OBC-NCL)

ఓపెన్ కేటగిరీలో
ఆల్ ఇండియా టాప్ 10లో 2 ర్యాంకులు
ఆల్ ఇండియా టాప్ 50లో 10 ర్యాంకులు
ఆల్ ఇండియా టాప్ 100లో 18 ర్యాంకులు

nPrep : Narayana Digital Learning Programme
CIP : Coaching Integration Programme
Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

## NEET 2026 ఓపెన్ కేటగిరీలో 500 లోపు టాప్ ర్యాంకులు

AIR 15 Krish Gupta App. No. 260411104787 nPrep
AIR 16 Kartik Chaudhary App. No. 260410189559 nPrep
AIR 22 Harshil Gupta App.No. 260410024522 nPrep
AIR 30 Akshit K. Gaur App.No. 260410850821 nPrep
AIR 31 Prakhar Bansal App.No. 260410156444 nPrep
AIR 35 Sabyasachi Laskar App.No. 260410945197 nPrep
AIR 39 Ranveer Kumar App.No. 260410035204 nPrep
AIR 50 Arnav Jindal App.No. 260410211081 nPrep
AIR 56 Bhavika Gupta App.No. 260410343476 nPrep
AIR 58 Anushka Choudhary App.No. 260410021314 nPrep
AIR 71 Bhavyaa Gunwal App.No. 260410001881 Classroom
AIR 72 Krish Chauhan App.No. 260410298589 nPrep
AIR 76 Aditya Sharma App.No. 260410342685 nPrep
AIR 78 Thanth K Vijaybhai App.No. 260410543156 nPrep
AIR 79 Divit Jain App.No. 260410146253 nPrep
AIR 97 Vinayak Garg App.No. 260410140823 nPrep
AIR 125 Srinivasa Reddy. V App.No. 260410246065 Classroom
AIR 142 Chaithra Y App.No. 260410013102 Classroom
AIR 145 Nidhi Yadav. App.No. 260410255961 Classroom
AIR 150 N Sai Shravya App.No. 260411027019 Classroom
AIR 188 R Jaswanth Ram. App.No. 260410271452 Classroom
AIR 194 Lohith Kumar. Y App.No. 260410511141 Classroom
AIR 199 M B Vardhan Reddy. App.No. 260410262142 Classroom
AIR 219 Shreya Kale. App.No. 260410028123 Classroom
AIR 237 Tanush V App.No. 260410280979 Classroom
AIR 238 Eashan Jagdeep D App.No. 260410100984 Classroom
AIR 258 Nishita App.No. 260410340507 Classroom
AIR 316 S Rohith Raju. D App.No. 260410723484 Classroom
AIR 347 Vaibhav Jindal App.No. 260411216433 nPrep
AIR 357 Saisha Jain. App.No. 260410096340 Classroom
AIR 371 Prashil Makwana. App.No. 260410346182 Classroom
AIR 434 Guru Bala Akhil. A App.No. 260411007179 Classroom
AIR 486 M Yashika. App.No. 260410226839 Classroom

Disclaimer: Some students are featured more than once for securing both Open Category and Category ranks.

NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలలో టాప్ 10లో 7 ర్యాంకులు
NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలలో టాప్ 100లో 45 ర్యాంకులు
NEET 2026 ఆల్ ఇండియా అన్ని కేటగిరీలలో టాప్ 1000లో 163 ర్యాంకులు

### NEET LONG TERM 2026-27 MERIT CONCESSION

| MARKS IN NEET-2026 | % ON CONCESSIONS | MARKS IN NEET-2026 | % ON CONCESSIONS |
|---|---|---|---|
| >370 | 90% | 330-339 | 40% |
| 360-369 | 75% | 320-329 | 30% |
| 350-359 | 60% | 300-319 | 20% |
| 340-349 | 50% | | |

nConnect Tech-enabled performance tracking
NEET LONGTERM 1st BATCH STARTS FROM 20-07-2026
#YourDreamsAreOurDreams
Toll Free: 1800 102 3344
www.narayanagroup.com

47 YEARS OF EXCELLENCE

SRAMAYEVA JAYATHE

NARAYANA®

EDUCATIONAL INSTITUTIONS

nLearn® Online learning app

NEET-2026 ఫలితాల్లో 600 ఆపైన మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులు



And Many More...

EXTRAORDINARY PERFORMANCE FROM LONG TERM - VAIDYA 2025-26

| STUDENT NAME | NEET-2025 MARKS | NEET-2026 MARKS | MARKS DIFF | STUDENT NAME | NEET-2025 MARKS | NEET-2026 MARKS | MARKS DIFF |
|---|---|---|---|---|---|---|---|
| SHRIPARNA KADAM | 130 | 527 | 397 | UTTAKALLA SIRISHA | 242 | 521 | 279 |
| BHUKYA VASINI | 144 | 474 | 330 | ABDULLA SHAIK | 194 | 473 | 279 |
| JALTHARU PRANITHA | 145 | 473 | 328 | BATTULA MADHURI CH | 180 | 452 | 272 |
| KANUMURI VARUN TEJA | 143 | 465 | 322 | LIKHITHA SREE K | 214 | 485 | 271 |
| AKSHITHA | 143 | 459 | 316 | CHITTEM VENNELA | 162 | 433 | 271 |
| SINGANAMALA HARISH | 113 | 422 | 309 | G H RAMASWAMY NAI | 165 | 435 | 270 |
| SINDHU DORNADHULA | 158 | 465 | 307 | KOLEPAKA SMITHA | 155 | 424 | 269 |
| SOWMYA SREE PRATHAKOTA | 120 | 417 | 297 | SIVAKARTHIKEYAN I | 222 | 487 | 265 |
| YUVASRI V | 134 | 426 | 292 | MANNE DHANALAKSHMI | 162 | 425 | 263 |
| KARTHIK M | 154 | 444 | 290 | THARUNI NEELOTPALA K | 200 | 461 | 261 |
| TANISHA MANDLOI | 125 | 409 | 284 | KUMMARI AKHILA | 170 | 428 | 268 |

SCAN QR FOR ADMISSIONS

nConnect Tech-enabled performance tracking

ADMISSIONS ARE IN PROGRESS

FOR ALL COURSES 2026-27

JEE (MAIN+ADV.) | NEET | FOUNDATION | BOARDS

nPrep : Narayana Digital Learning Programme

CIP : Coaching Integration Programme

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

As per the information received at the time of publication

#YourDreamsAreOurDreams

Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com

**Marks improvement in Long-term Students**

| Student Name | NEET 25 (Marks) | Re-NEET 26 (Marks) | Increase in marks |
|---|---|---|---|
| GOLLA SREESANTH | 170 | 557 | 387 |
| EDIGA AKSHITHA | 204 | 620 | 416 |
| J CHARAN KUMAR | 200 | 525 | 325 |
| J RAJ KRISHNA | 224 | 583 | 359 |



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 10+4 వెల: 6.50



Sri Chaitanya

NEET-LONG TERM

VAIDYAH 2027

ADMISSIONS OPEN





## NEET 2026 Results

శ్రీచైతన్య మైక్రో షెడ్యూల్స్... క్లిష్టతరమైన ఫిజిక్స్, కెమిస్ట్రీలపై తిరుగులేని పట్టు! పక్కా ప్రణాళికతో NEET 2026లో ర్యాంకుల ప్రభంజనం సృష్టించిన ఏకైక సంస్థ శ్రీచైతన్య!

# వేలాది ర్యాంకులతో విద్యార్థులను గెలిపించిన హైదరాబాద్ శ్రీచైతన్య



NEET 2026 టాప్ ర్యాంకులు సాధించిన తమ విద్యార్థులతో అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ బొప్పన, శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ బొప్పన

## ఆలిండియా ఆల్ కేటగిరీల్లో టాప్ 10 లోపు ర్యాంకులు

- 2 RANK — RANVEER KUMAR, APPL.NO: 260410035204 (Gen-Ews) (DLP)
- తెలంగాణ విద్యార్థి — 2 RANK — PORIKA SUNNY, APPL.NO: 260410688632 (ST)
- ALL INDIA 3 RANK — UPLAKSHYA GOYAL (DLP), Appl No: 260410040821
- ALL INDIA 3 RANK — KETHAVATH PRANITH (ST), Appl No: 260410224962
- ఆంధ్రప్రదేశ్ విద్యార్థి — 5 RANK — BURA SAI SHARAN, Appl No: 260410265143
- తెలంగాణ విద్యార్థి — 6 RANK — K HANEESH, Appl No: 260410276126 (OBC-NCL)
- 9 RANK — GAURAV SINGH, Appl No: 260410079810 (DLP)

## ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1000 లోపు 85 ర్యాంకులు

| RANK | Name | APP. NO. |
|---|---|---|
| 103 | K HARIKA DEVI SRI ANUHYA | 260410287893 |
| 108 | PRIYANSHU LAMBA | 260410653073(DLP) |
| 118 | ABHIRAM M | 260410873752 |
| 123 | D SHREEGOPAL AGRAWAL | 260410037261 |
| 126 | VADDEPALLI DUSHYANT | 260410770172 |
| 156 | K V MAHANT AKSHAJ REDDY | 260410218503 |
| 158 | MAMIDI CHAITANYA | 260410474980 |
| 159 | UNNATHI JONNALA | 260410253585 |
| 167 | RAGHURAM M | 260410875192 |
| 184 | SPARS GARG | 260410011215(DLP) |
| 214 | HARSH SINGH | 260410003723(DLP) |
| 223 | VANNALI SIRI CHANDANA | 260410856184 |
| 239 | THALARI SAAI KATHIK | 260410229656 |
| 244 | H VENKATESH SHOLAPURKAR | 260411356794 |
| 259 | SAFIYASH | 260410954332(DLP) |
| 271 | SAI JITESH GOLLA | 260410938692 |
| 276 | AYUSH PRASAD | 260410471726 |
| 277 | T AJAY GOUD | 260410984359 |
| 282 | KAMIREDDY GNANA VENKAT | 260411027168 |
| 283 | GORRELA SAMPATH DIKSHIT | 260410393054 |
| 287 | SELVANITHIESH N | 260410118301 |
| 291 | K S DHEVESH KARTHIK | 260410350590 |
| 292 | M VENKATA NAGASAI RUPAK | 260410293252 |
| 352 | SEELAVALASA UTTAMRAMSAI | 260410295190 |
| 359 | ATYAM SAKET | 260410297514 |
| 368 | AVANEESH C CHINIWAL | 260410168350 |
| 393 | SUDHARSAN MS | 260410847664 |
| 406 | YERRA ABHIGNA SREENIDHI | 260410448865 |
| 416 | DURGA BS | 260410077099(DLP) |
| 423 | JAVVAJI SIVA NISHANTH | 260410852525 |
| 436 | LIKHITH P GOWDA | 260410864203 |
| 472 | SAGAN J S | 260410735807 |
| 494 | PORIKA SUNNY | 260410688632 |
| 513 | SHAIK MOHAMMAD REHAN | 260410449604 |
| 521 | SRIKRISHNA S | 260410517939 |
| 533 | PAILLA REVANTH REDDY | 260410449523 |
| 549 | M MARUTHI SATYA SRIKAR | 260410805228 |
| 596 | HEMATEJ JANGAM | 260410425523 |
| 599 | N SASHIVADAN REDDY | 260410783943 |
| 610 | KETHAVATH PRANITH | 260410224962 |
| 621 | SAHITI GEETIKA GUNITHI | 260410461348 |
| 624 | SAMBANGI JASWANTH NAIDU | 260410378440 |
| 625 | VENUTHURLA JANVITHA | 260410331110 |
| 639 | GUDEPU KRISHNA ADVIKA | 260410366840 |
| 645 | VARSHITA SRI SAI VEMULAPALLI | 260410908906 |
| 658 | PERIKETI ANURAAG | 260410303523 |
| 663 | S M NOOR UL HASSAN | 260410299940 |
| 694 | KAPADIA DARSHIL VIMAL | 260410131865(DLP) |
| 711 | GODA ADITYA | 260410491232 |
| 754 | TARUN S S | 260410040567 |
| 759 | PAARTH KUMAR CHOUDHARY | 260410261254 |
| 764 | UPPALAPATI BHAVITHA | 260410250065 |
| 769 | DANDAMUDI JAGRUTHI | 260410451841 |
| 823 | NAGABOOPATHY A N | 260410450529 |
| 862 | J KRISHNA CHAITANYA | 260410257706 |
| 864 | SURYA S | 260411051017 |
| 873 | ERINA FARAZ FARISHTA | 260410719096 |
| 890 | NARRA NIKHIL | 260410254661 |
| 891 | LOHIT GANDRA | 260410257394 |
| 905 | AVULA HARSHITH | 260410229729 |
| 959 | DAYANITHA P | 260411326918 |
| 962 | KIRTI | 260410327306 |
| 965 | ELAVALA BHAVADEEP REDDY | 260410415225 |
| 966 | K SIDHARTH | 260410279457 |
| 967 | SRIPATHI VAISHNAVI | 260410784148 |
| 970 | KOTTANA SAI BHAVYA | 260410391615 |
| 992 | H SINGH SARANGDEVOT | 260411038488(DLP) |

*Congratulations to Students, Parents & Staff*

## WHILE OTHERS TEACH, WE TRANSFORM ASPIRANTS INTO TOPPERS

Sri Chaitanya's revolutionary **VAIDYAH Program** for NEET Long-Term aspirants has delivered unmatched success in NEET . With a focused curriculum, expert mentorship and rigorous training, 2 out of every 3 students have achieved their dream of entering top medical colleges!

LTC Vaidyah NEET -2027 Salient Features:
No of teaching periods in total Program:
Botany: 150 (Learning Phase) + 55 (Revision Phase) = 205
Zoology: 150 (Learning Phase) + 55 (Revision Phase) = 205
Physics : 315 (Learning Phase) + 110 (Revision Phase) = 425
Chemistry: 300 (Learning Phase) + 110 (Revision Phase) = 410
No of NEET tests in total program:
No of NEET Weekend Tests : 24
No of NEET Cumulative Tests: 6
No of NEET Module Tests (Revision): 15
No of NEET Part Tests (Revision) : 6
No of NEET Grand Tests : 15
No of NEET CBT (online) in IL meta app: 25
Total no of NEET Tests: 66 + 25 = 91
No of questions to be tested:
Botany: 4095, Zoology: 4095,
Physics: 4095 and Chemistry: 4095
Total no of questions: 16380

### Merit concessions based on NEET-2026 Marks in Telangana

| Marks range | % Concession on total fee |
|---|---|
| 395 and above | 90% |
| 385 to 394 | 75% |
| 375 to 384 | 50% |
| 365 to 374 | 40% |
| 355 to 364 | 30% |
| 345 to 354 | 25% |
| 325 to 344 | 20% |

Note: above concessions are applicable upto 24th July 2026

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

HYDERABAD: BOYS RESI : RV HOUSE A/C - 99890 65786 | PANANIYA - 9492352617 | AGASTYA SRI A/C 1- 9177345533, AGASTYA SRI A/C 2 - 9949436457, 9441015639, 9177538334. | SRI SAI DHARBAR -MIYAPUR: 8977002958 | HYDERABAD : GIRLS RESI: NAGOLE: 9177878635 | BANDLAGUDA - 8247008202 | VYDEHI BHAVAN - 9642395095 | SAI SOWDHAM 2 A/C-9177417654 | LAND MARK - 9177417654, 9177224151, 7702737417 | AKSHARA SR NAGAR : 9177564422, 9100264123 | HYDERABAD: DAYS: DSNR ZONAL - 9849999057 | NARAYANAGUDA & CHIKKADPALLY-9177561296, 9177561332/1372/376/554, 9154137370, 8977022932 | KPHB RAMAN BHAVAN (KUKATPALLY) - 9491881101, 9885172536 | KUKATPALLY - 9177711845, 9177210888 | SHANKARI BHAVAN MADINAGUDA- 9177221710, 7569819285 | RATAN TATA SANATH NAGAR - 9100263369, 9100066274 | DR BSRAO SOUDHAM, AMEERPET- 9100066270, 9177857862 | RAMAN BAHVAN: 9491881101 | SRINIVASA COMPLEX, KUKATPALLY: 9100066282, 9177525640, 9440178403 | HERITAGE GIRLS:8247008202 | UPPAL -PEERDHJIGUDA: 9492352617, 9177625854.

# శ్రీచైతన్య విద్యాసంస్థలు

Scan the QR code for Registration

## Sri Chaitanya ACADEMY

**India's Most Trusted**
**Result-Oriented Coaching Center!**

**ADMISSIONS OPEN**
**NEET & IIT-JEE**
**1 & 2 Years Courses**

HYDERABAD: KUKATPALLY - 91778 67087 | KONDAPUR - 95151 11428 | SUCHITRA - 70931 27444 | TRIMULGHERRY - 91774 44837 | DILSUKHNAGAR - 91774 44326 | HIMAYATHNAGAR - 91774 44341 | AMEERPET - 95151 11054 | SHAIKPET - 91774 44350

## Know Your Place Among Crores of Students

Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...

India's largest scholarship amount

Get UPTO **100%** SCHOLARSHIP*

- NASA Trips
- Gadgets
- Cash Prizes

**SCORE 2026** FOR GRADES 3-11
INDIA'S LARGEST TALENT SEARCH EXAM
Sri Chaitanya Outstanding Achiever Reward Examination

For students of classes 3 to 11 (CBSE & STATE)
శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్
ఐఐటీ, మెడికల్, ఒలింపియాడ్ & ఇతర పోటీ పరీక్షలకు పునాదిగా ఎంపిక

Sri Chaitanya Educational Institutions | Infinity Learn

రిజిస్ట్రేషన్లు జరుగుతున్నవి

Scan the QR code for Registration

**Exam Dates ❯ 4 అక్టోబర్ & 11 అక్టోబర్ 2026**

SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
18-7-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 168 పేజీలు: 12+4 వెల: 6.50

20 దాకా బతుకుతా.. ఆపై దెయ్యమై తిరుగుతా!: వాంగ్చుక్ 7లో

నేడు నింగిలోకి విక్రమ్-1 రాకెట్ 8లో

# కూత పెట్టిన తొలి హైడ్రోజన్ రైలు

## హర్యానాలోని జింద్‌లో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

## పచ్చదనం పరిరక్షణ కోసం రైల్వేలో ఇది చరిత్రాత్మకం: ప్రధాని

## జపాన్, చైనా, అమెరికా తర్వాత భారత్‌లోనే హైడ్రోజన్ రైలు

**చండీగఢ్,జులై 17:** దేశంలోనే మొట్టమొదటి హైడ్రోజన్ పవర్డ్ రైలును ప్రధాని మోడీ శుక్రవారం హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు హర్యాలోని జింద్, సోనిపట్ మధ్య (89 కి.మీ) నడవనుంది. పర్యావరణ పరిరక్షణకు, పచ్చదనాన్ని కాపాడుకోవడానికి రైల్వే వ్యవస్థలో ఇది ఒక చరిత్రాత్మక ముందడుగు అని ఈ సందర్భంగా ప్రధాని మోడీ అన్నారు. స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని తయారు చేయడం దేశ గర్వకారణమని >>7



శుక్రవారం హర్యానాలోని జింద్‌లో తొలి హైడ్రోజన్ రైలుకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# హైటెక్ సిటీ సహా 75 'అమృత్ స్టేషన్లు'

## వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

## రూ. 25వేల కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులు జాతికి అంకితం

**హైదరాబాద్ (తార్నాక), జులై 17 ప్రభాతవార్త :** తెలంగాణలో రైల్వే అభివృద్ధికి పెద్దపీట హైదరాబాద్. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేసిన హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం పంజాబ్‌లోని జలంధర్ రైల్వే స్టేషన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. దేశంలోని 20 రాష్ట్రాల్లో పునరాభివృద్ధి చేసిన 75 అమృత్ స్టేషన్లతో పాటు సుమారు రూ.25 వేల కోట్ల విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. జలంధర్‌లో జరిగిన కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి రవణీత్ సింగ్ పాల్గొన్నారు.హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో >>7



శుక్రవారం కమ్యూనికేషన్ అధికారులతో మాట్లాడుతున్న సిఇసి జ్ఞానేశ్ కుమార్

# 'సర్'తో పెరిగిన ఓట్ల శాతం

## బెంగాల్‌లో అత్యధికంగా 93.7% పోలింగ్

## మీనాక్షి నటరాజన్ నామినేషన్ నిర్ణయం ఆర్వోదే

## 'సర్' తర్వాత సిఎం రేవంత్‌కు రెండు ఓట్లుండవు

## మీడియా, కమ్యూనికేషన్ అధికారుల మీట్‌లో సిఇసి జ్ఞానేశ్ కుమార్

**హైదరాబాద్,జులై 17: ప్రభాతవార్త, ప్రధానప్రతినిధి:** దేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరిగేందుకు ఈప్రక్రియలో భాగస్వాములందరికీ కీలక బాధ్యతలుంటాయని ఎన్నికల కమిషన్ అందరినీ సమన్వయం చేసుకుంటూ సజావుగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు నిరంతరం కృషిచేస్తుందని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయంలో దేశ వ్యాప్తంగా మీడియా, కమ్యూనికేషన్ అధికారులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో ఆయన అనేక విషయాలను వెల్లడించారు. ఎన్నికలసంఘం ప్రతి ఒక్క కార్యాచరణ కూడా రాజ్యాంగానికి లోబడి ఉంటుందని, ఎన్నికల చట్టాలు, అందుకు సంబంధించిన మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా జారీచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు, అభ్యర్థుల్లో అవగాహన పెంచేందుకుగాను >>7

# ధరణిపై సిట్ విచారణ

వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై కేంద్రానికి లేఖ

బుల్లెట్ రైలు అలైన్‌మెంట్‌లో మార్పు

పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణకు ఆమోదం

చిన్న కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టు అంచనా వ్యయం పెంపు

కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, జూపల్లి, పొన్నం, అడ్లూరి



శుక్రవారం కేబినెట్ నిర్ణయాలను వెల్లడిస్తున్న మంత్రి పొంగులేటి. చిత్రంలో మంత్రులు జూపల్లి, పొన్నం, అడ్లూరి

**హైదరాబాద్, ప్రభాతవార్త, జులై 17:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మూడు గంటల పాటు సాగిన భేటీలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. రాష్ట్రంలో జరిగిన ధరణి లావాదేవీలపై సమగ్రవిచారణ జరపాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వివిధశాఖల అధికారులు, నిపుణులతో సిట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పంచాయతీల ఆదాయం సొంత ఖాతాలోనే జమ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాకు వివరించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. పంటల సాగు వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రభావం, తాగునీరు, సాగునీటి ఇబ్బందులు, ఉపాధి కూలీల పరిస్థితులను సమగ్రంగా వివరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనుంది. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాన్ని రాష్ట్రానికి పంపించాలని, ఎల్‌నినో కంటింజెన్సీ ప్రణాళికల అమలుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో పరిస్థితులు మరింత ఇబ్బందికరంగా మారే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు ఉన్నందున, అన్ని శాఖలు ముందస్తు చర్యలకు సిద్ధంగాఉండాలని సిఎం ఆదేశించారు.

రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజలుచేసే ఫిర్యాదులకువెంటనే స్పందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఒక్క నిమిషం కూడా విద్యుత్ కోత లేకుండా నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. అందుకు అవసరమైన విద్యుత్తు ఉత్పత్తితో పాటు కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించింది. అన్ని ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు కేటాయించాలని >>7



శుక్రవారం సచివాలయంలో నూతన హెల్త్ కార్డులను ఉద్యోగులకు అందజేస్తున్న డి.సిఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహా

# ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్య వరం

## కొత్త హెల్త్‌స్కీంను ప్రారంభించిన డి.సిఎం భట్టి, మంత్రి దామోదర

## కార్పొరేట్ ఆసుపత్రుల్లో క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్

## 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత

**హైదరాబాద్, ప్రభాతవార్త, జులై 17:** ఇకపై తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కార్పొరేట్‌ఆసుపత్రుల్లోనూ క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్‌ను అందించనున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారికుటుంబ సభ్యులకు అత్యాధునిక వైద్యసేవలను అందించేలా ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌ను ప్రభుత్వం శుక్రవారం లాంఛనంగా ప్రారంభించింది. నూతన ఈహెచ్‌ఎస్ పథకాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సచివాలయంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంప్లాయీస్ హెల్త్ కేర్ ట్రస్ట్ (ఇహెచ్‌సీటీ) ట్రస్ట్ డీడ్‌ను ఆవిష్కరించారు. అనంతరం న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ (ఎన్‌ఇహెచ్‌ఎస్) వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, డౌన్‌లోడ్ చేసుకునే >>7

# పంద్రాగస్టులోగా స్టూడెంట్లకు యూనిఫాంల పంపిణీ

## కెజిబివికి ఇప్పటికే అందిన దుస్తులు

## నాణ్యమైనవే అందిస్తామని సిఎం రేవంత్ వెల్లడి

**హైదరాబాద్,జులై 17,ప్రభాతవార్త:** ఆగస్టు 15 కల్లా ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులందరికీ యూనిఫాంలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యనభ్యసించే విద్యార్థులు మన్నికైన యూనిఫాంలు ధరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఎక్కడా రాజీ పడకుండా నాణ్యమైన వస్త్రంతో తయారు చేయిస్తోంది. విద్యార్థులకు అందజేసే యూనిఫాంలకు సంబంధించిన వస్త్రం సరఫరా మొదలు కుట్టు పని వరకు ప్రతి దశలోనూ నాణ్యతకు పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతుండడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు మఫత్‌లాల్ వంటి పేరుగాంచిన సంస్థ నుంచి యూనిఫాం వస్త్రం సేకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లోని 85 వేల మంది



విద్యార్థినులకు మన్నికైన యూనిఫాం ఇప్పటికే చేరింది. పాఠశాలలు, గురుకులాలకు ఆగస్టు 15 నాటికి పూర్తి స్థాయిలో యూనిఫాంలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. మునుపెన్నడూ లేని విధంగా ఈ యేడాది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్రాండెడ్ షూ, సాక్సులు, టై, బెల్టులు, కస్తూర్బాగాంధీ, >>7



# బ్రిటన్ కొత్త ప్రధానిగా ఆండీ బర్న్‌హామ్ ఎన్నిక

## 59వ పిఎంగా 20న బాధ్యతల స్వీకారం

**లండన్,జులై 17:** బ్రిటన్ అధికార లేబర్ పార్టీకి కొత్త నాయకుడిగా ఆండీబర్న్‌హామ్ ఎన్నికయ్యారు. దీంతో ఆయన సోమవారం అధికారికంగా యునైటెడ్ కింగ్‌డమ్ 59వ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. లండన్‌లో నిర్వహించిన లేబర్ పార్టీ ప్రత్యేక సమావేశంలో పార్టీ నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్‌పర్సన్ షబానా మహమ్మద్ అధికారికంగా ప్రకటించారు.

ఈ సందర్భంగా షబానా మహమ్మద్ మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేసిన ఎంపీ ఒక్కరే ఉన్నారు. అందువల్ల ఈఎన్నికలో ఎలాంటి ఉత్కంఠ నెలకొనలేదని వ్యాఖ్యానించారు. సోమ >>7

# ఒంటెద్దు పోకడ వద్దు

## డిసిసిలతో సమన్వయం చేసుకోండి

## 23 మంది సీనియర్ నేతలతో మీనాక్షి నటరాజ్ వరుస భేటీలు



**హైదరాబాద్, జులై 17,ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీకి, ప్రభుత్వంకు మధ్య సమన్వయం కలిగించేందుకు ఎఐసిసి తెలంగాణ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ దృష్టిసారించింది. కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి టరాజన్ డిసిసిలతో నిర్వహించిన సమీక్షలో కీలక పరిణామం చోటుచేసుకోవడమే కాకుండా రాష్ట్రంలోని మంత్రుల, ఎమ్మెల్యేల సహకారం తమకు ఎంతమాత్రం లేదని డిసిసిలు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం కీలక భేటీల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 23 మంది సీనియర్ నేతలకు అందులో మంత్రులు, ఎమ్మెల్యేలకు కూడా మీనాక్షి నటరాజన్ అపాయింట్మెంట్ ఇవ్వడమే కాకుండావారితో వరుసగా సమావేశమైనారు. ముఖ్యంగా డిసిసినుంచి మొదలు కొని కార్యకర్తలతో సమన్వయం చేసుకొని పోవాలని ఒంటెద్దు పోకడలు పోతే బాగుండదని ఆమె ఈ సందర్భంగా తీవ్రంగానే హెచ్చరికలు జారీచేసినట్లు కాంగ్రెస్ శ్రేణులుచర్చించుకొంటున్నారు. శుక్రవారం ఉదయం నుంచే పలువురు మంత్రులు మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటిశ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు ఇన్ఛార్జ్ మీనాక్షితో సమావేశమైనారు.

రాష్ట్రంలో సర్ కొనసాగుతున్న నేపథ్యంలో డిసిసి అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్ ప్రత్యేక సమీక్షా సమావేశమైన సందర్భంగా నేతలు ఇంఛార్జ్ ఎదుట తమ బాధలను ఏవైతే వివరించారో ఆంశాలతో సంబంధం వ్యక్తులను పిలిచి వారి వైఖరికి ఎక్కడ సరవణలు చేసుకోవాలో వివరించారు. రాష్ట్రంలో సర్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేయడానికి >>7

# అత్యాధునిక రవాణా అనుసంధాన కేంద్రంగా తెలంగాణ

## - మంత్రి కోమటి రెడ్డి

**హైదరాబాద్, జులై 17, పభాతవార్త:** దేశంలోనే అత్యాధునిక రవాణా అనుసంధాన కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందనీ అందులో భాగంగా మొదట హైదరాబాద్ - పూణే - ముంబై, రెండవది భారత్ ఫ్యూచర్ సిటీ - బెంగళూరు, మూడవది భారత్ ఫ్యూచర్ సిటీ - అమరావతి - చెన్నై కారిడార్లను అభివృద్ధి చేయబోతున్నామని ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.డా. బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్ కారిడార్ల ప్రతిపాదనలపై రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా బెంగళూరు, చెన్నైకు రెండు హైస్పీడ్ బుల్లెట్ రైళ్ల కారిడార్లను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదకు అనుగుణంగా సర్వే, అలైన్‌మెంట్, డిపిఆర్ వంటి కీలక మైన దశల్లో పనులు చేపట్టాలని మంత్రి >>7




# రాజ్యాంగ సవరణ బిల్లుకు బ్రేక్

- ప్రభుత్వ ప్రతినిధుల క్రిమినల్ కేసుల వ్యవహారంపై బిల్లు
- వర్షాకాలం సమావేశాల నుంచి మినహాయింపు!
- జెపిసి నివేదిక ఆలస్యమయ్యే అవకాశం

**న్యూఢిల్లీ,జులై 17:** దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసిన 130వ రాజ్యాంగ సవరణ బిల్లు2025కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. రాబోయే వర్షాకాల సమావేశాల్లో ఈ వివాదాస్పద బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకూడదని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. బిల్లుపై అధ్యయనం చేస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) తన నివేదిక సమర్పణకు మరికొంత సమయం కావాలని కోరడంతో ఈ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ అనెక్స్‌లో బిజెపి ఎంపీ, జెపిసి ఛైర్‌పర్సన్ అపరాజిత సారంగి అధ్యక్షతన శుక్రవారం కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 130వ రాజ్యాంగ సవరణ బిల్లు2025పై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు, న్యాయపరమైన చిక్కులు, రాజ్యాంగపరమైన అంశాలను పరిశీలించేందుకు మరింత సమయం అవసరమని కమిటీ అభిప్రాయపడింది. దీంతో అదనపు సమయం కోసం కేంద్రాన్ని కోరింది. ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు, అరెస్టుల అంశానికి సంబంధించి కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చింది. బిల్లు ప్రకారం ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు వంటి ప్రజాప్రతినిధులు 30 రోజుల పాటు జైలులో ఉండి బెయిల్ పొందలేని పరిస్థితి ఏర్పడితే పదవులు కోల్పోయే విధంగా నిబంధనలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదన దేశవ్యాప్తంగా రాజకీయవర్గాల్లో తీవ్రచర్చకు కారణమైంది. ప్రతిపక్షాలు ఈబిల్లును తీవ్రంగా వ్యతిరేకించగా అధికార పక్షం మాత్రం పాలనలో పారదర్శకత, నైతికత పెంచేందుకు ఈ మార్పులు అవసరమని వాదిస్తోంది. 130వ సవరణ బిల్లుపై ఏర్పాటైన జెపిసి ఇటీవల సభ్యులకు పంపిణీ చేసిన తన ముసాయిదా నివేదికలో >>7

వార్త

ప్రపంచాన్ని జయించిన వాడికంటె తన మనస్సును జయించినవాడు వీరుడు, ధైర్యవంతుడు.

న- బెర్ట్రండ్ రస్సెల్

# స్వయంకృతాపరాధమే!

ఎవ్వరికోసం ఎవరున్నారు పొండిరా పొండి! అన్న 'ధర్మదాత' సినిమాలో ఓ తండ్రి తన్నొదిలి వెళ్లిపో తున్నబిడ్డల్ని ఉద్దేశించి చేసిన ఆక్రందన చరణాలు గుర్తొ స్తున్నాయంటే అంతకు మించిన ఉదంతమేదో మదిలో కదలాడుతున్నట్లే ఉంది. ఇప్పుడలాంటి మాటలే పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నోటంట వినిపిస్తున్నాయి. ఎంత మంది తన్నొదిలి వెళ్లిపోయినా తనకేంకాదని ఎంతో నిర్భీతిగా చెప్తున్నారు. ఆమె, ఆమె పార్టీ ఓటమి చెందినప్పట్నించీ రోజుకొక్కరుగా, లేకుంటే సమూహాలుగా తృణమూల్ కాంగ్రెస్‌ను వదిలిపెట్టి బయ టపడిపోతున్నారు. అయినా ఆమెకు జంకూబొంకూలేదు. ఇంకెంత మంది వెళ్లిపోతారో మొహమాటం లేకుండా వెళ్లిపోవచ్చునంటున్నారు. ఎంత ధీమాయో ఆమెకి. ఇంత క్రితం వ్యవహారశైలిలో ఇంతే ధీమాగా ఉండే మాజీ ప్రధాని ఇందిరాగాంధీని చూసాం. భారతదేశంలో, ప్రాంతీ య రాజకీయ పార్టీల పుట్టుక, ఎదుగుదల ఎంత విచి త్రంగా ఉంటుందో దాని ఉత్థానపతనాలూ అంతే విచి త్రంగా ఉంటాయి. అదే సమయంలో 'అధికారాంతమున చూడవలెనన్నట్లు ఎంతటి వారికైనా అధికారం చలాయిం చినంత కాలమే తమ మాట చెల్లుబాటు అవుతోంది తప్ప ఆ తర్వాత వారికి మాటలు చెల్లుబాటు కావు. అధికారమున్నప్పుడు వందిమాగధులు, బజాభజంత్రీలు సర్వసాధారణం. ఆ తర్వాతే వారి తిప్పలు చూడాలి. పలుకరించే వారుండరు. వారు అధికారంలో ఉన్నప్పటి మంచి చర్యలు కూడా ప్రజావ్యతిరేక చర్యలుగా చిత్రీక రించబడతాయి. మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఓడినా ఆమె ఎమ్మెల్యేగా గెలిచి వుంటే పార్టీలో చీలికలు వచ్చి ఉండేవి కాకపో వచ్చు. ఎప్పుడైతే తాను ఓడారో అప్పుడే ఆమెకు చీడ మొదలైంది. పార్టీ అధ్యక్షురాలిగా ఉంటే ఉండు లేకుంటే అన్నంత స్థాయిలో ఆమెకు అంతక్రితం పరిపాలనలో ఉన్న సందర్భంలో ఆమె అడుగులకు మడుగులొత్తినవారే ఎదురు తిరిగారు. అధికారంలో ఉన్నప్పుడు ఆమె చేసిన నిర్ణయాలను ఇప్పుడు విమర్శిస్తున్నారు. అదే ఆమె మళ్లీ నెగ్గి అధికా రంలో ఉండిఉంటే వీళ్లంతా మళ్లీ పదవుల కోసంఆమెను దండకాలతో వల్లించేవారు. కానీఇప్పుడైతే తాజా పరిస్థి తుల రీత్యా దండ ఎప్పుడు వేద్దామా? అని ఎదురు చూస్తున్నారని చెప్పకతప్పదు. పార్టీ ఓటమి తర్వాత మమతా బెనర్జీ నాయకత్వానికి కొత్త సవాళ్లు ఎదుర య్యాయి. తిరుగుబాటు వర్గాల ఉనికి, బహిష్కృతులైన వారో, రాజీనామాలు సమర్పించిన వారికి అధికారబిజెపి ఇస్తున్న వత్తాసు కారణంగా ఆమె మిక్కిలి నలిగిపోతు న్నారు. ఇవన్నీ అవకాశ రాజకీయాలకు పరాకాష్ఠ. ఇందు కు ఎవరికీ, ఏరాజకీయ పార్టీకీ మినహాయింపు లేదు. ఆమెతో విబేధించిన లోక్‌సభ సభ్యులు చాకచక్యంగా మరో గ్రూపు కట్టడంతో వారి కోసం ఎన్నికల కమిషన్‌లో నమోదైన దేశవ్యాప్త ప్రజలెవరికీ తెలియని ఓ రాజకీయ పార్టీ. నేషనలిస్ట్ సిటిజెన్స్ పార్టీ ఆఫ్ ఇండియా ఒక్క సారిగా తెరపైకొచ్చేసింది. వామపక్షాల సుదీర్ఘ పాలనకు ముగింపుతెచ్చి అధికారంలోకి వచ్చిన తృణమూల్‌కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మమతాబెనర్జీ దాదాపు 3టర్మ్‌లు ఏక ఛ్ఛత్రాధిపత్యంగా పాలించారు. వామపక్షాల కంచుకోటను బద్ధలుకొట్టడం చాలాకష్టమని తెలిసినా ఎదురొడ్డి పోరా డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏకు ఆధి పత్యం వహిస్తున్న భారతీయజనతా పార్టీపశ్చిమబెంగాల్ లో ప్రాభవం కోసం ఎప్పుడైతే పావులు కదుపుతుందో అప్పట్నించే తృణమూల్ కాంగ్రెస్ కాస్త డిఫెన్స్‌లో పడింది. కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ఉండి సజావుగా రాష్ట్రపాలన సాగించడంలో ఆమె వెను కడుగు వేశారు. పైగా సాధారణ పరిపాలనాంశాలను రాజకీయ యోచన వైపు నడిపించి నవ్వులపాలయ్యారు. జనంలో ఆమెకు నిరాదరణ ఉందన్న విషయాన్నిగుర్తించ లేకపోయారు. స్వరాష్ట్రంలో 15ఏళ్లపాటు ఆధిపత్యం చలాయించి తాజా ఎన్నికల్లో ఓటమి ఆమె స్వయంకృతా పరాధమే అయినా తన శక్తినంతా కూడకట్టి కేంద్ర ప్రభుత్వం మీద ప్రయో గించారే తప్ప పార్టీ నిర్మాణం కోసం, కార్యకర్తల్లో విశ్వా సం కల్పించే ప్రయత్నం చేయలేకపోయారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నాయకత్వశైలి, సంస్థాగత బలహీనతలను సమీక్షించుకుని మళ్లీ కూడగట్టుకు నేందుకు ప్రయత్నించ డం అవసరం. కానీ మమతాధోరణిలో రాజీవైఖరి కనపడ డం లేదు. మళ్లీ వామపక్షాలు పుంజుకోడానికిఅవకాశాలు కల్పిస్తున్నట్లుగా విశ్లేషకులు సైతం భావిస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో నిరుద్యోగంపాలు ఎక్కువే. పరిశ్రమల అభి వృద్ధిపై ఆశలు అడియాసలయ్యాయి. అవినీతి ఆరోపణ లను పెద్దగాపట్టించుకోలేదు. ప్రతిపక్షాల మాటంటేపడేది కాదు. అధికార కేంద్రీకరణతో పాటు, బంధుప్రీతిగా చెప్పబడిన తన మేనల్లుడికి అధికార కార్యక్రమాల్లో భాగ స్వామ్యం కల్పించడం పార్టీ శ్రేణులకు రుచించలేదు. సంస్థా గత ఐక్య విషయంలో అడ్డొచ్చిన అన్నిఅంశాలను పరిశీలించి విశ్లేషించుకుని తగు నిర్ణయాలు తీసుకుంటే ఆ పార్టీకి మనుగడ ఉండే అవకాశముంది. లేకుంటే ఏ రాజకీయ పార్టీయైనా ప్రజాదరణకు దూరమై కాలగర్భం లో కలిసిపోయినా ఆశ్చర్యం లేదు. ఇప్పుడు అధికారం లేకపోవచ్చు. కొద్దోగొప్పో చెప్పుకోదగినస్థాయిలోఎమ్మెల్యేలు గెలిచారు. ఎఱపీలు కూడా ఉన్నారు. ఎంపీలుగ్రూపులుగా వేరే ఊరూ పేరులేని రాజకీయ పార్టీకి చేరబడిపోయి అనర్హతవేటు నుంచి గట్టెక్కారు. ఎవరినీ నమ్మలేక కలకత్తా లోని పార్టీ కార్యాలయాల భవనాలనూ కాపాడుకోలేని పరిస్థితి ఉంది. అధికారం ఉన్నా లేకున్నా తాము జనం తోటేనన్న స్పష్టమైన సంకే తాలు పంపాల్సి న బాధ్యత మమతాబెనర్జీపైఉంది. రాజ కీయాలనడపడంలో సంఘర్షణ వైఖరి తగ్గించుకోవడం కలిసొస్తుంది.

జ్ఞానం ఉపదేశాల వల్ల, ఉపన్యాసాలు వినడం వల్లరాదు, అనుభవపూర్వకంగా మాత్రమే వస్తుంది.



మార్షల్

తనకోసం జీవించువాడు సామాన్యుడు, ప్రజల కోసం శ్రమించువాడు మాన్యుడు, మహనీయుడు.



బైరన్

# ఇంకెన్నాళ్లీ కష్టాల సాగు?

**తల తాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లు గడవక దేశంలో ఎన్ని కోట్ల రైతు కుటుంబాలు హృదయవేదనతో జీవచ్ఛవంలా బతుకు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం. ఈ పరిస్థితుల్లో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రైతన్న జీవితాలు మరింత చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. సమీక్షలు, సమావేశాలతో కాకుండా వారిని ఆదుకునేందుకు నిర్దిష్టమై, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో, విధానాలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేయాలి. ఎంతటి అభివృద్ధి సాధించినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనే విషయం విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సి న పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు.**

దామెర్ల సాయిబాబ

విశ్వాసం వ్యక్తికి అద్భుతమై ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే విశ్వాసం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకు తానుగా సమిధైపోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతో ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతిని దేశంలో అన్నం పెట్టే అన్నదాతలే ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలో తాము కృంగి కృశించి మరో గత్యంతరంలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఒకరిద్దరు కాదు వేల సంఖ్యలో దేశవ్యాప్తంగా ఆత్మాహుతైపోతున్నారు. విత్తినప్పటి నుండి విక్రయించే వరకు అన్నీ సమస్యలే. రైతు సంక్షేమమే తమ ధ్యేయమని పదేపదే చెప్పుకునే పార్టీలు, నేతలు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశించిన మేరకు రైతులకు ఊరట కల్పించలేకపోతున్నారు. మానవుడు చేస్తున్న దగాలే కాదు ఎందుకోఏమోకానీ ప్రకృతి కూడా రైతన్నలపై పిచ్చిబట్టి, పగబట్టి, వ్యవహరిస్తున్నదేమోనని పిస్తున్నది. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కరవు ఛాయలు నెలకొన్నాయి. ఎల్‌నినో కారణంగా దేశంలో వ్యవసాయం సంక్షోభంలో పడే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ఈ ఖరీఫ్ సీజన్‌పై ప్రభావం చూపుతున్నది. పసిఫిక్ మహాసముద్రంలో బలపడిన ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ సంక్షోభం ఏర్పడి వ్యవసాయానికి కోలుకోలేని దెబ్బతగులుతుందని చెప్తున్నారు. దేశ వాతావరణ పరిస్థితులపై 'క్లైమేట్ ట్రెండ్' సంస్థ ఇటీవల ఒక నివేదిక విడుదల చేసింది. భారత్‌లో అంతంత మాత్రంగా ఉన్న వర్షపాతం సూపర్ ఎల్‌నినో ఏర్పడడంతో అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడబోతున్నట్లు అంచనా వేస్తున్నారు. దేశంలో నైరుతి రుతుపవనాల అంతరాయంతో పాటు అనిశ్చిత స్థితికి దారితీస్తుందంటున్నారు. తెలుగు రాష్ట్రాలను పరిశీలించినా అధిక జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని అధికారికంగానే ప్రకటించారు. సాధారణంగా తెలంగాణలో కోటిముప్పైనాలుగు లక్షల ఎకరాలకుపైగా ఖరీఫ్‌లో సాగవుతుంది. ఈ నెల మొదటి వారం వరకు యాభైఐదు లక్షల వరకే సాగు చేశారు. అందులో వరి 6.4 శాతం మాత్రమే. వరి సాగు ఖరీఫ్‌లో సాధారణంగా 70 లక్షల ఎకరాలు సాగు కావాల్సి ఉండగా, ఇప్పటి నుండి అన్నీ సజావుగా సాగినా ఈసారి ముప్పై లక్షలకు మించదని చెప్తున్నారు. దేశవ్యాప్తంగా యాభై రెండు శాతం సాగు వర్షాధారం మీదనే ఆధారపడి ఉంది. ఇవే పరిస్థితులు కొనసాగితే విత్తిన మెట్ట పంటలు కూడా దక్కే అవకాశాలు లేవు. ఇప్పటికే నీటి కోసం నోరెళ్ల పెడుతున్నాయి. పప్పు దినుసులు సాగు ఇప్పటికే తగ్గిపోయింది. ఈ పరిస్థితుల్లో మరింత దిగజారిపోయే ప్రమాదకర సంకేతాలు వెలువడుతున్నాయి. పప్పుధాన్యాల ధరలకు అదుపు ఉండదు. కృష్ణా, గోదావరి వాటి ఉపనదులపైఉన్న ప్రాజెక్టుల ఆయకట్టులో పంటల సాగు పరిస్థితి కూడా అగమ్యగోచరంగా ఉంది. ఆయా ప్రాజెక్టుల కింద ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇంతటి క్లిష్ట పరిస్థితులు రాబోతున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు చెపుతున్నా అందుకు తగినట్లుగా ప్రత్యామ్నాయ పంటలవైపు రైతులు దృష్టి పెట్టాలని పాలకులు పదేపదే చెప్తున్నారే

## ఒక్క మాట

తప్ప నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించడం లేదు. ఇందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, రైతులకుఅందుబాటులో లేవు. ఉన్నత స్థాయిలో ఆదేశాలు ఇస్తున్నా అమలుకు నోచుకోవడం లేదు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు యధావిధిగా మోసపోతూనే ఉన్నారు. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కొనేందుకు కొంతవరకు మానసికంగా సిద్ధపడుతున్నా, తమకు సేవలుచేస్తామంటూ, తమ సేవకులమంటూ తోటి మనుషులు చేస్తున్న దగాను భరించలేకపోతున్నారు. ఈ యేడాది కూడా ఆదిలాబాద్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో భారీ ఎత్తునే నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడ్డాయి. పంపిణీ అవుతున్న దాంట్లో పట్టుబడుతున్నది పది శాతం కూడా ఉండకపోవచ్చు. ఈ నకిలీ నాసిరకం విత్తనాలతో పూర్తిగా ముంచిన దళారులను పాలకులు కట్టడి చేయలేకపోతున్నారు. ఇక మార్కెట్ మాయాజాలం గురించి ఎంత తక్కువ చర్చిస్తే అంత మంచిదేమో. యేడాది యేడాదికి దళారీల దోపిడీలు పెరిగిపోతున్నాయి. మరొకపక్క అడవుల నరికివేత పెరగడంతో వన్య ప్రాణులు మైదాన ప్రాంతంలోకి ముఖ్యంగా పంటలకు భారీ నష్టం కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో కోతులు, పందుల బెడద తీవ్రమైంది. ఒకటి, రెండు కాదు. వేలాది ఎకరాల్లోని పంటలు ధ్వంసమైపోతున్నాయి. రైతులకు దిక్కుతోచడం లేదు. ఇప్పటికే ఇంతటి కష్టనష్టాల సాగులో మునిగితేలుతున్న రైతన్నలకు ఇప్పుడు ఎల్‌నినో రూపంలో వస్తున్న కరవుతో కోలుకోలేకుండాపోతారనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఏమీ చేయడం లేదని చెప్పడంలేదు. ఎన్నో సంక్షేమకార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ అవి ఆశించిన మేరకు రైతులకు మేలు చేకూర్చలేకపోతున్నాయి. తమకు జరిగిన అన్యాయాలను నిరసిస్తూ అన్నదాతలు అప్పుడప్పుడు రోడ్లెక్కి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. తమ సమస్యలు పాలకుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం సంఘటితం కాలేకపోతున్నారు. అందుకు వారికున్న ఇబ్బందులు వారికున్నాయి. గత రెండు శతాబ్దాలుగా పరిశీలించినా ఏదో ఒకటి, రెండు సార్లు తప్ప రైతులు సంఘటితంగా ఉద్యమించిన సందర్భాలు లేవని చెప్పచ్చు. కేంద్ర ప్రభుత్వం ఆ మధ్య మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చింది. రైతుల్లో అనుమానాలు పొడచూపాయి. కేవలం కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పేందుకే ఒక వ్యూహం ప్రకారం ఈసంస్కరణలు తీసుకువచ్చారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అందుకే ఈ మూడు చట్టాలను రద్దు చేయాలని కోరుతూ దాదాపురెండు లక్షల మందికిపైగా రైతులు యేడాదికిపైగా దేశ రాజధాని ఢిల్లీ చుట్టూ నిరసనలు కొనసాగించారు. ఈనిరసనల్లో వందలాది మంది మరణించారు. ఒక దశలో నిరాశ చెందిన రైతు తన చావుతోనైనా పరిస్థితి మారుతుందనే ఆశతో ప్రాణాలు విడుస్తున్నట్లు లేఖ రాసిపెట్టి తనువుచాలించారు. రైతులు సంఘటితంగా ఇటీవల కాలంలో పోరాటం జరిపిన సమ్మెగా దీన్ని పేర్కొనవచ్చు. అంతకుముందు బ్రిటిష్ పాల కుల చర్యలకు నిరసనగా 18వ శతాబ్దంలో మొట్టమొదటి సారిగా రైతులు ఉద్యమించారు. ఆనాడు కూడా బ్రిటిష్ ప్రభుత్వం మూడు చట్టాలను తీసుకువచ్చింది. ఆచట్టాలకు వ్యతిరేకంగా 1907లో 'ఫంగ్డీ సంబల్ జట్టా' పేరుతో పెద్ద ఉద్యమంజరిగింది. తలపాగ సిక్కుల ఆత్మగౌరవానికి గుర్తు. దాన్ని భద్రంగా కాపాడుకోవాలనే నినాదంతో సాగిన ఆ ఉద్యమం బ్రిటిష్ ప్రభుత్వం చట్టాలను రద్దు చేసేవరకు చల్లారలేదు. ఆతర్వాత 1930ప్రాంతంలో కరెంటు, నీటి బిల్లులు మాఫీ చేయాలని తదితర ముప్పైఐదు డిమాండ్లు ఢిల్లీని చుట్టుముట్టిన రైతు ఉద్యమానికి తలవంచిన ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం అధిక శాతం డిమాండ్లను అంగీకరించింది. మొన్న కేంద్రప్రభుత్వం కూడా రైతుల డిమాండ్లకు అంగీకరించి ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకుంది. ఏది ఏమైనా తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ ఇల్లు గడవక దేశంలో ఎన్ని కోట్ల రైతు కుటుంబాలు హృదయవేదనతో జీవచ్ఛవంలా బతుకు వెళ్లదీస్తున్నాయో చెప్పలేం. ఈపరిస్థితుల్లో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రైతన్న జీవితాలు మరింత చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. సమీక్షలు, సమావేశాలతో కాకుండా వారిని ఆదుకునేందుకు నిర్దిష్టమై, నిర్మాణాత్మకమైన కార్యక్రమాలతో, విధానాలతో కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు అడుగులు వేయాలి. ఎంతటి అభివృద్ధి సాధించినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనేవిషయంవిస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సి న పంటలు రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏకోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు. •

# పర్యాటక రంగంలో భద్రతకే మొదటి ప్రాధాన్యత

సి.హెచ్.ప్రతాప్

భారతీయులలో అంతర్జాతీయ విహారయాత్రల పట్ల ఆసక్తి గడిచిన కొద్ది కాలంగా ఊహించని స్థాయిలో వృద్ధి చెందుతోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాలను సందర్శించాలనే కాంక్షతో లక్షలాది మంది ప్రజలు విదేశీ ప్రయాణాలను ప్రణాళిక చేసుకుంటున్నారు. ముఖ్యంగా ఆగ్నేయాసియా దేశాలైన వియత్నాం, థాయ్‌లాండ్, సింగపూర్, మలేషియా వంటి ప్రాంతాలు భారతీయ పర్యాటకులకు అత్యంత అనుకూలమైన వేదికలుగా మారాయి. ఈ దేశాలలోని వైవిధ్యభరితమైన సంస్కృతి, ప్రకృతిఅందాలు, సులభతరమైన ప్రయాణ వసతులు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. అయితే పర్యాటక రంగం ఇంతగా విస్తరిస్తున్న తరుణంలో, ఇటీవల వియత్నాం దేశంలో చోటు చేసుకున్న స్పీడ్‌బోట్ ప్రమాదం అంతర్జాతీయ పర్యాటక రంగంలో భద్రతా ప్రమాణాల ఆవశ్యకతను, అత్యవసర రక్షణ చర్యల ప్రాముఖ్యతను ప్రపంచానికి స్పష్టంగా గుర్తు చేసింది. విహారయాత్ర అనేది మానసిక ఉల్లాసాన్ని, జీవితాంతం గుర్తుండిపోయే మధురమైన జ్ఞాపకాలను అందించాల్సి న అద్భుతమైన అనుభవం. కానీ అతిచిన్న నిర్లక్ష్యం లేదా భద్రతా లోపాలు సంభవించి నప్పుడు ఆ ఆహ్లాదకరమైన వాతావరణం క్షణాల్లో తీవ్ర విషాదంగా మారుతుందనే కఠిన వాస్తవాన్ని వియత్నాం పడవ ప్రమాద ఘటన నిరూపించింది. అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక దర్యాప్తు వివరాల ప్రకారం, ప్రమాదం జరిగిన సమయంలో వాతావరణంలో అకస్మాత్తుగా తీవ్ర మైన మార్పులు సంభవించాయి. ఆ సమయంలో స్పీడ్ బోట్ చురుగ్గా, వేగంగా మలుపు తిరగడం, అదే క్షణంలో పడవలోని ప్రయాణికులందరూ ఒకే వైపునకు కదలడం వల్ల జలవాహనం తన సమతుల్యతను కోల్పోయి ఒక్కసా రిగా నీటిలో బోల్తా పడింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రయాణికుల రక్షణకు అవసరమైన ప్రాణరక్షక జాకెట్లు బోట్‌లో అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిని ప్రతి ప్రయా ణికుడు నిబంధనల ప్రకారం ధరించాడా లేదా అనే అంశం ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. జలరవాణా రంగంలో ప్రాణరక్షక జాకెట్లు, సీటు బెల్టులు, ప్రయాణానికి ముందు ఇచ్చే అత్యవసర రక్షణ సూచనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యే నిబంధనలు కావు. అవి మానవ ప్రాణాలను కాపాడే అత్యంత విలువైన రక్షణ కవచాలు. ప్రస్తుత రోజుల్లో ప్రతి సంవత్సరం కోట్లాది మంది భారతీయ పౌరులు విదేశీ పర్యటనలకు వెళ్తున్నారు. వివిధ కార్పొరేట్ సంస్థలు, విద్యాసంస్థలు, స్నేహితుల సమూహాలు, కుటుంబాలుపెద్ద సంఖ్యలో అంతర్జాతీయ పర్యాటక ప్యాకేజీలను ఎంచుకుంటున్నారు. అయితే పర్యాటకులు తాము సందర్శించబోయే ప్రదేశాలలోని అందాలపై, వినోదంపై చూపేఆసక్తితోపాటు, అక్కడ లభించే భద్రతావసతులపై కూడా సమానమైనశ్రద్ధ చూపించాల్సి న బాధ్యత ఉంది. పర్యాటక సేవల నిర్వాహకులు అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేస్తున్నారా లేదా అని ప్రయాణికులు ముందే పరిశీలించాలి. ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎలాస్పందించాలి, ప్రాణరక్షక పరికరాలను ఏ విధంగా ఉపయోగించాలని పర్యాటకులకు కనీసఅవగాహన ఉండటం అవసరం. పర్యాటకరంగ నిర్వహణసంస్థలుకూడా వాతావరణ పరిస్థితులు అనుకూలించనప్పుడు ఎంతటి లాభదాయకమైన ప్రయాణాలనైనా నిస్సంకోచంగావాయిదా వేయాలి. ప్రతి ప్రయాణా నికిముందు పర్యాటకులకు

# పటిష్ట జలమార్గమే వాణిజ్యానికి సరైన 'రూటు'

డి జె మోహన రావు

ప్రపంచ వాణిజ్య రంగంలో పోటీ స్వరూపం వేగంగా మారుతోంది. ఒకప్పుడు చౌక శ్రమశక్తి ఆధారంగా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడం పోటీతత్వానికి ప్రధాన కొలమానంగా ఉండేది. అయితే నేడు ప్రపంచ సరఫరా గొలుసుల యుగంలో, ఉత్పత్తి చేసిన వస్తువులను అంతర్జాతీయ మార్కెట్‌కు ఎంత వేగంగా, ఎంత తక్కువ సరుకు రవాణా వ్యయంతో చేర్చగలమన్నదే దేశాల ఆర్థిక సామర్థ్యాన్ని నిర్ణయిస్తోంది. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థలలో భారత్ ఒకటిగా నిలుస్తున్నప్పటికీ, సమర్థవంతమైన సరుకు రవాణా వ్యవస్థను నిర్మించడం ఇప్పటికీ ప్రధాన సవాలుగానే ఉంది. గతంలో భారత సరుకు రవాణా వ్యయం స్థూల దేశీయోత్పత్తిలో 13–14 శాతంగా అంచనా వేయబడగా, పరిశ్రమల ప్రోత్సాహం అంతర్గత వాణిజ్య శాఖ (డీపీఐఐటీ)–ఎన్‌సీఏఈఆర్ తాజా అధ్యయనం ప్రకారం అది సుమారు 7.97 శాతానికి తగ్గినట్లు వెల్లడైంది. అయినప్పటికీ, అభివృద్ధి చెందిన అనేక దేశాలతో పోలిస్తే ఈ వ్యయాన్ని మరింత తగ్గించాల్సి న అవసరం ఉందని అదే అధ్యయనం సూచిస్తోంది. ఈ నేపథ్యంలో భారత తయారీ రంగాన్ని ప్రపంచ మార్కెట్‌లో మరింత పోటీతత్వంతో నిలబెట్టగల వ్యూహాత్మక సాధనంగా జలరవాణా ప్రాధాన్యం సంతరించుకుంది. భారతదేశానికి సుమారు 7,500 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం, దాదాపు 14,500 కిలోమీటర్ల మేర నౌకాయానానికి అనువైన నదులు, కాలువలు, సముద్రంతో అనుసంధానమైన ఉప్పునీటి సరస్సులు, జలాశయాలు ఉన్నాయి. అయినప్పటికీ, దేశీయ సరుకు రవాణాలో అంతర్గత జలమార్గాల వాటా ఇప్పటికీ సుమారు 2–3 శాతం పరిధిలోనే ఉంది. సరుకు రవాణా ప్రధానంగా రోడ్డు, రైల్వే మార్గాలపైనే ఆధారపడటంతో జాతీయ రహదారులపై రద్దీ, ఇంధన వినియోగం, కాలుష్యం, రవాణా సమయం పెరుగుతున్నాయి. దీనికి భిన్నంగా జలరవాణా తక్కువ ఇంధన వినియోగంతో ఎక్కువ సరుకును తరలించే సామర్థ్యాన్ని కలిగి ఉండటమే కాకుండా, దీర్ఘదూరాల్లో భారీ సరుకును వ్యయ సమర్థంగా రవాణా చేసే అత్యంత సమర్థమైన మార్గాలలో ఒకటిగా నిలుస్తుంది. అందువల్ల జలరవాణా కేవలం ప్రత్యామ్నాయ రవాణా విధానం మాత్రమే కాదు, దేశ ఆర్థికపోటీతత్వాన్ని బలోపేతం చేసే మౌలిక వ్యూహం. భారత అంతర్జాతీయ వాణిజ్యంలో సముద్ర రవాణా ఇప్పటికే కీలకపాత్ర పోషిస్తోంది. పరిమాణం పరంగా దేశ విదేశీ వాణిజ్యంలో సుమారు 95 శాతం, విలువ పరంగా దాదాపు 68–70 శాతం ఓడరేవుల ద్వారానే జరుగుతోంది. అయితే దేశంలోని పారిశ్రామిక కేంద్రాల నుంచి ఓడరేవులకు సరుకునుచేర్చే అంతర్గత రవాణా వ్యయమే అనేక సందర్భాల్లో సముద్ర రవాణా వ్యయానికి సమానంగా లేదా అంతకంటే ఎక్కువగా మారుతోంది. ఈ బలహీనతను అధిగమించాలంటే సాగర్ మాల కార్యక్రమాన్ని అంతర్గత జలమార్గాలు, ప్రత్యేకసరుకు రవాణా రైలు మార్గాలు, పారిశ్రామిక కారిడార్లు, ప్రత్యేక



ఆర్థిక మండళ్లతో సమర్థంగా అనుసంధానించాలి. అప్పుడే ఉత్పత్తి కేంద్రం నుంచి ప్రపంచ మార్కెట్ వరకు సమగ్ర బహుళ రవాణా వ్యవస్థ ఏర్పడి, భారత తయారీ రంగానికి మరింత పోటీతత్వం లభిస్తుంది. అయితే భారతజలమార్గాల అభివృద్ధి అనేక ప్రకృతిసిద్ధమైన, నిర్మాణాత్మకమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. నదీ గర్భాల్లో విస్తృతంగా పూడిక పేరుకుపోవడం వల్ల నౌకల రాకపోకలకు అవసరమైన కనీస లోతు ఏడాది పొడవునా అందుబాటులో ఉండటం లేదు. వర్షాకాలంలో వరదలు, వేసవిలో నీటి మట్టం తగ్గిపోవడం వంటి పరిస్థితులు నౌకాయానానికి ఆటంకంగా మారుతున్నాయి. ఈ సమస్యకు తరచూ పూడికతీయడం మాత్రమే శాశ్వత పరిష్కారం కాదు. నదుల ప్రవాహ స్వభావాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసి, పూడిక నిర్వహణ, నదీ తీరాల స్థిరీకరణ, అవసరమైన చోట నౌకాయానానికి అనువైన నీటి మట్టాన్ని నిర్వహించే చర్యలను చేపట్టాలి. ఇందుకోసం అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ, జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో పాటు నౌకాయానానికి అవసరమైన ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన కూడా సమాంతరంగా జరగాలి. దేశంలో ప్రకటించిన 111 జాతీయ జలమార్గాల మొత్తం పొడవు 20 వేల కిలోమీటర్లకు పైగా ఉంది. జలమార్గాల అభివృద్ధి అంటే కేవలం నదులలో నౌకలు నడపడం మాత్రమే కాదు. ఆధునిక సరుకు టెర్మినళ్లు, గిడ్డంగులు, శీతల నిల్వ కేంద్రాలు, కంటైనర్ నిర్వహణ సదుపాయాలు, డిజిటల్ నౌకాయాన వ్యవస్థలు, రాత్రి నౌకాయాన సౌకర్యాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలి. ఇప్పటికే జాతీయ జలమార్గం–1, జలమార్గం–2లో అమలులో ఉన్న రివర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ వంటి ఆధునిక సాంకేతికతలను ఇతర జాతీయ జలమార్గాలకు కూడా విస్తరించాలి. దీంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు సరుకు రవాణా సామర్థ్యం, సమయపాలన, విశ్వసనీయత కూడా మెరుగుపడుతుంది. జలరవాణా విస్తరణ పర్యావరణ పరిరక్షణతో సమతుల్యంగా సాగాలి. గంగా డాల్ఫిన్ వంటి అరుదైన జలచరాల మనుగడకు భంగం కలగకుండా ప్రతి జలమార్గ ప్రాజెక్టుకు శాస్త్రీయ పర్యావరణ ప్రభావ అంచనా తప్పనిసరిగా నిర్వహించాలి. అదే సమయంలో ద్రవీకృత సహజ వాయువు, విద్యుత్, హరిత హైడ్రోజన్ వంటి పరిశుభ్రమైన ఇంధనాలతో నడిచేనౌకలను ప్రోత్స హించడం ద్వారా ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను సాధించవచ్చు. ఈ లక్ష్య సాధ నలో ప్రధానమంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ కీలక పాత్ర పోషిస్తోంది. రోడ్లు, రైల్వేలు, ఓడరేవులు, విమానా శ్రయాలు, జలమార్గాల ప్రణాళికలను ఒకే డిజిటల్ వేదికపై సమన్వయం చేయడం ద్వారా మౌలిక సదుపాయాల అభి వృద్ధిలో సమగ్ర దృష్టిని తీసుకువచ్చే ప్రయత్నం జరుగు తోంది. అయినప్పటికీ, భూసేకరణలో జాప్యం, పర్యావరణ అనుమతుల్లో ఆలస్యం, కేంద్ర–రాష్ట్రాల మధ్య సమన్వయ లోపం వంటి పరిపాలనాపరమైన సవాళ్లు ప్రాజెక్టుల అమ లును ప్రభావితం చేస్తున్నాయి. అందువల్ల మౌలిక సదుపా యాల అభివృద్ధితోపాటు సింగిల్‌విండో అనుమతులు, వ్యా పార సరళీకరణ, వేగవంతమైన నిర్ణయవ్యవస్థలను కూడా సమాన ప్రాధాన్యంతో అమలుచేయాలి. భారీమౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వ నిధులు మాత్రమే సరిపోవు. ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్య నమూనాలను మరింత సమర్థంగా అమలు చేయడంతోపాటు బ్లూబాండ్లు, హరిత ఆర్థిక వనరులు, ప్రపంచబ్యాంకు వంటి అంతర్జాతీయసంస్థల

## ప్రజావాక్కు

### విద్యారంగంపై వాతావరణ ప్రభావం

వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పుడు విద్యా రంగం పైనా తీవ్రంగా పడుతోంది. దేశంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగాపెద్దసంఖ్యలో విద్యార్థులు పాఠశాలలకు దూరమవుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. తీవ్రమైన ఎండలు కేవలం ఆరోగ్య సమస్యలకు మాత్రమే కాకుండా, విద్యార్థుల అభ్యాసం, హాజరు, మానసిక ఆరోగ్యం పై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వేసవి సెలవులను పొడిగించడం మాత్రమే శాశ్వత పరిష్కారం కాదు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని విద్యా క్యాలెండర్‌ను పునఃసమీక్షి ం చాల్సి న అవసరంఉంది. ఉదయం వేళల్లో తరగతులు నిర్వ హించడం, అవసరమైతే ఆన్‌లైన్ లేదా మిశ్రమ బోధన విధానాలను అమలు చేయడం, పాఠశాలల్లో తాగునీరు, నీడ, శీతలీకరణ సౌకర్యాలు, పచ్చదనం పెంపు వంటి చర్యలు చేపట్టాలి.

- సి.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### మౌలిక సదుపాయాలు కల్పించాలి

తెలంగాణా రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ గురుకుల ఫ్రీడమ్ స్కూల్‌లో కొన్నిమౌలిక వసతులు, నూతన సంస్కరణలు ప్రవేశపెట్టడం ముఖ్య అవసరం. ట్రైబల్ ఫ్రీడమ్ స్కూల్‌కుచాలా దూరం నుండి విద్యార్థులు వస్తున్నారు. నిరక్షరాస్య కుటుంబాలు, డ్రాప్ అవుట్ విద్యార్థులు, ఇప్పుడే విద్యాభ్యాసం చేస్తున్నారు. సబ్జెక్ట్స్ తొందరగా అర్థంకాక వెనకబడి ఉన్నారు. కనుక కొందరు విద్యార్థులు ఫెయిల్ అవుతున్నారు. ఉత్తీర్ణత సాధించలేక పోతున్నారు. ఫ్రీడమ్ స్కూల్ టీచర్స్‌కు నోటీసులు ఇవ్వాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### ఆర్థిక వ్యవస్థకు పునాది

పర్యాటకరంగం కేవలం వినోదసాధనం మాత్రమే కాదు, అది ఆర్థికవ్యవస్థకు ఊపిరిపోసే శక్తివంతమైన యంత్రం. భారతదేశం పర్వతాలు, అరణ్యాలు, తీరప్రాంతాలు, చారిత్రక కట్టడాల వంటి అపారమైన వైవిధ్యాన్ని కలిగి ఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల లోపం, కనెక్టివిటీ సమస్యల వల్ల పర్యాటక రంగం తన పూర్తి సామర్థ్యాన్ని అందుకోలేకపోతోంది. రవాణా, పారిశుద్ధం, భద్రత డిజిటల్ మార్కెటింగ్ సదుపాయాలను కల్పించాలి.

### కరవును అధిగమించాలంటే..

ఇప్పటికే వర్షాలు పడి కళకళలాడాల్సి న జలాశయాలు నీటి చుక్క లేక వెలవెలపోతున్నాయి. మరోపక్క పొలాల్లోనే ఎండిపోతున్న వారి నార్లు. జలాశయాల్లో నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకోవడంతో రైతుల ఆవేదన వర్ణనాతీతం. కరవు ప్రభావం నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ప్రకృతి మార్పులకు అనుగుణంగా వ్యవసాయ విధానాలను మార్చుకోవాలి. నీరు నిల్వ వుంటే ఎలాంటి కరవునైనా అధిగమించవచ్చు. నీటిని ఆదా చేసే విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలి. అంతేకాకుండా చెరువులలో నిర్మించిన కట్టడాలను తొలగించి, అందులో పేరుకుపోయిన పూడికను తొలగిస్తే, ఎండాకాలంలో కూడా నీళ్ళు పుష్కలంగా లభిస్తాయి. ప్రభుత్వాలు ఈ దిశగా ఆలోచించి నీటి నిల్వలు పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలను పెంచుకోవచ్చు. ఎక్కడ నీళ్ళు ఉంటాయో అక్కడ అభివృద్ధి జరుగుతుంది. అందుకోసం నదుల అనుసంధానం జరిగితే, వృధాగా సముద్రంలో కలిసే నీటిని ఉపయోగించుకోవచ్చు. ఎలాంటి కరవునైనా ఎదుర్కోవచ్చు.

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఆధార్ వివరాలు ఐచ్ఛికం మాత్రమే

రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారంలో ఆధార్ వివరాలు ఇవ్వడం తప్పనిసరి కాదు. కానీ క్షేత్రస్థాయిలో బీఎల్ఓ అధికారులు ఆధార్ వివరాలు తీసుకుని ఓటరు హక్కులకు గోప్యత భంగం కలిగిస్తూ ఆధార్‌ను దుర్వినియోగం చేస్తున్నారు. ఓటరు స్వచ్ఛందంగా ఇస్తేనే ఆధార్ వివరాలు తీసుకోవాలి. దీనిపై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కల్పించాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### బిసిల అభ్యున్నతికి కృషి చేయాలి

బిసి కుటుంబాలు చాలా వరకు దిగువ స్థాయి ఆదాయంలోనే ఉంటారు. వృత్తులు బాగా పడిపోయిన తర్వాత కుటుంబ ఆదాయం బాగా తగ్గినది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పథకాలు పెడుతున్న కూడా బిసిలు నిరుద్యోగులుగా ఉంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో ఏ మాత్రం రిజర్వేషన్ ఇచ్చినా అదిసమంజసమే. ప్రస్తుతం ప్రభుత్వం నడుపుతున్న కోచింగ్ కేంద్రాలలో కూడా నామమాత్రపు ఫీజు ఉంటే ఎంతో మంది పోటీలో తప్పక నెగ్గుతారు. ప్రభుత్వం చేపట్టే ఇతర నూతన పథకాల్లో ఈ అంశాన్ని చేర్చాలి.

- బి.మేఘానాదం, విశాఖపట్నం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి
ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)



శుక్రవారం హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవంలో బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు తదితరులు

# 75 'అమృత్ స్టేషన్లు'

>> నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎవిఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 యేళ్లలో భారత రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. తెలంగాణలో రూ.40 వేల కోట్లకు పైగా విలువైన రైల్వే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా అనుసంధానం కల్పించడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌ను ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేశామని తెలిపారు. కొత్త స్టేషన్ భవనం, విశాలమైన నిరీక్షణ మందిరాలు, ఆధునిక సూచిక బోర్డులు, లిఫ్టులు, ఎస్కలేటర్లు,దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించి నట్లు చెప్పారు. తెలంగాణలోని ఇతర అమృత్ స్టేషన్ల పునరాభివృద్ధి పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

# హైడ్రోజన్ రైలు

>> వెల్లడించారు. అధునాతన రైల్వే ఇంజినీరింగ్‌లో దేశ సామర్థ్యాలకు ఇది నిదర్శమని కొనియాడారు. ఇదిబొగ్గు, డీజిల్ అవసరం లేకుండా కేవలం హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీతో నడుస్తుంది. ఇది రైలును ముందుకు నడపటానికి హైడ్రోజన్‌ను విద్యుత్తుగా మారుస్తుంది. ఈ ప్రక్రియలో ఉప ఉత్పత్తిగా కేవలం నీటి ఆవిరి మాత్రమే వెలువడుతుంది. దీనివల్ల రైలు నడుస్తున్నప్పుడు కార్బన్ ఉద్గారాలు సున్నాగా ఉంటాయి. పర్యావరణహితంగా నమో గ్రీన్‌రైలు పేరుతో నడిచే ఈ రైలుకు 10 కోచ్‌లు, 3200 హెచ్‌పీ ఇంజిన్ ఉన్నాయి. ఈ రైలు సుమారు గంటకు 110 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఈ రైలులో దాదాపు 2600 మంది ప్రయాణికులు ప్రయాణం చేయవచ్చు. ఈ రైలును చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మించింది. దీంతో హైడ్రోజన్ ఆధారిత రైళ్లను నడుపుతున్న ప్రపంచంలో అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. ప్రపంచంలో మొట్టమొదటి హైడ్రోజన్ రైలు జర్మనీలో నడిపారు. ఆ తరువాత జపాన్, చైనా, యూఎస్‌లలో కూడా హైడ్రోజన్ రైళ్లను ప్రారంభించారు.

# మంత్రి వాకిటి శ్రీహరికి అస్వస్థత

**హైదరాబాద్, జులై 17,ప్రభాతవార్త:** రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శుక్రవారం అస్వస్థతకు గురవడంతో బంజారాహిల్స్‌లోని కేర్ ఆసుపత్రిలో చికిత్సకోసం చేరారు. మంత్రి శ్రీహరి గత రెండురోజులుగా వైరల్ ఇన్ఫెక్షన్‌తో తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారు. బుధవారం స్వల్ప అస్వస్థతకు తొలుత గురైనారు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ప్రస్తుతం మంత్రి వాకిటి శ్రీహరిని చికిత్స కోసం ఉంచినప్పటికి ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని మరో రెండు రోజులు విధిగా విశ్రాంతి తీసుకొంటే పూర్తిస్వస్థత చేకూరుతోందని వైద్యులు అభిప్రాయపడుతున్నారు.

# రాజ్యాంగ సవరణ బిల్లుకు బ్రేక్

>> ఐదు సిఫారసులు చేసింది. శుక్రవారం ఒక్కో సిఫారసుపై కమిటీ విడివిడిగా ఓటింగ్ నిర్వహిస్తున్న సమయంలో మరిన్ని సంప్రదింపులు, సభ్యుల మధ్య చర్చ అవసరమని నిర్ణయించారు. ముసాయిదా ఆమోదాన్ని వాయిదా వేయాలని నిర్ణయించడంతో మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎన్‌సిపి శరద్ పవార్ పార్టీ ఎంపి సుప్రియా సూలే తాము సమర్పించిన అసమ్మతి లేఖలను వెనక్కి తీసుకున్నారు. సంబంధిత వర్గాలతో మరిన్ని సంప్రదింపులు అవసరమని సంయుక్త పార్లమెంటరీ సంఘం ఏకగ్రీవంగా అభిప్రాయపడిందని జెపిసి ఛైర్‌పర్సన్ సారంగి చెప్పారు. అవినీతిని అరికట్టడానికి, రాజకీయాలను నేరమయంనుంచి నివారించడానికి ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చిందని తెలిపారు. ప్రస్తుతానికి దీనిని పెండింగ్‌లో ఉంచాం. మేం మొత్తం 27 రాజకీయ పార్టీలకు రెండు లేఖలు రాశాము. అందులో ఒకటి 2026 మే 13న, మరొకటి 2026 జూన్ 30న రాశాం. 5 పార్టీలు తమ సూచనలను పంపినప్పటికీ, ఇందులో భాగస్వా ములు కావడానికి నిరాకరించాయి. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లా లని ప్రభుత్వం భావించింది. కాబట్టి ఇతర పార్టీల సభ్యులతో మేము చర్చలు జరిపాం. ఈ బిల్లు దేశంపై సుదూర ప్రభావాలను చూపుతుందనే విషయంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ప్రభుత్వ ఉద్దేశం సరైనదేనని అందరూ అంగీకరించినప్పటికీ, ఈ ప్రతిపాదనపై మరింత చర్చ, పరిశీలన అవసరమని భావించారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీలతో కూడా చర్చలు కొనసాగుతున్నాయని అపరాజిత సారంగి తెలిపారు.

**నిర్బంధంలో ఉంటే శాశ్వతంగా తొలగించకుండా సస్పెండ్ చేయాలి**

మరోవైపు, జెపిసి ముసాయిదా నివేదికలో కీలక సూచనలు చేసింది. తీవ్రమైన నేరారోపణలపై ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులను వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే శాశ్వతంగా తొలగించకుండా సస్పెండ్ చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. అలాంటి వ్యక్తులు నిర్దోషులుగా విడుదలైనా లేదా నిర్దిష్ట కాలంలోగా విచారణ ముందుకు సాగకపోయినా, నిర్ణయాన్ని స్వయంచాలకంగా రద్దు చేసే నిబంధనను కూడా ఇది ప్రతిపాదించింది. గత ఆగస్టులో ప్రవేశపెట్టిన ఈ బిల్లు ప్రకారం, ప్రధానమంత్రి, మంత్రులు లేదా ముఖ్యమంత్రులు స్వచ్ఛందంగా పదవి నుంచి వైదొలగకపోతే, వారినినిర్బంధించిన 31వ రోజున స్వయంచాలకంగా తొలగించవచ్చు. సన్‌సెట్ లేదా ఆటోమేటిక్ రివర్సల్ క్లాజ్‌ను ప్రవేశపెట్టాలని ప్రతిపాదిస్తూ, మంత్రి నిర్దోషిగా విడుదలైనా లేదా నిర్దిష్ట కాలంలోగా విచారణ ముందుకు సాగకపోయినా సస్పెన్షన్ స్వయంచాలకంగా ముగిసిపోవాలని అది పేర్కొంది.

# యూనిఫాంల పంపిణీ

>> బిసి, ఎస్‌సి,ఎస్‌టి, మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులకు పూర్తి నాణ్యత ప్రమాణాలతో కూడిన యూనిఫాంతో పాటు స్కూల్ బ్యాగ్, బూట్లు, సాక్సులు, టై, బెల్ట్, బెడ్డింగ్ సామగ్రి, ప్లేటు, గ్లాసు, కటోరా అందిస్తోంది. ఇప్పటికే పలు మైనారిటీ కళాశాలల్లో విద్యార్థులకు యూనిఫాంతో పాటు టై, బెల్టులు, సాక్సులు అందాయి. గతంలో పాఠశాల విద్యా విభాగం, ఏ గురుకుల విభాగానికి ఆ గురుకుల విభాగం విద్యార్థులకు అవసరమయ్యే సామగ్రి వేర్వేరుగా కొనుగోలు చేసి అందజేసేవి.. దాంతో అనేకరకాల హెచ్చుతగ్గులు కనిపించేవి. కొన్ని పొరపాట్లు జరిగేవి.. ఆ సమస్యలను అధిగమించి సామగ్రి సేకరణ.. పంపిణీ ఒకే విధంగా ఉండేలా ఈ ఏడాది ప్రభుత్వం సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ సిస్టమ్ తీసుకువచ్చింది. ఇందుకోసం రూ.687.78 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తోంది. దీన్ని ఖర్చుగా కాకుండా భవిష్యత్ తరాలపై పెట్టే అభివృద్ధి వ్యయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. మొత్తం 27 లక్షల మంది విద్యార్థులకు రెండు జతలకు సంబంధించి 2.97 కోట్ల మీటర్ల వస్త్రం కొనుగోలుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ధరణిపై సిట్ విచారణ

>> నిర్ణయించింది. ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల సాగును రైతులు నివారించి, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు కేబినేట్ విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, అందుబాటులో ఉన్న నీటి వనరులు, రైతులు పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించింది. రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి సారథ్యంలో వ్యవసాయ నిపుణులు, శాస్త్రవేత్తలతో వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావంపై ప్రత్యేక నివేదిక రూపొందించాలని మంత్రివర్గం సూచించింది. ఈ నెల 20(సోమవారం)న ఉమ్మడి జిల్లాల వారీగా జిల్లా మంత్రుల ఆధ్వర్యంలో అక్కడి ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించాలనినిర్ణయించింది. భూముల రికార్డులు, భూముల క్రయ విక్రయాలకు సంబంధించి ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణకు ప్రత్యేక విచారణ బృందం (సిట్) ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలిపింది. 2020 అక్టోబర్ 29 నుంచి ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి రాష్ట్రంలో జరిగిన భూముల రిజిస్ట్రేషన్లు, రికార్డుల మార్పులు, వ్యవసాయ భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూముల బదలాయింపులు సహా జరిగిన అన్ని అనుమానాస్పద లావాదేవీలను లోతుగా పరిశీలించాలని మంత్రివర్గం నిర్ణయించిందన్నారు. ఇప్పటికే చేపట్టిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో దాదాపు 10 వేలకుపైగా అనుమానాస్పద లావాదేవీలున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని, అందుకే భూముల లావాదేవీలకు సంబంధించిన డిజిటల్ రికార్డులు, లాగిన్ వివరాలు, రికార్డుల్లో చేసిన మార్పులు, అధికారుల అనుమతులు, భూముల వర్గీకరణ మార్పులు, లబ్ధిదారుల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని శుక్రవారం జరిగిన మంత్రివర్గం సమావేశం నిర్ణయించిందని తెలిపారు. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఐఎల్ అండ్ ఎఫ్ఎస్) పాత్రతో పాటు, పోర్టల్ నిర్వహణ సంస్థ ఎంపిక, టెండర్ ప్రక్రియ, వెండర్‌కు కాంట్రాక్టు కేటాయింపు, పోర్టల్ రూపకల్పన, సిస్టమ్ ఆర్కిటెక్చర్, డేటా భద్రతలో ఉన్న లోపాలపై విచారణ జరపాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. ధరణిలో పోర్టల్ తర్వాత కొన్ని మాడ్యుల్స్ మార్చి రైతులకు ఉపయోగంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం భూభారతి అమల్లోకి తెచ్చిందని, ఇప్పటికీ ఆనాడు సాఫ్ట్ వేర్ రూపకల్పన చేసిన పోర్టల్‌లో ఉన్న లోపాలతో అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయని అందుకే ధరణి వ్యవహారంలో బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందన్నారు. సిట్ ద్వారా బాధ్యులను గుర్తించాలని నిర్ణయించినట్టు మంత్రులు తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ఇంజినీరింగ్ పనుల్లో పరిపాలన అనుమతులతో పోలిస్తే అంచనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అంచనా వ్యయానికి, అయ్యే వ్యయానికి పొంతన కుదరటం లేదు. పనులు సకాలంలో పూర్తి కావటం లేదు. మంజూరైన అంచనాలు, సవరించిన అంచనాలతో పని పూర్తయ్యే వరకు ప్రభుత్వంపై ఆర్థిక భారం పెరిగిపోతుంది. అందుకే పనుల అప్రైజల్ నుంచి ప్రాజెక్టు ప్రపోజల్, భూసేకరణ, టెండర్లు, బిల్లుల చెల్లింపు విధివిధానాలన్నింటికీ ఒక యూనిఫైడ్ విధానాన్ని రూపొందించాలని కేబినేట్ నిర్ణయించిందన్నారు. ఇందుకోసం సిఎస్ అధ్వర్యంలో వీటన్నింటి సమగ్ర సమీక్షకు ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ప్రాజెక్టుల రూపకల్పన, భూసేకరణ, ల్యాండ్ అసెంబ్లీ, కొనుగోళ్లు, కాంట్రాక్టు నిర్వహణ వరకు అన్ని దశలను పరిశీలించేలా నిర్దిష్ట విధివిధానాలతో ఈ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికైన సంస్థల్లో ట్రాన్స్‌జెండర్లను కోఆప్టెడ్ సభ్యులుగా నామినేట్ చేసేందుకు తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం–2019ను సవరించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ప్రస్తుతం గ్రామపంచాయతీలకు అందే నిధులను ట్రెజరీలో జమ చేసే విధానం ఉందని, ఈ నిబంధనను మార్చి సమీపంలో ఉన్న జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకులు లేదా పోస్టాఫీసుల్లో ఈ నిధులను జమ చేసుకునేలా ప్రతిపాదించిన సవరణ బిల్లుకు ఆమోదం తెలిపిందని పొంగులేటి తెలిపారు. అందుకు సంబంధించి తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం–2018లో సవరణకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. హైదరాబాద్ నుంచి ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలకు ప్రతిపాదించిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల అలైన్‌మెంట్లు, స్టేషన్ల స్థానాలను ఆర్ అండ్ బీ విభాగం రాష్ట్రక్యాబినెట్‌కు తెలియజేసిందన్నారు. శంషాబాద్‌సమీపంలో రైల్‌హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని, హైదరాబాద్–పుణె– ముంబైకి ఒక రూట్, హైదరాబాద్–బెంగుళూరు మరో రూట్, హైదరాబాద్–అమరావతి–తిరుపతి–చెన్నై మరో రూట్ బుల్లెట్ రైళ్లకు కేంద్రం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ముక్తేశ్వర్ ఎత్తిపోతల పథకం (చిన్న కాళేశ్వరం) పూర్తి చేసేందుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. గోదావరి నదిపై కన్నెపల్లి నుంచి 4.50 టీఎంసీలనీటిని ఎత్తిపోసి మంథనినియోజకవర్గంలో 45వేల ఎకరాలకు సాగు నీటిని అందించేందుకు ఈ పథకం పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయిచిందన్నారు. ఇప్పటికే పూర్తయిన పనులను అంచనా వేసుకొని, ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన పనులకు ఆమోదం తెలిపిందని మీడియా సమావేశంలో పాల్గొన్న మంత్రులు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్య వరం

>> డిజిటల్ హెల్త్ కార్డులను విడుదల చేసి, ఉద్యోగ సంఘాల నాయకులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ .. రాష్ట్రంలో నూతన అధ్యాయం మొదలైందన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటంలో ఉద్యోగులు ఎంతో కీలకమని తెలిపారు. 9.5 లక్షలమంది ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చూపేలా ఇహెచ్‌ఎస్ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచిందన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మంది పేదలకు ఆరోగ్యశ్రీ కింద కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. నగదు రహిత చికిత్స పథకాన్ని కావాలని ఉద్యోగులు ఏళ్లుగా అడుగుతున్నారని భట్టి విక్రమార్క తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఉద్యోగులు పదేళ్లపాటు అడిగినా ఈ విషయాన్ని పట్టించుకోలేదన్నారు. ఉద్యోగుల మెడికల్ బిల్లులను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిపోయిందని విమర్శించారు. ప్రజాప్రభుత్వం రూ.2వేల కోట్ల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసిందన్నారు. ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకం ప్రారంభిం చడం రాష్ట్ర ప్రభుత్వానికి, లక్షలాది మంది ఉద్యోగులు, కుటుంబసభ్యులు, పెన్షనర్లకు సంతోషకరమైన శుభవార్త. భవిష్యత్‌లో ఎటువంటి టెన్షన్ లేకుండా, ఎలాంటి అనారోగ్య పరిస్థితి ఏర్పడినా వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే నమ్మకం, ధైర్యం ఉద్యోగికి, వారి కుటుంబ సభ్యులకు ఈ పథకం ద్వారా ఏర్పడుతుందన్నారు. మొత్తం 886 అనుబంధ ఆసుపత్రులద్వారా, కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సిజిహెచ్‌ఎస్) రేట్లకు అనుగుణంగా ఉద్యోగులకు పారదర్శ కమైన వైద్యం అందుతుందని వివరించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, విద్య, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. పేద ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని దేశంలోనే తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్‌ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అమలు చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో ఉద్యోగులు, పెన్షనర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని మరింత సమర్థవంతమైన, సుస్థిరమైన, పారదర్శకమైన న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌ను రూపొందించామని మంత్రి తెలిపారు. గతంలో అమలులో ఉన్న ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌లో ప్యాకేజీ రేట్లు తక్కువగా ఉండటంతో అనేక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ భాగస్వామ్యం కావడం లేదని, క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం, ఉద్యోగుల ప్రాతినిధ్యం లేకపోవడం, ప్యాకేజీల సవరణలో పరిమితులు వంటి సమస్యలు ఉన్నాయన్నారు. వాటన్నింటికీ శాశ్వత పరిష్కారంగా ఈ కొత్త పథకాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈపథకం ద్వారా రాష్ట్రంలోని మొత్తం 17,88,336 మంది లబ్ధిదా రులకు ఆరోగ్యభద్రత కల్పిస్తున్నామని మంత్రితెలిపారు. వారిలో 4,38,594 మంది ప్రభుత్వ ఉద్యోగులు, 3,61,955 మంది పెన్షనర్లు, సుమారు 9.88 లక్షలమంది కుటుంబ సభ్యులు ఉన్నారని చెప్పారు. ఈ స్కీమ్ అమలులో ఉద్యోగులు, పెన్షనర్ల కంట్రిబ్యూషన్‌కు సమా నంగా ప్రభుత్వం కంట్రిబ్యూట్ చేస్తుందని.. ప్రతిపైసాను ఇహెచ్‌ఎస్ అమలుకోసమే వినియోగిస్తామని మంత్రి స్పష్టంచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 886 ప్రైవేట్‌హాస్పిటల్స్‌తోపాటు 114 ప్రభుత్వ హాస్పిటల్స్‌లో క్యాష్‌లెస్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

# ఒంటెద్దు పోకడ వద్దు

>> సిఎం రేవంత్ రెడ్డి, టిపిసిసిచీఫ్ మహేష్ గౌడ్, పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ఆదివారం ఉదయం 11 గంటలకు సమావేశం కాబోయేనాటికి జిల్లా కాంగ్రెస్ నేతలు చేసిన ఫిర్యాదులకు పరిష్కారం లభించేలా దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని మీనాక్షి నటరాజన్ హితవు చెప్పినట్లు తెలిసింది.తాజా రాజకీయ పరిస్థితులు, రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు తీరుపై వారితో చర్చించినట్లు సమాచారం.గత కొంత కాలంగా అధికార కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు పార్టీకి డ్యామేజ్ చేస్తున్నాయి. ముఖ్యంగా డిసిసిలతో నిర్వహించిన సమావేశంలో మంత్రులపై జిల్లా కాంగ్రెస్‌నేతలు చేసిన ఫిర్యాదులపై వరుస బేటిలు జరిపారని ప్రచారం జరుగుతోంది. తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో సంస్థాగత మార్పులు, జిల్లాలవారీగా రాజకీయ సమీకరణాలపై అధిష్ఠానం తీవ్ర కసరత్తు చేస్తుండటంతో వాటిపై కూడా అభిప్రాయలు స్వీకరించడానికి ఎఐసిసి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ రాష్ట్ర నేతలతో వరుస భేటీలు చేపట్టడంతో అంతా ఆసక్తిగా చూస్తున్నారు. అర్హులైన ఏ ఒక్కరిని ఓట్ల జాబితానుండి తొలగించకుండా చర్యలు తీసుకోవాలని బిఎల్ఎలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించినట్లు తెలిసింది.

## కొత్త ప్రధానిగా ఆండీ బర్న్‌హామ్ ఎన్నిక

>> వారం ఆండీ బర్న్‌హామ్ బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో రాజు ఛార్లెస్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానం అందుకోనున్నారు. అంతకుముందు ప్రస్తుత ప్రధాని కీర్ స్టార్మర్ తనరాజీనామాను అధికారికంగారాజుకు సమర్పించనున్నారు. అనంతరం ఆండీ బర్న్‌హామ్ 10 డౌనింగ్ స్ట్రీట్‌లో ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దాదాపు పదేళ్ల క్రితం లేబర్ పార్టీలో రెండు దశాబ్దాల రాజకీయ ప్రస్థానాన్ని పక్కనబెట్టి లండన్‌ను విడిచిన ఆండీ బర్న్‌హామ్ గ్రేటర్ మాంచెస్టర్ మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికలో మళ్లీ పార్లమెంట్‌కు ఎన్నికైన ఆయన ఇప్పుడు అనూహ్యంగా దేశ ప్రధానమంత్రి పదవిని అధిరోహించబోతున్నారు. కేవలం రెండేళ్ల పాలన తర్వాత ప్రధాని కీర్ స్టార్మర్ పదవి వీడాల్సి రావడంతో 56 యేళ్ల ఆండీ బర్న్‌హామ్‌కు ప్రధానమంత్రి అయ్యే అవకాశం లభించింది. అయితే ప్రజల చేత నేరుగా ఎన్నిక కాకుండానే ఈ పదవికి చేరుకుంటున్న ఆయన ముందు ఎన్నో సవాళ్లు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మాంచెస్టర్‌కు చెందిన ది మిల్‌వార్తా సంస్థ వ్యవస్థాపకుడు జోషి హెర్మన్ మాట్లాడుతూ లేబర్ పార్టీకార్యకర్తలు, దేశప్రజలు ఆండీ బర్న్‌హామ్‌పై భారీఆశలు పెట్టుకున్నారని, ఇప్పుడు వాటిని నెరవేర్చాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. ఆండీ బర్న్‌హామ్ లివర్‌పూల్‌లో జన్మించారు. ఆయన తండ్రి బ్రిటిష్ టెలికాం ఇంజనీర్, తల్లి రిసెప్షనిస్ట్‌గా పనిచేశారు. క్యాథలిక్ కుటుంబంలో పెరిగిన ఆయన ప్రస్తుతం తాను పెద్దగా మతపరమైన వ్యక్తి కాదని చెప్పుకున్నప్పటికీ, సామాజిక న్యాయం, సమానత్వం వంటి విలువలను క్యాథలిక్ బోధనలు, లేబర్ పార్టీ సిద్ధాంతాల నుంచే నేర్చుకున్నానని గతంలో చెప్పారు. ఆయన బ్రిటన్‌లోని అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలలో ఒకటైన కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించారు. ప్రస్తుతం లేబర్ పార్టీ నాయకత్వం చేపట్టిన ఆయన సోమవారం నుంచి బ్రిటన్ కొత్త ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

## వారం - వర్జ్యం

18-07-2026, శనివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, పునర్వసు కార్తె
పంచమి రా. 3.45
పూర్వఫల్గుణి సా. 6.06
వర్జ్యం : రా. 1.21–రా. 2.58
దు.తె. 5.43–ఉ. 7.23
శుభసమయం : ఉ. 6.00–7.00
రాహుకాలం – ఉ. 9.00–10.30

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగాలలో ఎక్కువ శ్రద్ధ కనబరచి అనుకూల ఫలితాలు సాధిస్తారు. ఒకానొక శుభకార్యమును ఖరారుచేస్తారు.

**వృషభం:** తనఖాలు విడిపిస్తారు. ఇన్‌స్టాల్ మెంట్స్ కట్టడంలో కాస్త జాప్యం జరుగుతుంది. గృహావసరాల ఖర్చులు మితిమీరుతాయి.

**మిథునం:** విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు సందర్శనలు అనుకూలిస్తాయి. ఇంటా బయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**కర్కాటకం:** దూరప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం.

**సింహం:** మీలోని సృజనాత్మకత వెలుగు చూస్తుంది. పూర్తిగా ఆశలు వదులుకున్న కార్యక్రమాలను సానుకూలం చెందుతాయి.

**కన్య :** వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తత కలిగి ఉండండి. పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగి వుంటారు.

**తుల :** మాట పట్టింపులతో ఎంతోకాలంగా దూరమైన సన్నిహితులను కలుసుకుంటారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** వీసా పాస్‌పోర్ట్ అంశాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి. మీ వారెవరో, మీకు అపకారం చేసేవారెవరో స్పష్టంగా తెలుస్తుంది.

**ధనుస్సు:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. శుభవార్తలు అందుకుంటారు. ఆస్తివివాదాలు తీరుతాయి.

**మకరం :** కోర్టుకేసులు ఓ కొలిక్కి వస్తాయి. సంతానం కోసం అధికంగా ఖర్చుచేస్తారు. ప్రయత్నాలు కలిసి వస్తాయి.

**కుంభం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. పదవులలో హెూదాలు లభించటానికి సహాయపడుతుంది.

**మీనం:** మీ మేధస్సుతో ఉన్నతాధికారులను ప్రసన్నం చేసుకుంటారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. బంధువులతో కలయిక.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శుక్రవారం న్యూఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద 20 రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్న వాంగ్‌చుక్‌ను పరామర్శిస్తున్న కాంగ్రెస్ నేత పవన్ ఖేరా

# 20 దాకా బతుకుతా.. ఆపై దెయ్యమై తిరుగుతా!

## నిరవధిక దీక్షలో సోనమ్ వాంగ్చుక్

**న్యూఢిల్లీ,జులై 17:** నీట్‌పరీక్షల వివాదంపై కాక్రోచ్ జనతాపార్టీచేపట్టిన నిరసన ఉద్యమంలో నిరవదిక దీక్ష చేస్తున్న హక్కుల కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ శుక్రవారం స్పందించారు. జులై 20 వరకు తాను ఎలాగైనా బతుకుతానని.. లేదంటే దెయ్యంగా తిరిగి వస్తానని సామాజిక కార్యకర్త, విద్యావేత్త సోనం వాంగ్చుక్ అన్నారు. జంతర్‌మంతర్‌లో కొనసాగుతున్న తన నిరవధిక నిరాహార దీక్షను జులై 20 వరకు కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఆ రోజు నిర్వహించే సంసద్ చలో ర్యాలీలో స్వయంగా పాల్గొంటానని ప్రకటించాడు. ఒకవేళ ఆ ఉద్యమం ఆశించిన స్థాయిలో విజయవంతం కాకపోతే దెయ్యంగా తిరిగి వస్తానని వ్యాఖ్యానించాడు. విద్యా వ్యవస్థలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వాంగ్చుక్ నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. శుక్రవారానికి ఆయనదీక్ష 20వ రోజుకుచేరుకుంది. మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళన 28వ రోజుకు చేరుకుంది. జులై 20న పార్లమెంట్ వరకు చేపట్టనున్న భారీ ర్యాలీని ఈ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిర్వాహకులు భావిస్తున్నారు. అదే రోజున పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం అవుతాయని తెలుస్తోంది. జంతర్‌మంతర్‌లో మద్దతుదారులను ఉద్దేశించి మాట్లాడిన వాంగ్‌చుక్ తన శరీరం బలహీనపడినా మనోబలం మాత్రం ఏమాత్రం తగ్గలేదని చెప్పాడు. జులై20న అందరూ పార్లమెంట్‌కు శాంతియుతంగా తరలిరావాలని పిలుపునిచ్చాడు.

# 'సర్'తో పెరిగిన ఓట్ల శాతం

>> సోషల్‌మీడియా వంటి సాధనాలు కూడా ఇపుడు విస్తృత ప్రాచుర్యంలోకి వచ్చాయయన్నారు. సమాచారలోపం లేకుండా ఎన్నికల అధికారులు స్పష్టమైన సమాచార వ్యాప్తికి కృషిచేయడంలో కీలకంగా వ్యవహరించాలని కోరారు. ఇటీవల జరిగిన ఆరురాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో విశేషమైన పోలింగ్‌శాతం నమోదయిందని అన్నారు. ఇదే ప్రజల్లో ఎన్నికల ప్రక్రియపట్ల పెరిగిన నమ్మకానికి నిదర్శనం అన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఓటర్లజాబితాల ప్రత్యేక సవరణ 'సర్' వల్ల ఓటింగ్‌శాతం పెరిగిందన్నారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం పశ్చిమబెంగాల్‌లో పెరిగిన ఓట్లశాతమేనని అన్నారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా 93శాతం పోలింగ్ నమోదుకావడం ఎన్నికల సంఘం కృషికి నిదర్శనమని జ్ఞానేష్‌కుమార్ వెల్లడించారు. సర్ జాబితావల్ల అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు కొనసాగుతుందని, ఏకపక్షంగా ఓట్ల తొలగింపు అనేదే ఉండదని సిఇసి మరోసారి స్పష్టంచేసారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి ఒక్క కార్యాచరణ అత్యంత కీలకమని, మీడియాను సమన్వయంచేసుకుంటూ సమాచార వ్యాప్తికూడా అత్యంత ప్రధానమైన బాధ్యత అని గుర్తుచేసారు. ఓటర్ల జాబితాలు, ఎన్నికల ప్రక్రియ, ఓట్లలెక్కింపు ప్రక్రియ అన్నీ ఎంతో కీలకమైనవేనని ఎలాంటి ఆరోపణలు, విమర్శలకు తావులేకుండా నిర్వహించడమే ఎన్నికల సంఘం ప్రధాన కర్తవ్యమని సిఇసి వెల్లడించారు. దేశంలోప్రతి ఏటా ఎనిమిది కోట్లవరకూ ఓటర్ల సంఖ్య మారుతుందని, 95 కోట్లమంది ఓటర్లను కేంద్ర ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా 12 లక్షలమంది బిఎల్వోలు పనిచేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో భారత్‌లో నిర్వహించిన సర్‌ను ప్రపంచదేశాలో మార్గదర్శకంగా తీసుకునే రోజులు వస్తాయని జ్ఞానేష్‌కుమార్ గుర్తుచేసారు. ప్రభుత్వ పథకాలకు ఓటర్ ఐడికార్డు తప్పనిసరి అన్న ప్రచారంలో ఎంతమాత్రం వాస్తవంలేదని, ప్రజలు ఇలాంటి వాటిని నమ్మకూడదని సూచించారు.

**మీనాక్షి నటరాజన్ నిర్ణయం ఆర్వోదే ఫైనల్ :సిఇసి**

ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ పరంగా రిటర్నింగ్ అదికారి తీసుకున్న నిర్ణయమే ఫైనల్ అని ఆర్వోదే తుదినిర్ణయమని సిఇసి వెల్లడించారు. పోటీచేసే అభ్యర్థులకు వారిపై ఉన్న కేసులు, ఫిర్యాదులు, నోటీసులకు సంబంధించి ఒక ప్రత్యేక ఫారం ఉంటుందని, మీనాక్షి నటరాజన్ ఆఫారం పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. అదిపూర్తిచేసేందుకు ఒకరోజు వ్యవదికూడా ఉందని, కానీ ఆ ఫారం పూర్తిచేసి ఇవ్వలేదని, ఫిర్యాదు వచ్చిన తర్వాత ఎన్నికల సంఘం పాత్ర విచారణవరకూ మాత్రమేపరిమితం అవుతుందని, రిటర్నింగ్ అదికారిదే తుదినిర్ణయమని, సిఇసికి బాధ్యత ఉండదన్నారు. సుప్రీంకోర్టు కూడా రిటర్నింగ్ అధికారి నిర్ణయాన్నే సమర్థించిందని జ్ఞానేష్‌కుమార్ గుర్తుచేసారు. కొన్నిసార్లు ఎన్నికల అధికారులు చూసీ చూడనట్లు ఉన్నా రాజకీయ ప్రత్యర్థులు అదే అవకాశంగా తీసుకుంటారని అన్నారు. ప్రత్యర్థులనుంచి ఫిర్యాదులు రాకుంటే పరిస్థితి మరోలా ఉండేదేమోనని సిఇసి వ్యాఖ్యానించారు. ఒకసారి రిటర్నింగ్ అదికారి నిర్ణయం తీసుకున్నతర్వాత ఇక ఆ అంశం నాపరిధిలో ఉండదని సిఇసి వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రెండు ఓట్లు ఉన్నాయన్న ప్రస్తావనకు తెచ్చిన మీడియాకు స్పందించిన విచారణలో రుజువయితే సర్‌పూర్తయిన తర్వాత రెండు ఓట్లు ఉండవని సిఇసి పేర్కొన్నారు.

**డిజిటల్ ప్రపంచంలో అపోహలు తొలగించాలి: కమిషనర్**

సమావేశంలో ఎన్నికల కమిషనర్ డా.వివేక్‌జోషి మాట్లాడుతూ నేటియుగం మొత్తం డిజిటల్‌ప్రపంచం అవుతున్నందున కృత్రిమ మేధ, డీప్‌ఫేక్స్, సింథటిక్ సమాచారాలను, తప్పుదోవ పట్టించే అపోహలను, కావాలనే తప్పుదారిపట్టించే సమాచారంవంటివాటిని క్షేత్రస్థాయిలోనే నియంత్రించి అరికట్టాలని సూచించారు. మీడియా కమ్యూనికేషన్ అధికారులు ఇలాంటిచర్యలను నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలనితెలిపారు. సమావేశంలో మీడియాఅధికారులకు సంబంధించిన భూమికలపై వివేక్‌జోషి సోదాహరణంగా వివరించారు. ఇసిఐచేపట్టిన కార్యాచరణలను ఇఎల్‌సీలద్వారా విస్తృతప్రచారం చేయాలన్నారు.

# అనుసంధాన కేంద్రంగా తెలంగాణ

>> సూచించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లే మార్గానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం అలైన్‌మెంట్‌లో కీలక మార్పులను కేంద్ర ప్రభుత్వ సూచనకు అనుగుణంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. శంషాబాద్, ఫ్యూచర్ సిటీ, శ్రీశైలం మీదుగా బెంగళూరుకు రూట్ మ్యాప్‌ను ప్రతిపాదించారు. ఈ మేరకు అలైన్‌మెంట్‌లో మార్పులు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. హైదరాబాద్ నుంచి శ్రీశైలంకు వేలాదిమంది తరచూ వెళ్తుంటారనీ ఇలాంటివారికి ఉపయోగపడేలా చేయాలనే ఉద్దేశంతో అలైన్‌మెంట్ మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌సూచనలపై కూడా అధికారులు శ్రద్ధతీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లాలంటే గంటల కొద్ది సమయం పడుతుంది. అదే బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే కేవలం గంటలోనే వెళ్లవచ్చని కోమటిరెడ్డి వివరించారు గతంలో కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసిన అలైన్‌మెంట్ ప్రకారం హైదరాబాద్ బెంగళూరు బుల్లెట్ రైల్ ప్రాజెక్ట్ తెలంగాణ పరిధిలో 218 కిలోమీటర్ల మేర ఉంటుందనీ అన్నారు.

తెలంగాణలో మూడు స్టేషన్లు ఏర్పాటు చేసేలా ప్లాన్ చేశారనీ తెలిపారు. శంషాబాద్, మహబూబ్ నగర్, కర్నూలు మీదుగా ఈ రూట్ ఫిక్స్ చేశారనీ, తాజాగా అధికారులతో సమావేశం నిర్వహించిన రేవంత్ రెడ్డి ఈ మార్గానికి సంబంధించి అలైన్‌మెంట్‌లో మార్పులు చేయాలని కేంద్రానికి సూచించారు దానికి అనుగుణంగా మంత్రి కొమటిరెడ్డి అధికారులతో సమీక్ష చేశారు. శంషాబాద్, భారత్ ఫ్యూచర్‌సిటీ, ఆమనగల్లు, మన్ననూరు, శ్రీశైలం, సోమశిల మీదుగా బెంగళూరుకు ప్రతిపాదించారు.చెన్నైకి వెళ్లే రూట్లో కూడా మార్పులుశ్రీశైలంకు బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే భక్తులకు మరింత మేలు చేకూరుతుందనే సిఎం రేవంత్ అభిమతంకు అనుగుణంగా అధికారులతో సమీక్ష చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి నివేదించి మార్పులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇక హైదరాబాద్‌చెన్నై బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు సంబంధించి కూడా పలు మార్పులు సూచించారు. ఈ కారిడార్ మొత్తం 744 కిలోమీటర్ల మేర ఉండనుండగా 236 కిలోమీటర్ల మేర తెలంగాణ పరిధిలో ఉంటుంది. రాష్ట్రంలో ఐదు స్టేషన్లు ఉండనున్నాయి.

## డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లపై ఎన్డీయే మంత్రులతో రాజ్‌నాథ్ భేటీ

**న్యూఢిల్లీ,జులై 17:** డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను మళ్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. త్వరలో ప్రారంభంకానున్న వర్షాకాల సమావేశాల్లో ఆ రెండు బిల్లులను మళ్లీ ఉభయసభల్లో పెట్టాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నివాసంలో ఇవాళ జరిగిన భేటీలో ఈ అంశంపై చర్చ చేసినట్లు తెలిసింది. ఏప్రిల్‌లో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కానీ మూడో వంతు మెజారిటీ లేకపోవడంతో ఆ రెండు బిల్లులు వీగిపోయాయి. ఎన్డీఏ మంత్రులతో ఇవాళ రాజ్‌నాథ్ సింగ్ సమావేశం నిర్వహించారు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు చెందిన వ్యూహాన్ని రచించినట్లు తెలిసింది. వివిధ రాజకీయ పార్టీల అంతరంగాన్ని తెలుసుకునేందుకు కొందరు మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్ విభజన ప్రక్రియను పూర్తి చేసేందుకు అనేక రాజకీయ పార్టీలతో ఏకాభిప్రాయం కోసం కేంద్రం ప్రయత్నిస్తున్నది. అన్ని రాష్ట్రాల్లోనూ 50 శాతం లోక్‌సభ సీట్లను పెంచే హామీతో కొత్త డీలిమిటేషన్ బిల్లును తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నది. ఏప్రిల్‌లో జరిగిన సమావేశాల్లో అన్ని పార్టీలు 50 శాతం నిబంధన పెట్టాలని డిమండ్ చేసిన విషయం తెలిసిందే.

# నేడు నింగిలోకి విక్రమ్-1 రాకెట్

### ఉదయం 6 గం. నుంచి కౌంట్‌డౌన్

**సూళ్లూరుపేట, జులై 17, ప్రభాతవార్త:** ప్రథమంగా ఇస్రో, స్వదేశీ ప్రైవేట్ కీలక భాగస్వామ్యంతో రూపొందించిన విక్రమ్ వన్ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. శనివారం ఉదయం 6 గంటలకు కౌంట్ డౌన్ మొదలుపెట్టి 11 గంటల 30 నిమిషాలకు రాకెట్ను నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. శ్రీహరికోటలోని ప్రథమ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరుగునున్నది. చిన్నపాటి రాకెట్ కావడంతో కేవలం ఐదున్నర గంటల కౌంట్ డౌన్‌తో ఈ ప్రయోగాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇస్రోశాస్త్రవేత్తలు పూర్తి చేశారు. హైదరాబాదుకు చెందిన స్పేస్ టెక్ స్టార్ట్ అప్ సమస్థ రూపొందించిన విక్రమ్1 అనే ఈ రాకెట్ భారత అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ జ్ఞాపకార్థం విక్రమ్ అని పేరు పెట్టారు. ఈ చారిత్రత్మకమైన ప్రయోగానికి మిషన్ ఆగమన్‌అనే నామకరణం చేశారు. విక్రమ్ రాకెట్ 24 మీటర్ల ఎత్తు గల మల్టీ స్టేజ్‌లు కలిగి ఉన్న రాకెట్. రాకెట్ బరువును తగ్గించి, ఎక్కువ బరువును మోసుకెళ్లే విధంగా ఆల్ కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో ఈ రాకెట్ ను తయారు చేశారు. ఈ రాకెట్ ప్రయోగంలో నాలుగు దశలు ఉంటాయి మూడు దశల్లో ఘన ఇంధనం నాలుగో దశలో కక్ష్యను కచ్చితంగా సర్దుబాటు చేయడం కోసం హైపర్ గోలిక్ ద్రవ ఇంధనాన్ని ఉపయోగిస్తారు. ఈ రాకెట్‌లో త్రీ డి ప్రింటెడ్ ఇంజన్లు ఉపయోగించడంతో ఇది 350 కేజీల బరువు గల చిన్న ఉపగ్రహాన్ని భూమికి 450 కిలో మీటర్ల ఎత్తులో గల లియో ఆర్బిట్‌లోకి లేదా 250 కిలో మీటర్ల దూరంలోని సూర్య సమకాలిన కక్ష్యలోనికి ప్రవేశ పెట్టేందుకువీలుగా ఈ రాకెట్ను రూపకల్పన చేశారు. ఈ రాకెట్ ద్వారా ఒకే ప్రయోగంలో బహుళ ఉపగ్రహాలు వేర్వేరు కక్ష్యలోకి ప్రవేశపెట్టే సామర్థ్యంతో ఈ రాకెట్ పనిచేస్తుంది. అంతరిక్షంలోని శిథిలాలను తొలగించడం లక్ష్యంగా ఈ పే లోడ్ ను తయారు చేశారు. విక్రమ్ 1 రాకెట్ ప్రయోగం విజయవంతం అయితే చిన్న ఉపగ్రహాలను నింగిలోకి తీసుకెళ్లి నిర్దేశించిన కక్ష్యలో ప్రవేశపెట్టే ప్రథమ స్వదేశీ కమర్షియల్ రాకెట్ అవుతుంది.




## బిఆర్ఎస్ సంగ్రామ సదస్సుకు షరతులతో హైకోర్టు అనుమతి

**హైదరాబాద్ (హుడా కాంప్లెక్స్), జులై 17, ప్రభాతవార్త:** సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో శనివారం బిఆర్ఎస్ నిర్వహిస్తున్న యువ సంగ్రామ సభకు భారీ ఏర్పాట్లు చేశారు. తెలంగాణలో నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై పోరాటానికి సిద్ధమైన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి న్యాయస్థానంలో ఊరట లభించింది. ఈ సభకు హైకోర్టు షరతులతో కూడిన అనుమతిని ఇచ్చింది. సభను శాంతి యుతంగా నిర్వహించాలని, రహదారుల నిర్బంధం, ప్రజలకు ఇబ్బందులు కలిగించని రీతిలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని స్పష్టం చేసింది. ఇటీవలే ఈ సదస్సుకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. విచారణ సందర్భంగా ఇంటిలిజెన్స్ నివేదికల ఆధారంగా శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హోంశాఖ తరుపున ప్రభుత్వ నాయవాది మహేష్ జే కోర్టుకు వివరించారు, వాదనలు విన్నహైకోర్టు నిర్దేశించిన షరతులను పాటిస్తూ సభ నిర్వహించుకోవచ్చని అనుమతి మంజూరు చేసింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. స్టేడియంతో సహా, పరిసర ప్రాంతాలు ఎక్కడ చూసి గులాబీ మయంగా తయరయ్యాయి.



సిఎం ప్రజావాణిని సందర్శించిన మధ్యప్రదేశ్ తహశీల్దార్లతో స్టేట్ నోడల్ అధికారి విద్యాసాగర్.

## సిఎం ప్రజావాణిని సందర్శించిన మధ్యప్రదేశ్ తహశీల్దార్లు

**హైదరాబాద్(బేగంపేట) జులై 17, ప్రభాతవార్త:** సీఎం ప్రజావాణీ పనితీరును శుక్రవారం మధ్యప్రదేశ్ తహశీల్దార్ల బృందం పరిశీలించారు. సీఎం ప్రజావాణీ కార్యక్రమం వినూత్నంగా సాగుతుందని, అందుకే మధ్య ప్రదేశ్ రాష్ట్ర వివిధ హోదాల్లో ఉన్న అధికారులు తరచూ సీఎం ప్రజావాణిని సందర్శించి కొత్త అంశాలు నేర్చుకుంటున్నామని ఆ రాష్ట్ర తహశీల్దార్లు పేర్కొన్నారు. శుక్రవారం మహాత్మాజ్యోతిబా పూలే ప్రజాభవన్ లో నిర్వహించిన 239వ సీఎం ప్రజావాణీ కార్యక్రమాన్ని మధ్య ప్రదేశ్ తహశీల్దార్ల బృందం సందర్శించారు. సీఎం ప్రజావాణీ స్టేట్ నోడల్ అధికారి కె. విద్యాసాగర్ వారికి సీఎం ప్రజావాణీ పనితీరును వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సీఎం ప్రజావాణీ కేంద్ర బిందువుగా ఉందని వారు కితాబిచ్చారు. శుక్రవారం ప్రజావాణీలో మొత్తం 260దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు.

## మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తన యువకునిపై దాడి.. ఆసుపత్రిలో మృతి

### దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు

**హైదరాబాద్ (కార్వాన్), జులై 17, ప్రభాతవార్త:** కుల్సుంపుర పోలీస్‌స్టేషన్ పరిధి జియాగూడ డివిజన్‌లోని సంజయ్‌నగర్‌ని డబుల్‌బెడ్ ఇళ్ల సముదాయంలో తీవ్రవిషాదం చోటుచేసుకుంది. ఓ మైనర్ బాలికతో ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడన్న ఆరోపణలతో స్థానికులు దాడి చేయడంతో ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుల్సుంపుర పోలీస్‌స్టేషన్ పరిధిలోని జియాగూడ డబుల్‌బెడ్ ఇళ్ల సముదాయంలో నివాసముండే అబ్దుల్ అజీజ్ నిలోఫర్ ఆసుపత్రి వద్ద టీ అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. డబుల్‌బెడ్ ఇళ్ల సముదాయం ప్రాంతంలోనే నివసించే 9 యేళ్ల బాలిక పట్ల అతను అనుచితంగా ప్రవర్తించాడు. బాలిక ప్రైవేట్ భాగాలను తాకినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దృశ్యాలు సీసీ కెమె రాల్లో రికార్డ్ కావడంతో అది చూసిన బాధిత బాలిక కుటుంబసభ్యులు, స్థానికులు తీవ్రఆగ్రహానికి గురయ్యారు. ఆవేశంతో అజీజ్‌పై దాడికి పాల్ప డ్డారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. ఈ ఘటనపై కుల్సుంపుర పోలీసులు కేసు నమోదు చేశారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠినచర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

# ఏ క్షణంలో బుల్లెట్లు దూసుకొస్తాయో తెలియదు

### పంజాబ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి

### ఆప్ ప్రభుత్వంపై ప్రధాని మోడీ ధ్వజం



**జలంధర్, జులై 17:** పవిత్ర భూమి పంజాబ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వంలో నేరగాళ్లు బహిరంగంగానే బెదిరింపులకు దిగి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా 20 రాష్ట్రాల్లో అత్యాధునికంగా ఆధునీకరించిన 75 రైల్వేస్టేషన్లను ప్రధాని మోడీ జలంధర్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.5,470 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన మోదీ ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో పంజాబ్‌లో అభివృద్ధి పనులన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయని ఆరోపించారు. పంజాబ్ రాష్ట్ర బడ్జెట్‌లో సింహభాగం కేవలం అప్పులు తీర్చడానికే వినియోగిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని నడుపుతున్న పెద్దలు ఆ నిధులను తమ సొంత పనులకు వాడుకుంటూ ప్రజాధనంతో విలాసాలు అనుభవిస్తున్నారని ఆరోపించారు. పంజాబ్‌లో మార్పును తీసుకురావడం కేవలం బీజేపీ వల్ల సాధ్యమవుతుందని పునరుద్ఘాటించారు. సుసంపన్నమైన పంజాబ్ నిర్మాణానికి కేంద్రం అంకిత భావంతో పని చేస్తుం దని మోడీ భరోసా ఇచ్చారు. పంజాబ్‌లో ఈరోజు ఏం జరుగుతుందో ఎవరికీ తెలియని రహస్యమేమీ కాదు. ఇక్కడ జరుగుతున్న ద్రోహపూరితమైన వాస్తవాలను ప్రకటనల ముసుగులో దాచేందుకు ప్రయత్నిస్తున్నారు. పంజాబ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. ఎప్పుడు, ఎక్కడ గ్యాంగ్ వార్స్ భగ్గుమంటాయో, ఏ దిక్కు నుంచి బుల్లెట్లు దూసుకొస్తాయో ఎవరూ ఊహించలేని పరిస్థితి నెలకొంది. ఇక్కడ వ్యాపారాలు చేయడం కష్టంగా మారింది. చివరికి పోలీసు స్టేషన్లకు కూడా రక్షణ లేదు. వాటిపై పదేపదే దాడులు జరుగుతున్నాయి. అత్యంత విషాదకరమైన విషయం ఏంటంటే పంజాబ్ భవిష్యత్తు నాశనమవుతోంది. డ్రగ్స్ విక్రేతలు స్వేచ్ఛగా తిరుగుతూ, పంజాబ్ యువతను వ్యసనాల ఊబిలోకి నెట్టేస్తున్నారని మోడీ పేర్కొన్నారు.

# సైదాబాద్ సక్సెస్ స్కూల్ ఉదంతంపై ఎన్‌హెచ్‌ఆర్‌సి సీరియస్

### విద్యా శాఖ డైరెక్టర్, సిటీ కొత్వాల్‌కు నోటీసులు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** నగరంలోని సైదాబాద్‌లో గల సక్సెస్ స్కూల్‌లో ఒక మతానికి చెందిన బాలుడిని అన్య మతానికి చెందిన మత పరమైన పాఠ్యాంశం చదవాలని ఒత్తిడి చేసిన ఉదంతంపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్‌ఆర్‌సి) తీవ్రంగా స్పందించింది. గురువారం వెలుగుచూసిన ఈ ఘటనపై బిజెపి నేతలతోపాటు బాలుడి తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత రేగడం తెలిసిందే. చివరకు పాఠశాల యాజమాన్యం దిగివచ్చి సదరు ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుంచి తొలగించి, క్షమాపణ చెప్పడంతో వివాదం సద్దుమణగడం విదితమే. అయితే ఈ ఉదంతంపై కొందరు ఎన్‌హెచ్‌ఆర్‌సిలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి ఈ ఘటనపై విదా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సిటీ కొత్వాల్ సజ్జనార్‌కు నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో దీనిపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించింది.

**సక్సెస్ పాఠశాల యాజమాన్యం, టీచర్‌పై కేసు నమోదు**

కాగా ఈ ఘటనకు సంబంధించి సక్సెస్ స్కూల్ యాజమాన్యంతోపాటు బాలుడిచేత మతపరమైన పాఠ్యాంశం, ప్రార్థన చదవాలని ఒత్తిడి చేసిన టీచర్‌పై శుక్రవారం సైదాబాద్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. ఈ ఉదంతంపై గురువారం ఇరువర్గాల వారు రాజీకీ రాగా శుక్రవారం ఉదయం బాలుడి కుటుంబీకులు దీనిపై చర్యలు తీసుకోవాల్సిందేనని పోలీసులకు ఫిర్యాదు చేశారు. టీచర్ తీసుకున్న నిర్ణయం మత విశ్వాసాలను కించ పరిచేదిగా ఉందని వారు తమ ఫిర్యాదులో తెలిపారు. ఈ ఫిర్యాదు మేరకు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన పోలీసులు అందులో బిఎన్ఎస్ 299 సెక్షన్‌తో పాటు జువనైల్ యాక్ట్‌లోని 75 సెక్షన్‌ను జోడించారు. మరోవైపు ఇదే ఉదంతంపై న్యాయవాది కరుణాసాగర్ సైదాబాద్ పోలీసు స్టేషన్‌లో ఇంకో ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఫిర్యాదులను పోలీసులు స్వీకరించారు. దీనిపై సైదాబాద్ పోలీసులు మాట్లాడుతూ ఈ విషయంలో బాలుడిపై మానసికంగా ఒత్తిడి తెచ్చినట్లు తమకు ఆధారాలు లభించాయని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణచేసి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సామెల్‌కు 15వేల ఓట్లు నా ద్వారా పడ్డాయి

### పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితో మంత్రి ఉత్తమ్ భేటీ

### 20న అధిష్ఠానానికి నివేదిక పంపడానికి సిద్ధం చేసుకొంటున్న జగ్గారెడ్డి

**హైదరాబాద్, జులై 17,ప్రభాతవార్త:** తుంగతుర్తి నియోజకవర్గంలో తన సొంత గ్రామం ఉందనీ, అక్కడ తన ద్వారా 15వేల ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి మన ఎమ్మెల్యే సామెల్‌కు పడ్డాయనీ, ఎవరు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్నా పడుతాయనీ నీటి పారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో శుక్రవారం టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి తుంగతుర్తి వివాదం పరిష్కారం చేసే పరిశీలకుడి హోదాలో సమావేశమైనారు.

తుంగతుర్తి నియోజకవర్గంలోని తొమ్మిది మండల అధ్యక్షుల నియామకాల తీరుపై ఆయన అభిప్రాయం జగ్గారెడ్డి సేకరించారు. ఈ సందర్బంగాఉత్తమ్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో మండల అధ్యక్షుల నియామకం అనేది తన పరిధిలోనికి రాదని జగ్గారెడ్డికి వివరించారు. తన గ్రామంలో ఎన్‌జివోల ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని ఉత్తమ్ తెలిపారు. ఆ నియోజకవర్గంలో మా గ్రామం ఉండటంతో అనేక మంది కార్యకర్తలతో మమేకం అయ్యానని అందరి సమ న్వయంతో పార్టీ పదవులు నియామకం జరిగితే వివాదాలు ఉండవని పిసిసి పరిశీలకుడిగా జగ్గారెడ్డి పార్టీలో సామ రస్యపూరకమై వాతవార్ణం నెలకొనేలా ప్రస్తుత సంకటపరిస్థితికి పరిష్కా రం చేయాలని మంత్రి ఉత్తమ్ కోరారు. తుంగతుర్తి నియోజక వర్గంలో మూడు మండలాల విషయంలో వివాదం తలెత్తిందని ఎఐసిసి ఆదేశాలమేరకు స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్‌తో సమావేశమైనానని అందరినేతల అభిప్రాయం సేకరించి జులై 20న నివేదిక పంపడంతోపాటు సమస్య పరిష్కారం దిశగా కృషిచేస్తానని జగ్గారెడ్డి విశ్వాసం వ్యక్తంచేశారు.




## విద్యుత్ రంగంలో సాంకేతిక సంస్కరణలు

### వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

### విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** విద్యుత్ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగించాలని విద్యుత్ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ సబ్‌స్టేషన్ల లోడ్ ను శాస్త్రీయంగా విశ్లేషిస్తూ అవసరమైన చోట సామర్థ్యాన్ని పెంచాలన్నారు. వినియోగదారులకు వేగవంతమైన సేవలందించేందుకు డిజిటల్ సేవలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 18 సర్కిళ్లు, 46 డివిజన్ల పరిధిలోని 971 సబ్‌స్టేషన్లలో లోడ్ విశ్లేషణ చేపట్టినట్లు చెప్పారు. ఈ విశ్లేషణ ఆధారంగా సమీప సబ్‌స్టేషన్ల మధ్య పిటిఆర్ ల మార్పిడి, లోడ్ల సమతుల్యత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు. అపార్ట్‌మెంట్లు, బహుళ అంతస్తుల భవనాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లకు ఇకపై ఒకే ఆన్‌లైన్ దరఖాస్తు ద్వారా బహుళ విద్యుత్ కనెక్షన్లు పొందే విధానాన్ని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. దీని వలన దరఖాస్తు ప్రక్రియ సరళతరం అవుతుందని, కనెక్షన్లు వేగంగా మంజూరవుతాయని, పారదర్శకంగా ఛార్జీలు నిర్ణయించబడతాయని, మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్ ద్వారా పూర్తవుతుందన్నారు. ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ప్రధాన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఇందులో సోలార్ విద్యుత్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, సబ్‌స్టేషన్ల లోడ్ విశ్లేషణ, ఒకే దరఖాస్తు బహుళ విద్యుత్ కనెక్షన్లు, పెండింగ్ వర్క్ ఆర్డర్ల క్లియరెన్స్‌కు ప్రత్యేక చర్యలు, టీజీఎన్‌పీడీసీఎల్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవల గురించి వివరించారు. విద్యుత్ డిమాండ్ అధికంగా ఉండే సాయంత్రం వేళల్లో తక్కువ ఖర్చుతో విద్యుత్ సరఫరా అందించేందుకు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ అమలుకు సంబంధించిన మూడు ప్రత్యామ్నాయాలను క్షుణంగా వివరించారు. పైలట్ ప్రాజెక్టుగా 18 ఎంపిక చేసిన సబ్‌స్టేషన్లలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసి, ప్రతిపాదనలను సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఉద్యోగుల స్వచ్ఛంద విరాళాలతో కొనసాగుతున్న ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించిన ఛారిటబుల్ ట్రస్ట్‌ద్వారా 27 స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రతి నెల సుమారు రూ.20 వేల చొప్పున, మొత్తం రూ.5.4 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ సహాయం ద్వారా అనాథ పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు, మహిళా సంక్షేమ సంస్థలు, పేద విద్యార్థులకు సేవలందిస్తున్న సంస్థలకు నిరంతర సహకారం అందుతోందన్నారు.

## ప్రేమను నిరాకరించిందని బస్టాండ్‌లోనే యువతి దారుణహత్య

**బెంగళూరు, జులై 17:** తన ప్రేమను నిరాకరించిందని ఉన్మాదిగా మారిన యువకుడు.. రద్దీగా ఉండే బస్టాండ్‌లో యువతిని దారుణంగా హత్య చేశాడు. బాధితురాలు లావణ్యకు నిందితుడు చేతన్ వరసకు బంధువు అవుతాడని సమాచారం. అతను కొంతకాలంగా లావణ్యను ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతుండగా, ఆమె అతని ప్రేమను నిరాకరించింది. దాంతో పగ పెంచుకున్న చేతన్, బంట్వాల్‌లోని రద్దీగా ఉండే కేఎస్ఆర్‌టీసీ బస్ స్టాండ్‌లో ప్రయాణికులు అందరూ చూస్తుండగానే లావణ్యపై దాడి చేసి ప్రాణాలు తీశాడు. బహిరంగ ప్రదేశంలో జరిగిన ఈ క్రూరమైన హత్య సంఘటన స్థానిక ప్రజలను షాక్‌కు గురి చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి విచారణ ప్రారంభించారు. హత్యకు గల ఖచ్చితమైన కారణాల గురించి వివరాలను సేకరిస్తున్నారు. హత్య చేసిన వెంటనే దుండగుడు పారిపోయాడు. అతని కోసం అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడు చేతన్‌ను త్వరగా గుర్తించి కఠినమైన శిక్షపడేలా చేస్తామన్నారు అధికారులు. బంట్వాల్ ప్రాంతంలో రద్దీగా ఉండే బస్టాండ్‌లో ఈ ఘటన చోటు చేసుకోవడంతో చర్చనీయాంశంగా మారింది.

# ఔటర్‌పై ఘోరప్రమాదం.. ఇద్దరు దుర్మరణం

### నిద్ర కోసం వాహనం నిలపడంతో ఢీకొన్న మరో వాహనం

### కొన్ని గొర్రెలు సైతం మృత్యువాత


రషీద్ (ఫైల్)


రాములు (ఫైల్)

**కీసర, జులై 17, ప్రభాతవార్త:** కీసర ఔటర్ రింగు రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దీనిలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఓఆర్ఆర్‌పై నిలిపి ఉన్న బొలోరో వాహనాన్ని వెనకాల నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. శుక్రవారం తెల్లవారు జామున 3గంటల సమయంలో మేడ్చల్ జిల్లా కీసర దాయర గ్రామం వద్ద ఓఆర్ఆర్‌పై ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. ఓఆర్ఆర్‌పై పక్కన నిలిపి ఉన్న బొలోరో వాహనాన్ని గుర్తు తెలియని వాహనం వెనకనుంచి వచ్చి ఢీకొన్నట్లు పోలీసులు తెలిపారు. కీసర పోలీస్ ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం మెదక్ జిల్లా పాపన్నపేట్‌కు చెందిన కటిక రషీద్ (40), ఆ గ్రామానికి చెందిన డ్రైవర్ రాములు(60), వారితో పాటు గౌస్‌ను వెంట పెట్టుకుని బొలోరో వాహనంలో గొర్రెల లోడుతో నగరంలోని చెంగిచెర్లకు వెళుతున్నట్లు తెలిపారు. అయితే శుక్రవారం తెల్లవారు జాము 3గంటల సమయంలో నిద్ర రావటంతో కీసర ఓఆర్ఆర్‌పై రాంపల్లి దాయర వద్ద తమ వాహనాన్ని ఎడమవైపున నిలిపి నిద్రిస్తున్నట్లు తెలిపారు. గుర్తు తెలియని వాహనం వెనకాల నుంచి వచ్చి నిలిపి ఉన్న బొలోరో వాహనాన్ని ఢీకొట్టటం జరిగిందని, ఆ వాహనం ఆగకుండానే వెళ్లిపోయినట్లు తెలిపారు. వాహనంలో నిద్రిస్తున్న రషీద్, రాములుకు తీవ్ర గాయాలై ఆ ఇద్దరు కూడ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. వీరితో పాటు వాహనంలో ఉన్న గౌస్‌కు కాలు విరిగినట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం ఆయనను హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న కీసర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన గౌస్‌ను చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించగా, ఆ ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ పోస్టుమార్టంకు తరలించినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో కొన్ని గొర్రెలు కూడ మృతిచెందినట్లు పేర్కొన్నారు. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సాంకేతికతను మరింతగా వాడాలి

### ఆర్‌టిఓలకు పోలీసు అకాడమి డైరెక్టర్ అభిలాష్ బిస్త్ దిశానిర్దేశం

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సాంకేతికతను మరింతగా వాడాలని తెలంగాణ పోలీసు అకాడమి డైరెక్టర్ అభిలాష్‌బిస్త్ అన్నారు. ఇదే సమయంలో రోడ్డు భద్రత విషయంలో ప్రజలకు మరింత అవగాహన కలిగించి, ఇందులో వారిని భాగస్వాములను చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర రవాణా శాఖకు చెందిన ఆర్‌టిఓలకు రెండు నెలలపాటు జరిగిన అంతర్గత శిక్షణ ముగింపు కార్యక్రమం శుక్రవారం అకాడమిలో జరిగింది. ఈ కార్యక్రమానికి అభిలాష్ బిస్త్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యూనిఫాం సర్వీసులో ప్రతి నిర్ణయం ప్రజల ప్రాణాలకు, భద్రతకు సంబంధించినదని అన్నారు. అందుకే లా, ప్రొసీజర్, మోటార్ వెహికల్స్ యాక్ట్‌పై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని ఆర్‌టిఓలకు ఆమె సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో పోలీస్ శాఖతోపాటు రవాణా శాఖ బాధ్యత కూడా అత్యంత కీలకమన్నారు. సమర్థవంతమైన తనిఖీలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ, డ్రైవింగ్ లైసెన్సుల మంజూరులో నాణ్యతను పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని అభిలాష్ బిస్త్ పేర్కొన్నారు. ఈ విషయాలపై ఆర్‌టిఓలు కచ్చితంగా దృష్టి సారించాలని ఆమె కోరారు. ఇందులో సాంకేతికతను వాడాలని ఆమె తెలిపారు. అకాడమీలో పొందిన శిక్షణ భవిష్యత్తులో ప్రజలకు మరింత బాధ్యతాయుతమైన, సమర్థవంతమైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. రవాణా శాఖ అదనపు కమిషనర్ సి.రమేష్ మాట్లాడుతూ అకాడమీలో 92 మంది ఏఎంవీఐలు, అనంతరం 15 మంది రెండో బ్యాచ్ ఏఎంవీఐలకు అకాడమిలో అందించిన శిక్షణ క్షేత్రస్థాయిలో ఎంతో ఉప యోగపడిందని, పోలీస్ శాఖతో సమన్వయంగా సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు దోహదపడిందని తెలిపారు.

## సత్వర న్యాయం కోసం లోకాయుక్తకు ఫిర్యాదు చేయవచ్చు: జస్టిస్ ఆర్.రాజశేఖర్‌రెడ్డి



**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 17, ప్రభాతవార్త:** పోలీసులు, అధికారులు పట్టించుకొని కేసులను సత్వర న్యాయం కోసం లోకాయుక్తకు ఫిర్యాదు చేయవచ్చునని రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ ఆర్.రాజ శేఖర్‌రెడ్డి చెప్పారు. ప్రజల వద్దకు లోకాయుక్త వెళుతుందని, లోకాయుక్తపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి త్వరలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో క్యాంప్‌లను నిర్వహిస్తున్నామని, ఆ క్యాంప్‌లలో ఏవరైన కేసులు నమోదు చేస్తే అక్కడిక్కడే పరిష్కారం చేస్తామని, ఇందుకు న్యాయవాదులే కేసులను వాధించాల్సిన అవసరం లేదని కక్షదారులు స్వయంగా కేసులను వాదించుకోవచ్చునని ఆయన సూచించారు. శుక్రవారం సాయంత్రం లోకాయుక్తతో జర్నలిస్టుల ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ప్రస్తుతం లోకాయుక్తలో 3 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రతి రోజు 6 కేసులను పరిష్కారిస్తున్నామని, 10 కేసులు నమోదు అవుతున్నాయని వివరించారు. రెవిన్యూ, మున్సిపల్, పోలీసులకు సంబంధించిన కేసులు వస్తున్నాయన్నారు. కొన్ని కేసులను సుమోటగా స్వీకరిస్తున్నామన్నారు.

## 20 నుంచి దోస్త్ స్పెషల్ ఫేజ్ అడ్మిషన్స్

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)-2026లో భాగంగా ఈ నెల 20 నుంచి స్పెషల్ ఫేజ్ అడ్మిషన్స్ షెడ్యూల్‌ను కొనసాగించనున్నారు. ఈ నెల 20 నుంచి 26 వరకు రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు దోస్త్-2026 కన్వీనర్, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ ఫేజ్‌లో ఈ నెల 20 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఈ నెల 27న స్పెషల్ కేటగిరీ విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఈ నెల 30న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 30 నుంచి ఆగస్టు 1 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. సెల్ఫ్ రిపోర్ట్ చేసిన విద్యార్థులు ఈ నెల 31 నుంచి ఆగస్టు 1 వరకు ఆయా కాలేజీల్లో చేరాలని దోస్త్ కన్వీనర్ ప్రకటనలో తెలిపారు.

## ఇద్దరు పిల్లలతోపాటు తల్లి ఆత్మహత్య

**వెల్దండ, జులై 17, ప్రభాతవార్త:** కనీ పెంచుకున్న అభంశుభం తెలియని ఇద్దరు పిల్లలను సంపులో పడేసి తాను మృతి చెందిన సంఘటన మండలంలోని పోతేపల్లి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఎనుముల మహేష్, శిరీష భార్య భర్తలు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యా భర్తల మధ్య గొడవలతో మనస్తాపానికి గురై శిరీష తన ఇద్దరు పిల్లలను తన ఇంటిలో ఉన్న నీటి సంపులో పడేసి తాను సంపులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఎనుముల శిరీష (25) కు కూతురు (2), కుమారుడు (3) నెలలు ఉన్నారు. పిల్లలిద్దరిని సంపులో పడేసి తాను అందులో పడి మృతి చెందినట్లు తెలిపారు. చుట్టుపక్కల వారు గమనించి చూసేసరికి అప్పటికే వారు మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్ఐ యుగేందర్ రెడ్డి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. మృతదేహాలను కల్వకుర్తి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఆసిఫాబాద్‌లో వృద్ధుడి దారుణహత్య

### గొడ్డలితో దాడిచేసి పరారైన గుర్తుతెలియని వ్యక్తి


మసాడే సోమయ్య (ఫైల్)

**రెబ్బెన, జులై 17, ప్రభాతవార్త :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్ సమీపంలో శుక్రవారం ఉదయం వృద్ధుడు దారుణ హత్యకు గురయ్యాడు. పర్స నంబాల గ్రామానికి చెందిన మసాడే సోమయ్య(65) అనే వృద్ధుడిని గుర్తుతెలియని వ్యక్తి గొడ్డలితో దాడిచేసి హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడి భార్య కరుణాబాయి ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమయ్యకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు లక్ష్మి, సుజాత, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె లక్ష్మి హైదరాబాద్‌లో కూలీ పనులు చేస్తూ జీవిస్తోంది. గురువారం ఆమె నంబాల గ్రామంలో నివసిస్తున్న తన సోదరి సుజాత ఇంటికి రావడంతో, పర్స నంబాల గ్రామం నుంచి సోమయ్య, ఆయన భార్య అక్కడికి వెళ్లి కుటుంబ సభ్యులతో గడిపారు. శుక్రవారం ఉదయం లక్ష్మిని తిరిగి హైదరాబాద్‌కు పంపేందుకు సోమయ్య, ఆయన భార్య, ఇద్దరు కుమార్తెలు కలిసి ఆసిఫాబాద్ రోడ్డు రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ సమయంలో తాను చాయ్ తాగి వస్తానని చెప్పి సోమయ్య రెబ్బెన బస్టాండ్ వైపు వెళ్లాడు. తిరిగి స్టేషన్‌కు వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి గొడ్డలితో మెడపై బలంగా దాడి చేయడంతో సోమయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న ఆసిఫాబాద్ డీఎస్పీ అశోక్, రెబ్బెన సీఐ సంజయ్, ఎస్ఐ వెంకటకృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రత్యక్ష సాక్షుల నుంచి వివరాలు సేకరించారు. నిందితుడి ఆచూకీ కోసం రైల్వే స్టేషన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తున్నారు. క్లూస్ బృందం, శునక దళం కూడా సంఘటన స్థలంలో ఆధారాలు సేకరించాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య కరుణాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# రాష్ట్ర ఆలయాల్లో వరుణయాగం నిర్వహిస్తాం

## భక్తులకు ఉద్యోగులు నాణ్యమైన సేవలందించాలి: మంత్రి కొండా సురేఖ

### 191మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేత



ఎంపికైన వారికి ఉద్యోగ నియామకపత్రాలను అందజేస్తున్న మంత్రి కొండా సురేఖ, వేదికపై శైలజా రామయ్యర్, హనుమంతరావు, గోవిందహరి, విజయ రాఘవాచార్యులు తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 17, ప్రభాతవార్త :** దేవాలయ ఉద్యో గమంటే ఉపాధి.. ఉద్యోగంగా భావించకూడదని, భగవంతుని సేవచేసే అరుదైన అవకాశం, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించే గురుతర బాధ్యతగా భక్తసేవే భగవత్సేవగా భక్తులకు నాణ్యమైన సేవలం దిం చడమే లక్ష్యంగా తమ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వర్తించి భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉద్యోగులకు సూచించారు. ఏడు దశాబ్దాల సమైక్య ఆంధ్రప్రదేశ్, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో దేవాదాయ శాఖలో రాష్ట్రవ్యాప్తంగా 47 ఆలయాలకు ఎంపికైన పురోహితులు; పరిచారకులు; వేదపండితులు; పురోహితులు; అసి స్టెంట్ కుక్‌లు; డోలు, సన్నాయి, మృ దంగం, శృతి, తాళం తదితర విభా గాల్లో ఉద్యోగాల నియామకాలు జరిపినట్లు, దేవాదాయ శాఖ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నిర్వహించిన 191 మంది మతపరమైన ఉద్యోగుల నియామక ఉత్తర్వుల అందజేత కార్యక్రమంలో కొండా సురేఖ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉద్యోగాలు పొందిన పలువురికి నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో అదృష్టం చేసుకుంటే తప్ప దేవునిసేవలో తరించే భాగ్యం దక్కదని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న గ్రేడ్ 1, గ్రేడ్ 2 ఈవోల ప్రమోషన్లను చేపట్టామని, త్వరలో గ్రేడ్ 3 ఈవోల ప్రమోషన్లను చేపడతామని మంత్రి సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ప్రజాప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి, భక్తులకు నాణ్యమైన సేవలు అందించడానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అర్చకుల దేవతారాధన, వేదపండితుల వేద పారాయణం, పరిచారకుల నిత్య కైంకర్యసేవలు, ఆధ్యాత్మికశోభను పెంచుతాయన్నారు.

దేవాలయాలకు ప్రత్యేక సందర్భాల్లో ఆధ్యాత్మిక, ధార్మిక, పురాణ ప్రవచనాలు చెప్పేవిధంగా త్వరలో ఉత్తర్వు లిస్తామన్నారు. అన్ని విభాగాల ఉద్యోగస్తులకు పనితీరునుబట్టి అవా ర్డులు ఇస్తామని తెలిపారు. నిరంతరం దేవునిసేవలో తరించే ఉద్యోగులకు సంక్షేమ నిధి ట్రస్ట్ ద్వారా ప్రయోజనాలు భారీగాపెంచి అందిస్తున్నట్లు మంత్రి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో వరుణయాగం నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. ఈ యాగాల ద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయా దేవాలయాల్లో పూజలు చేయాలని కొండా సురేఖ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఇప్పటికే సరస్వతి నది ఆది అంత్య పుష్కరాలను వైభవోపేతంగా నిర్వహించిందని, రాబోయే గోదావరి, కృష్ణ నదీ పుష్కరాలను అదేస్థాయిలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హనుమంతరావు, ధార్మిక సలహాదారు గోవిందహరి, సిట డైరెక్టర్ విజయరాఘవాచార్యులు, ఆర్జెసి రామ కృష్ణారావు, డిసి కృష్ణప్రసాద్, ఎడిసిలు శ్రీనివాస్, జ్యోతి, ఎసి రామాల సునీత, అర్చక ఉద్యోగజాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు బసవరాజు శ్రీనివాస్, డా. ఆర్.శ్రీరామ ఘనాపాటి, సముద్రాల వేణుగోపాలాచారి, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖను దేవాదాయ ఉద్యోగులు గజమాల, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ ఎన్ని ఉద్యోగాలిచ్చారో కెటిఆర్ చెప్పాలి

### ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, జులై 17, ప్రభావార్త:** బిఆర్ఎస్ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో కెసిఆర్ ఫామ్‌హౌజ్ నుంచి బయటకు వచ్చి చెప్పాలనీ ఆర్ అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎఐసిసి తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. రాష్ట్ర రాజకీయాలు చర్చకు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఆయన బిఆర్ ఎస్ తీరుపై విమర్శలు చేస్తూ రాష్ట్రంలో ప్రతిపక్ష నేత లేరని, ఆయన సభలు పెడితే మాట్లాడ తానని కోమటిరెడ్డి తెలిపారు. కెసిఆర్ ఫామ్‌హౌస్ నుండి బయటకు వచ్చి మాట్లాడాలని అన్నారు. నేను ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, మంత్రి పదవిని తెలంగాణ కోసం రాజీనామాచేసి త్యజించానని తనలాంటి వారు కెసిఆర్ వంటి వ్యక్తులు మాట్లాడితే మాట్లాడుతానని అన్నారు. కెటిఆర్, హరీశ్ ఏం మాట్లాడినా స్పందించను, మాట్లాడనని కోమటిరెడ్డి చెప్పారు.



# ఖమ్మం జిల్లా సహకార బ్యాంకుకు ఉత్తమ బ్యాంక్ అవార్డు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ)కు అవార్డు దక్కింది. ముఖ్యంగా గ్రామీణ రుణాల పంపిణీ, సహకార పరిపాలన, ఆర్థిక సమ్మిళితం వంటి రంగాల్లో కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు ఉత్తమ బ్యాంక్‌గా ఎంపిక చేశారు. హైదరాబాద్‌లోని నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన 45వ నాబార్డ్ వ్యవస్థాపక దినోత్సవాల సందర్భంగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రదానం చేశారు. నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ బి. ఉదయ భాస్కర్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దానకిషోర్‌తో కలిసి ఈ అవార్డును ప్రదానం చేశారు. సహకార బ్యాంకింగ్ రంగాన్ని బలోపేతం చేయడంలో, గ్రామీణ వర్గాలకు సంస్థాగత రుణ లభ్యతను విస్తరించడంలో, పటిష్టమైన సహకార పాలనను ప్రోత్సహించడంలో, జిల్లా వ్యాప్తంగా ఆర్థిక సమ్మిళిత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో బ్యాంకు చేసిన నిరంతర కృషికి ఈ గుర్తింపు లభించింది. సమర్థవంతమైన, రైతు కేంద్రీకృత బ్యాంకింగ్ సేవలను అందించడంలో తమ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పిఏసిఎస్)తో పాటు, భాగస్వాములందరి సమిష్టి కృషి, నిబద్ధతకు ఈ పురస్కారం నిదర్శనమని ఖమ్మం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పేర్కొంది. సహకార రుణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, సమ్మిళిత గ్రామీణాభివృద్ధి, సుస్థిర వ్యవసాయ వృద్ధి దిశగా తన ప్రయత్నాలను కొనసాగించడానికి బ్యాంకు తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

# రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేయాలి

### నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తప్పవు : మంత్రి పొన్నం



**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రవాణా శాఖ ఎన్‌ఫోర్స్ మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత కట్టుదిట్టం చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తప్పవవని మంత్రి హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరింత విస్తృతంగా చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ కమిషనర్ కార్యాలయంలో అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఓవర్‌లోడింగ్ చేస్తున్న వాహనాలు, త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు, ఫిట్‌నెస్ లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనాలను అవసరమైతే సీజ్ చేయాలని ఆదేశించారు. చెక్‌పోస్టులు రద్దు చేసిన సమయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేసిన మంత్రి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందిని మరింత సమర్థవంతంగా వినియోగించి తనిఖీలను పెంచాలని సూచించారు. జూన్ 8 నుండి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేసిన మొబైల్ స్క్వాడ్‌ల పని తీరును మంత్రి సమీక్షించారు. త్రైమాసిక పన్నులు చెల్లించని వాహన యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను సీజ్ చేయాలని పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్లీపర్ బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించవద్దని, ఉల్లంఘనలు గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో రవాణా శాఖ స్పెషల్ సిఎస్ వికాస్‌రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, అడిషనల్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్, జెటిసిలు చంద్రశేఖర్ గౌడ్, శివ లింగయ్య, డిటిసిలు రవీందర్ కుమార్, వెంకటరమణ, సురేష్‌రెడ్డి, ప్రమీల, వాణి, సదానందం, ఆఫ్రిన్, ఓఎస్‌డి సైదులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో పసుపు ధర

### క్వింటాకు రూ.21,244 పలికిన రేటు

### ఐదేళ్ల తర్వాత మళ్లీ అత్యధిక రేటు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పసుపు ధరలు రికార్డు స్థాయిలో పలుకుతున్నాయి. పసుపు గరిష్ఠ ధర రికార్డు స్థాయిలో క్వింటాకు రూ.21,244గా నమోదైంది. రాష్ట్రంలోని వివిధ మార్కెట్లలో పసుపును గరిష్ట స్థాయిలో వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈ మార్కెట్‌లో 2009, 2021లో పసుపు ధర రూ.16వేల మార్కు దాటగా, తాజాగా మళ్లీ ఆ స్థాయితో ధర రావడం విశేషం.

మార్కెట్‌కు 21 మంది రైతులు 232 బస్తాల్లో కాడీ రకం పసుపు తీసుకురాగా, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈనామ్) విధానంలోని ఈవేలంలో క్వింటాకు గరిష్ఠంగా రూ.16,159, కనిష్ఠంగా రూ.10,300 చొప్పున ధర పలికింది. సగటున రూ.14,312, గోళ రకం పసుపు క్వింటాకు గరిష్ఠంగా రూ.15,500, కనిష్ఠంగా రూ.11,011, సగటున రూ.13,350 ధరలతో వ్యాపారులు ఖరీదు చేశారు. మూడు వారాలుగా పసుపు ధర ఈ మార్కెట్‌లో పెరుగుతూ వస్తోంది. గత నెల 16న పసుపు సగటుధర క్వింటాకు రూ.11,059 ఉండగా తాజాగా క్వింటాకు సగటు ధర రూ.14,500పైనే వస్తోంది.

నెల్లికుదురుకు చెందిన రైతు కోల అనిల్ సింగిల్ పాలిష్ చేసి తీసుకువచ్చిన పసుపునకు రూ.16,159 ధర రావడం విశేషం. అయితే పాలిష్ చేయని పసుపునకు గరిష్ఠంగా రూ.15,889 ధర నమోదైంది. రాష్ట్రంలో రెండు నెలల క్రితం పసుపు సీజన్ ఆరంభంలో క్వింటాకు రూ.13,500 నుంచి రూ.13,700 వరకు ఉన్నాయి. గల్ఫ్ దేశాలకు 80 శాతం పసుపు ఈ ప్రాంతం నుంచే పరోక్షంగా ఎగుమతి అవుతుంటుంది. ఇరాన్, అమెరికా యు ద్ధం ఆరంభం కాగానే క్రమంగా మార్కెట్‌లో పుసుపు ధరలు పడిపోయాయి. క్వింటాకు రూ.11,000 నుంచి రూ.11,500 మధ్యలో ఖరీదులు సాగాయి. ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితుల అంచనాలతో గత 15 రోజులుగా పసుపు ధర క్రమంగా పెరుగుతోంది.

ఈ నేపథ్యంలో రెండు వారాల కిందట రూ.12,500 నుంచి రూ.13వేలు ఉన్న సగటు ధర తాజాగా బుధవారం సగటు ధర రూ. 14,500లకు పైగా రావడం విశేషం. పసుపు ధర గరిష్ఠంగా క్వింటాకు రూ.16వేలు దాటడం మాత్రం 2009 సంవత్సరం తర్వాత 2021లో రాగా మళ్లీ తాజాగా అదే ధర రావడం గమనార్హం.

# నూతన ఇహెచ్‌ఎస్‌పై ఉద్యోగ సంఘాల హర్షం

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల వైద్య చికిత్సల కోసం ప్రభుత్వం కొత్తగా ప్రారంభించిన ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌పై ఉద్యోగ సంఘాలు, జేఏసీలు హర్షం వ్యక్తం చేశాయి. తెలంగాణ ఉద్యోగుల ఎంప్లాయీస్ జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. టిజిఈజేఏసీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, హర్షం వ్యక్తం చేశారు. సుమారు దశాబ్దకాలానికి పైగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఆరోగ్య బీమా పథకం ఎట్టకేలకు అమలు కావడం, ఉద్యో గుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ సంఘాల ప్రతినిధులను ట్రస్ట్ బోర్డులో సభ్యులుగా ఉంచడం పట్ల ఉద్యోగ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. తమ సమస్యల పట్ల ఇంత సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం(టిజివో) రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. శ్యామ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రారంభంలో 360 ఆసుపత్రులు, ఇందులో ప్రముఖ కార్పొరేట్ ఆసు పత్రులు కూడా చికిత్స చేయడానికి ఒప్పందాలు కుదుర్చుకున్నాయని, భవిష్యత్‌లో మరిన్ని ఆసు పత్రులు అందుబాటులోకి రానున్నాయని వారు పేర్కొన్నారు. ప్రభు త్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు ఆరోగ్య భద్రత కల్పించడం హర్షణీ యమని ఉద్యోగుల జేఏసీ చైర్మన్, ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ మెంబర్ వి.లచ్చిరెడ్డి అన్నారు. నగదు రహిత వైద్య సేవలు చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల తరుపున సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుంచే కొత్త హెల్త్‌కార్డులతో క్యాష్‌లెస్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చా యన్నారు. హెల్త్ పోర్టల్ ద్వారా కొత్త కార్డులను వినియోగించు కోవచ్చునన్నారు. దశలవారీగా మొత్తం 886 అనుబంధ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందొచ్చునన్నారు. అలాగే అదనంగా 24 వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేస్తారన్నారు. కార్యక్రమంలో ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ పి.రాజ్ కుమార్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రమణ్ రెడ్డి, కోఆర్డినేటర్ ఎం. నారాయణ రెడ్డి, జాయింట్ సెక్రటరీ సతీష్ పాల్గొన్నారు.

# రెండో రోజుకు ప్రభుత్వ అద్దె వాహనాల సమ్మె

### 10 నుండి యాప్ ఆధారిత డ్రైవర్ల ఫోరం కూడా..

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** ప్రభుత్వ శాఖల కోసం అద్దెకు తీసుకున్న వాహనాలకు సంబంధించిన బకాయిలను చెల్లించాలని సంబంధిత యజమానులు, డ్రైవర్లు చేపట్టిన నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది. తెలంగాణలోని 33 జిల్లాల వ్యాప్తంగా శుక్రవారం ఈ సమ్మె శాంతియుతంగా కొనసాగుతోంది. నెలవారీ అద్దెను రూ.34,000 నుంచి రూ.55,000కు పెంచాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన వేలాది మంది డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. తక్కువ అద్దె ఛార్జీలు, చెల్లింపులలో జాప్యం కారణంగా వేలాది మంది యజమాని కమ్ డ్రైవర్లు, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ ఫోర్‌వీలర్ డ్రైవర్స్ అసోసియేషన్ పేర్కొంది. సానుకూల సంభాషణ, తక్షణ చర్యల ద్వారా ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సంఘం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని కోరింది. రవాణా శాఖ మంత్రి, ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ, రవాణా శాఖ మరియు ఇతర ఉన్నతాధికారులకు పలు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేదని అది పేర్కొంది. ఇదిలా ఉండగా, ప్రభుత్వం మరియు ప్లాట్‌ఫామ్ కంపెనీలు తమ న్యాయమైన డిమాండ్లను పట్టించుకోవడం కొనసాగిస్తే, తమ ఆందోళనను తీవ్రతరం చేయడం తప్ప కార్మికులకు మరో మార్గం ఉండదని తెలంగాణ యాప్ ఆధారిత డ్రైవర్ల ఫోరం కూడా హెచ్చరించింది. తమ డిమాండ్లు నెరవేరకపోతే ఆగస్టు 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని స్పష్టం చేసింది. ఈ ఫోరం సమ్మెలో క్యాబ్ డ్రైవర్లు, ఆటోరిక్షా డ్రైవర్లు, సరుకు రవాణా డ్రైవర్లు, డెలివరీ కార్మికులు పాల్గొననున్నారు. ఓలా, ఉబెర్, రాపిడో, స్విగ్గీ, జొమాటో, జెప్టో, బ్లింకిట్, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్ కంపెనీల ఉద్యోగుల ప్రతినిధులు కూడా పాల్గొనే అవకాశం ఉందని ఫోరం నేతలు వెల్లడించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య. చిత్రంలో మేడి పాపయ్య మాదిగ, సతీష్‌మాదిగ, వెంకటేశ్వర్లు, కట్టా శ్రీనివాస్ తదితరులు

# మాలలకు న్యాయం చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమం: జి.చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 17, ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణలోని గ్రూప్–3లో మాల కులానికి రావాల్సిన 5 శాతం వాటాకు మాల మహానాడు చేస్తున్న పోరాటానికి తాము సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని, ప్రభుత్వం వీరి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మాల మహానాడు జాతీయ అధ్య క్షుడు జి.చెన్నయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి సతీష్‌మాదిగ, పలువురు బిసి నాయకులు మాట్లాడుతూ మాల, మాల ఉపకులాలకు రోస్టర్ పాయింట్లు 20 లోపు కేటాయించి న్యాయం చేయాలని కోరారు. 19 శాతం ఉన్న ఎస్సీలకు రిజర్వేషన్‌ల శాతాన్ని 20 శాతంకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. రోస్టర్ పాయింట్లను సవరిస్తే మాలలకు న్యా యం జరిగే అవకాశం ఉందని, లేకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్య క్రమాలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోస్టర్ పాయింట్ల సవరణకై ఆగస్టు 11న మాలల అమరవీరుల దినోత్సవాన్ని పురస్క రించుకుని ఉద్యమం చేపడతామన్నారు. ఈ సమావేశంలో బిసి నాయకులు కె.సాయి కృష్ణ, మాల మహానాడు నాయకులు రంజీత్‌కుమార్, కట్టా శ్రీనివాస్, బైండ్ల శ్రీనివాస్, నరళ, జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిఫా ఫుట్‌బాల్ ముగింపు వేడుకల జోష్

### గ్రేటర్ పరిధిలో 18, 19వ తేదీల్లో

### తెల్లవారే వరకు మద్యం దుకాణాలు, బార్లకు అనుమతి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** ప్రపంచ కప్ ఫుట్‌బాల్ (ఫిఫా) ఫైనల్ మ్యాచ్, అంతకు ముం దు మూడవ స్థానం కోసం జరిగే మరో మ్యాచ్‌ను పురస్కరించుకుని గ్రేటర్ పరిధిలో ఈ నెల 18, 19వ తేదీల్లో మద్యం దుకాణాలు, కొన్ని రకాల బార్లకు అదనంగా కొన్ని గంటల పాటు తెరిచి వుంచేం దుకు అబ్కారీ శాఖ అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు అబ్కారీ శాఖ కమిషనర్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. జులై 18, 19వ తేదీల్లో తెల్లవారుజామున నాలుగున్నర గటల వరకు మద్యం విక్ర యాలు జరుపుకోవచ్చు. దీంతో పాటు 19వ తేదీ అర్ధరాత్రి సమయంలో జరిగే ఫైనల్ మ్యాచ్ సంద ర్భంగా తెల్లవారుజామున మూడు గంటల వరకు బార్లను తెరిచి వుంచేందుకు అనుమతించారు. ఈ ప్రత్యేక వెసులుబాటు హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పరిధిలో లైసెన్స్ పొందిన 2బి బార్లు, సి1 క్లబ్బులు, టిడి 1, టిడి 2 (టూరిజం బార్లు), మైక్రో బ్రూవరీలకు మాత్రమే వర్తిస్తాయి. మ్యాచ్‌లను హోటళ్లు, పబ్‌లలో నేరుగా వీక్షించేందుకు వీలుగా బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ చేసిన వినతి మేరకు సర్కారు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే నిర్ణీత సమయాలు దాటిన తరువాత మద్యం విక్రయాలు జరపరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించరాదని, ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించరాదని మద్యం దుకాణాల యజమానులు, బార్ల యజమానులను పోలీసు, అబ్కారీ శాఖ అధికారులు ఆదేశించారు.

# అగ్రి వర్సిటీపై బురద చల్లవద్దు

### కేంద్రం నుంచి రూ. 500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీకి కృషి చేస్తున్నాం: వర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఉపకులపతి అల్దాస్ జానయ్య

**హైదరాబాద్ (అత్తాపూర్) జులై 17, ప్రభాతవార్త** :విశ్వవిద్యాలయం బోధన సిబ్బంది ఏడవ వేతన సంఘ బకాయిల విషయంలో కొన్ని పత్రికలలో పూర్తి అవాస్తవాలతో కూడిన కథనాలు రావడం చాలా దురదృష్టకరమని అగ్రివర్సిటీపై అనవసవరంగా బురద జల్లవదద్దని వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య మండిపడ్డారు. శుక్రవారం సైఫా బాద్‌లోని కమ్యూనిటీ కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యా లయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడారు. విశ్వవిద్యాలయం బోధన సిబ్బంది ఏడవ వేతన సంఘ బకాయిల విష యంలో కొన్ని పత్రిక లలో పూర్తి అవాస్తవాలతో కూడిన కథనాలు రావడం చాలా దురదృష్టకరమని అన్నారు. 2016 నుంచి 2019 మధ్య కాలానికి సంబందించిన సుమారు 42 నెలలు బకాయిలు అంశాన్ని గత ప్రభుత్వం, యూనివర్సిటీ యాజమాన్యం పట్టించు కోలేదని జానయ్య అన్నారు. తాను వచ్చాక ఈ అంశం పై ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఐకార్ కొత్త డీజీ ఎం.ఎల్. జాట్ తో చర్చించానన్నారు.

వాస్తవానికి ఈ బకాయిలు చెల్లింపు సాధ్యం కాదని 2024 మార్చి లో ఐకార్ స్పష్టంగా తెలియచేస్తూ విశ్వవిద్యా లయానికి లేఖ రాసిందన్నారు. తెలంగాణ లోని ఏ విశ్వవిద్యాలయానికి ఏడవ వేతన సవరణ బకాయిలు రాలేదన్నారు. అయినా తాను ఎంపీ లు మల్లు రవి, కొండా విశ్వేశ్వర రెడ్డి, ఈటల రాజేందర్ తదితరుల సాయంతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి రూ. 30 కోట్ల బకాయిలని విడుదల చేయించగలిగానని జానయ్య వివరించారు. ఎంపీలు చాలా నిస్వా ర్థంగా తమకి సహకరించారని తెలిపారు. రిటైర్ అధ్యాపకులకి మొదట సుమారు పది కోట్ల రూపాయల బకాయిలు చెల్లించామన్నారు. అదే విధంగా అర్హత కల అధ్యాపకులందరికీ బకాయిలు చెల్లించామన్నారు. అయినా కొంతమంది రిటైర్ అధికారులు కావాలని బురద జల్లే ప్రయత్నం చేయడం చాలా దురదృష్టం అన్నారు. 14 యేళ్లుగా విశ్వవిద్యాలయానికి రెగ్యులర్ అధికా రులు లేరని.. తాను బాధ్యతలు తీసుకున్న వెంటనే 8 మంది ఉన్నతాధికారులని నియమిం చానన్నారు. అలాగే అనేక సంస్కరణలు తీసుకొని రావడం వల్ల విశ్వవిద్యాలయం ర్యాంక్ 37 వ స్థానం నుంచి 19 వ ర్యాంక్ కి మెరుగు పడింద న్నారు. అదే విధంగా యూనివర్సిటీ కి 500 కోట్ల ప్రత్యేక గ్రాంట్ మంజూరు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని, అందుకు ఎంపీలు కూడా పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు.

# విద్యుత్ మీటర్లకు రూ.25,096 కోట్ల వ్యయం

### కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు


### రాష్ట్రంలో దశలవారీగా ఏర్పాటు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** విద్యుత్ సంస్కరణల్లో భాగంగా తెలంగాణలోని ఇళ్లలో స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్లను అమర్చే ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డిఎస్ఎస్) పథకం కింద ఈ స్మార్ట్ మీటర్లను బిగించ నుంది. దీనికోసం రూ.25,096 కోట్ల వ్యయంతో రూపొందించిన ప్రతిపాదనలను రాష్ట్ర విద్యుత్ శాఖ కేంద్ర ప్రభుత్వానికి పంపింది. అధికారవర్గాల సమాచారం ప్రకారం కేంద్రం నుంచి ఆమోదం రాగానే స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రారంభించనుంది. ఈ స్మార్ట్ మీటర్ల కొనుగోలు, అమరికకు అయ్యే ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తాయని, సామాన్య వినియోగదారులపై ఎలాంటి అదనపు ఆర్థిక భారం పడబోదని విద్యుత్ శాఖ అధికారులు స్పష్టం చేశారు. అయితే, వ్యవసాయ కనెక్షన్లకు మాత్రం ఈ విధానం నుండి మినహాయింపునిచ్చింది. వ్యవసాయ రంగాన్ని మినహాయించి మిగిలిన గృహ (డొమెస్టిక్), వాణిజ్య (కమర్షియల్), పారిశ్రామిక (ఇండస్ట్రియల్) కేటగిరీలన్నింటికీ దశలవారీగా ఈ సరికొత్త మీటర్లను అమర్చనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఈ పథకానికి సంబంధించి త్రైపాక్షిక ఒప్పందం జరిగినప్పటికీ, అప్పట్లో ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం డిస్కంల (విద్యుత్ పంపిణీ సంస్థల) నష్టాలను తగ్గించడం, పారదర్శక బిల్లింగ్ వ్యవస్థను తీసుకురావడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మీటర్ల ఏర్పాటుతో వినియోగంలో క్రమశిక్షణ, విద్యుత్ చోరీల నివారణకు వీలుంటుందని సర్కార్ భావిస్తోంది. తొలి దశలో భాగంగా నెలకు 200 యూనిట్లకు పైగా విద్యుత్ వినియోగించే ఇళ్లకు మరియు అపార్ట్‌మెంట్లు, గ్రూప్ హౌస్‌లకు ఈ మీటర్లు తప్పనిసరిగా బిగిస్తారు. సింగిల్ ఫేజ్ మీటర్‌కు సుమారు రూ.9,000 మరియు త్రీ ఫేజ్ మీటర్‌కు రూ.17,000 వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ మొత్తాన్ని వినియోగదారుల బిల్లుల నుండి వాయిదాల పద్ధతిలో వసూలు చేస్తారు. కాగా ఈ విధానంలో విద్యుత్ వినియోగ వివరాలను ఎప్పటికప్పుడు నేరుగా డిస్కంల సర్వర్లకు చేరవేస్తుంది. దీనివల్ల ప్రతి నెల మీటర్ రీడర్ మీ ఇంటికి రానవసరం లేదు. మానవ తప్పిదాల వల్ల వచ్చే తప్పుడు, భారీ బిల్లుల ఇబ్బందులు వినియోగదారులకు తప్పుతాయి. విద్యుత్ వినియోగం, రోజువారీ ఖర్చులను ఎప్పటికప్పుడు మొబైల్ యాప్ ద్వారా పరిశీలించుకునే వెసులుబాటు ఉంటుంది. ఏ ప్రాంతంలో లోడ్ ఎక్కువగా ఉందో కచ్చితమైన డేటా దొరకడం వల్ల లోవోల్టేజ్ సమస్యలు, అకస్మాత్తు విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయి. అలాగే విద్యుత్ దొంగతనాలను, లైన్ లాసెస్ (నష్టాలను) డిస్కంలు సులభంగా పసిగట్టగలవు.

# నేడు కవి అందెశ్రీ జయంతి, స్మృతివనంకు శంకుస్థాపన

## ఘట్‌కేసర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు ఏర్పాట్లు

**ఘట్‌కేసర్, జూలై 17, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో శనివారం తెలంగాణ కవి అందెశ్రీ స్మృతివనం నిర్మాణానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. తెలంగాణ రాష్ట్ర గీత రచయిత స్వర్గీయ అందెశ్రీ 65వ జయంతి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు విచ్చేసి స్మృతివనం, విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేయనుండటంతో అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఘట్‌కేసర్ హెచ్ఎండిఏ ఓఆర్ఆర్ జంక్షన్‌లో అందెశ్రీ స్మృతివనం కోసం 1-22 ఎకరం స్థలాన్ని కేటాయించారు. ప్రభుత్వం రూ.3.95 కోట్ల మంజూరు చేసి స్మృతివనం అభివృద్ధికి పనులు చేపట్టింది. బాషా సాంస్కృతిక శాఖ, రోడ్లు, భవనాలశాఖ అధికారులు స్మృతివనం ఏర్పాటుకు పనులను వేగవంతం చేస్తున్నారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ, శాసనసభ వ్యవహారాల-జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్మృతివనం స్థలంలో అధికారులు శంకుస్థాపన, సభాస్థలికి అవసరమైన ఏర్పాట్లు చేయిస్తున్నారు. అందెశ్రీని ఖననం చేసిన స్థలం వద్ద, విగ్రహ ఏర్పాటు మరో చోట వేర్వేరుగా ప్రాంగణాలు సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్, పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఎంఎంసి ఉప్పల్ జోన్ కమిషనర్ రాధికాగుప్తా, డిసిపి సురేశ్, అదనపు డిసిపి వెంకటరమణ, మేడిపల్లి ఏసీపీ మోహన్‌కుమార్, కీసర ఆర్డీఓ వెంకటరెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ జలంధర్‌లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## తెలంగాణకు గర్వకారణంగా గురుకుల విద్యార్థిని

### ప్రవళికను అభినందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**హైదారబాద్,జులై 17,ప్రభాతవార్త:** చైనాలోని ఓర్డోస్‌లో నిర్వహించిన తొలి ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2026లో మహిళల 4 -400 మీటర్ల రిలేపోటీలో భారత జట్టు స్వర్ణ పతకాన్ని కైవసం చేసు కోవడం పట్ల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మంత్రి కార్యాలయంలో నారిమల్ల ప్రవళికను మంత్రి ఘనంగా సత్కరించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ... తెలంగాణకు చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల క్రీడా అకాడమీ విద్యార్థిని నారిమల్ల ప్రవళిక సభ్యురాలిగా నిలిచి దేశ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం అభినందనీయమన్నారు. నల్గొండ జిల్లా డిండి మండలం గుండ్ల పల్లి గ్రామానికి చెందిన ప్రవళిక, సాధారణ కుటుంబం నుంచి అంతర్జాతీయ స్థాయి అథ్లెట్‌గా ఎదిగి దేశానికి స్వర్ణ పతకాన్ని అందించడమే కాకుండా తెలంగాణ యువతలో అపారమైన ఆత్మవిశ్వాసాన్ని నింపిందని కొనియాడారు. ఆమె విజయం గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందనడానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడారంగాన్ని అత్యంత ప్రాధాన్య రంగంగా గుర్తించి, ప్రతిభకు సంపూర్ణ ప్రోత్సాహం అందిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఒలింపిక్ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఒలింపిక్స్‌లో పతకం సాధించే తెలంగాణ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 స్థాయి ఉద్యోగం కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం యువ క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని మంత్రి తెలిపారు.



1వ ర్యాంక్ ఆర్యన్‌గుప్తా
9వ ర్యాంక్ గౌరవ్‌సింగ్
15వ ర్యాంక్ కృష్‌గుప్తా
16వ ర్యాంక్ కార్తిక్ చౌదరి

## నీట్-2026 ఫలితాల్లో రికార్డులతో కొనసాగిన నారాయణ విజయ పరంపర

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన రీ నీట్-2026 ఆలిండియా ఆల్ కేటగిరీలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఆర్యన్ గుప్తా 1 వ ర్యాంక్ సాధించి చరిత్ర సృష్టించాడు. అలాగే గౌరవ్ సింగ్ 9 వ ర్యాంక్, క్రిష్ గుప్తా 15 వ ర్యాంక్, కార్తీక్ చౌదరి 16వ ర్యాంక్‌తో సంచలన విజయం అందుకున్నారు. వీటితోపాటు 22, 30, 31, 35, 39, 50, 56, 58, 71, 72, 76, 78, 79, 97 వంటి 100 లోపు 18 ర్యాంకులు, 1000 లోపు 49 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవశం చేసుకున్నారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1, 1, 2, 3, 3, 9, 9, 11,12 వంటి 12 లోపు 9 ర్యాంకులు, 100 లోపు 45 ర్యాంకులు, 1000 లోపు 163 ర్యాంకులు సాధింపజేసి సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచిందని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి. సింధూరనారాయణ, పి. శరణినారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. సింధూర నారాయణ మాట్లాడుతూ ఆలిండియా ఓపెన్ కేటగిరీలో ఫస్ట్ ర్యాంకు సాధించటం నారాయణ విద్యాసంస్థకు ఎంతో గర్వకారణమన్నారు. విశిష్టమైన ప్రణాళికలతో రూపొందించిన స్టార్ సిఒ బ్యాచ్, ఎన్-40 ప్రోగ్రామ్‌ల ద్వారా మాత్రమే టాప్ ర్యాంకుల సాధన నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో వైద్య విద్యార్థులు ఎదుర్కోబోయే సవాళ్లను ముందే గుర్తించి, వారిని డిజిటల్ యుగంలో విజేతలుగా నిలిపేందుకు నారాయణ విద్యాసంస్థ అందరికంటే ముందుగానే నడుం బిగించిందన్నారు. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలను వినియోగించి ప్రతి విద్యార్థిని నీట్‌కి రెడీ చేసేందుకు సమగ్ర డిజిటల్ ఈకో సిస్టమ్‌ను ఆవిష్కరించిట్లు తెలిపారు.

# తెలంగాణ విద్యుత్‌కు భరోసా

## రాష్ట్ర అవసరాలకే తొలి ప్రాధాన్యం

## ఎల్‌నినో ఎదుర్కొనేందుకు మరింత బొగ్గు

## సరఫరా: సింగరేణి సీఎండి బుద్ధప్రకాష్





**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తికి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టినట్లు సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి స్పష్టం చేశారు. విద్యుత్ డిమాండ్, బొగ్గు ఉత్పత్తి, రవాణా తదితర అంశాలపై హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి శుక్రవారం తమ శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యుత్ ఉత్పదనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, రాష్ట్రంలో అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. అయితే ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మరింత ప్రాధాన్యత క్రమంలో ఇంకా ఎక్కువ బొగ్గు రవాణా చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన క్రమంలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో తగినంత బొగ్గు నిల్వలు ఉండేలా ఇరు సంస్థల సంబంధిత అధికారులు మరింత సమన్వయంతో పనిచేయాలన్నారు.

నిరంతరాయ బొగ్గు రవాణాపై పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న జెన్ కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు, రామగుండం ఎన్‌టీపీసీ, సింగరేణి థర్మల్ ప్లాంట్ కోసం సింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గులో 72 శాతాన్ని సరఫరా చేస్తున్నట్లు సింగరేణి మార్కెటింగ్ విభాగం అధికారులు సీఎండీ దృష్టికి తీసుకొచ్చారు. అయితే విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా తెలంగాణ విద్యుత్ కేంద్రాల అవసరాలకు మరింత ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసే బొగ్గు నుంచి సర్దుబాటు చేయాలని స్పష్టం చేశారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల అవసరాలను ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ, బొగ్గు ఉత్పత్తి, రవాణా, రైల్వే రేకుల లభ్యత, రోడ్డు రవాణా తదితర అంశాల్లో సింగరేణి, జెన్‌కో అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేయాలన్నారు.

వర్షాకాలంలో ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఆయా ఏరియాల జీఎంలు చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉత్పత్తి తగ్గొద్దని, నాణ్యతలోనూ రాజీ పడకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జెన్‌కో సీఎండీ డాక్టర్ హారీష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జెన్ కో థర్మల్ కేంద్రాల వద్ద బొగ్గు నిల్వల వివరాలను తెలిపారు. బొగ్గు రవాణాలో ఉన్న ఇబ్బందులపై స్థానిక ఉన్నతాధికారులు చొరవ తీసుకొని పరిష్కరించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఎం.తిరుమలరావు, ఈడీ బి.వెంకన్న, జెన్ కో డైరెక్టర్లు నాగ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం దిశగా తెలంగాణలో కులగణన

## దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌లో ఎస్‌సి ప్రజాప్రతినిధుల కీలక సమావేశం

## సిఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** సామాజిక న్యాయం దిశగా తెలంగాణ కులగణన చేపట్టి జనాభాకు అనుగుణంగా ఎవరి వాటావారికి ఇవ్వడానికి కృషి జరుగుతోందని రాష్ట్ర ఎంపిల ఫోరం అధ్యక్షుడు మలురవి అన్నా రు. శుక్రవారం హైదరాబాద్‌లోని దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్‌సి సామాజిక వర్గ ఎమ్మెల్యేలు, ఎంపిలు సమావేశమయ్యారు. ఈ సమావేశానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎంపిల ఫోరం అధ్యక్షులు డాక్టర్ మల్లు రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ సామాజిక వర్గ అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కులగణన, అలాగే మాదిగ ఉపకులాలకు న్యాయం చేకూరేలా చేపట్టిన ఎబిసిడి వర్గీకరణపై విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ సామాజిక వర్గ ఎంపీలు ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎంపిలు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలను సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అభినందించారు. ముఖ్యంగా మాదిగ సమాజానికి న్యాయం జరిగేలా కులగణన నిర్వహించి, ఎబిసిడి వర్గీకరణ అమలు దిశగా చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సమావేశం ఏకగ్రీవంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

# రాష్ట్రవ్యాప్తంగా 'ఫుడ్ సేఫ్టీ' స్పెషల్ డ్రైవ్

## 850 కిలోల కల్తీ నెయ్యి జప్తు

**హైదరాబాద్, జులై 17,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కల్తీ నెయ్యి తయారీ, విక్రయా లపై ఫుడ్ సేఫ్టీ డిపార్ట్ మెంట్ ఉక్కుపాదం మోపింది. నెయ్యిలో పామా యిల్, వనస్పతి వంటి ఇతర పదార్థాలు, కొవ్వులు కలుపుతున్నా రన్న విశ్వసనీయ సమాచారంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా జూలై 14,15 తేదీల్లో పోలీసుల సమన్వ యంతో విస్తృత తనిఖీలు నిర్వహించామని ఫుడ్ సేఫ్టీ కమిష నర్, డాక్టర్ సంగీత సత్య నారాయణ తెలిపారు. కొన్ని లైసెన్స్ పొందిన సంస్థలు తయారు చేసిన నెయ్యిలో ఇతర కొవ్వులు కలిపినట్లు అధికా రులు ప్రాథమికంగా నిర్ధారించగా, మరికొన్ని సంస్థలు ఎలాంటి లైసెన్స్, రిజిస్ట్రేషన్ లేకుండానే నెయ్యి తయారీ, విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు గుర్తించారు. సంబంధిత సంస్థల నుంచి నెయ్యి నమూనాలు సేకరించి టెస్టింగ్ కోసం పంపించామని, పరీక్షల ఫలితాల ఆధారంగా



నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ (ఫుడ్ ప్రొడక్ట్స్ స్టాండర్డ్స్ అండ్ ఫుడ్ అడిటివ్స్) రెగ్యులేషన్స్ ప్రకారం నెయ్యిలో 99.5 శాతం పాల కొవ్వు ఉండాలి. తేమ శాతం 0.5 శాతానికి మించకూడదు. నెయ్యిలో పామాయిల్, వనస్పతి వంటి వృక్షజన్య కొవ్వులను కలపడం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం-2006 ప్రకారం నిషేధం అని ఆమె వివరించారు. హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో 14 సంస్థల్లో తనిఖీలు చేపట్ట 15 నెయ్యి సాంపిల్స్‌ను సేకరించారు. వినియో గానికి పనికిరాదని గుర్తించిన 60 కిలోల నెయ్యి అక్కడికక్కడే ధ్వంసం చేశారు. 850 కిలోల అనుమానాస్పద కల్తీ నెయ్యి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఉత్పత్తులను ప్రయోగశాల నివేదికలు వచ్చే వరకు భద్రపరిచి, నివేదికల్లో కల్తీ నిర్ధారణైతే సంబంధిత ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వివిధ జిల్లాల్లో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 65 సంస్థలను ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లను పరిశీలించి మొత్తం 91 నెయ్యి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు. నిబంధనలు ఉల్లంఘిం చిన 5 సంస్థలకు నోటీసులు జారీ చేశారు.

### వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

వినియోగదారులు లైసెన్స్ ఉన్న, విశ్వసనీయ సంస్థల నుంచే నెయ్యి కొనుగోలు చేయాలని ఫుడ్ సేఫ్టీ కమిషనర్ సంగీత సత్యనారాయణ సూచిం చారు.

# రోడ్డు ప్రమాదాల్లో వాస్తవ దృశ్యాలు చెప్పే దర్పణం

**కొత్తగా అందుబాటులోకి వచ్చిన డ్యాష్ బోర్డు కెమెరాలు**

**విదేశాల్లో విరివిగా వినియోగం**

**భారత్‌లో ఇప్పుడిప్పుడే పెరుగుతున్న డిమాండ్**

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** భారత్‌లో రోడ్డు ప్రమాదాల తీవ్రత ఎంత వుందనేది అందరికి తెలిసిందే. యేటా లక్షా 15 వేల మంది వ రకు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తుండగా అంతకు మూడింతల మంది క్షతగాత్రుల వుతుండడం విదితమే. అయితే చాలా వరకు ప్రమాదాలు ఎ లా జరిగాయనడానికి సాక్ష్యాలు కూడా లభించడం లేదు. కొన్నిసార్లు కక్ష్యతో వాహనాలను ఢీకొంటున్న వారు కూడా వున్నారు. మారుమూల ప్రా ంతాలలో జరిగే ఈ తరహా ప్రమాదాలపై ఆధారాలు లభించక పోవడంతో పోలీసులు కూడా ఏమీ చేయలేక పోతున్నారు. సరిగ్గా ఇటువంటి త రుణంలో అందుబాటులోకి వచ్చిన సరికొత్త అస్త్రం డ్యాష్ బోర్డు కెమెరాలు. కార్లు బైకులతో పాటు అన్ని రకాల వాహనాలలో వీటిని అమర్చుకు నే వీలుందని రవాణా రంగ నిపుణులతో పాటు పోలీసు అధికారులు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాల సమయంలో వాస్తవాలు తెలియ చెప్పడ ంతో పాటు ఇన్సూరెన్స్ క్లెయిమ్స్ పొందేందుకు డ్యాష్ బోర్డు కెమెరాలు ఎంతగానో సహాయపడతాయని వారంటున్నారు. వాహనాల విండ్ షీల్డ్ కు అమర్చే వీలున్న ఈ బుల్లి కెమెరా ప్రయాణం ఓ జరిగే ప్రతి చిన్న విషయాన్ని రికార్డు చేయడంతో పాటు వాహనదారులకు రక్షణగా నిలుస్తు ందని వారు చెబుతున్నారు.

ప్రయాణాల సమయంలో ఎవరైనా వెంటాడినా, అనుమానాస్పదంగా వెంబడిం చినా, భయభ్రాంతులకు గురిచేసి నా, సురక్షితంగా వెళుతున్నప్పటికీఈ ఇతరుల తప్పిదాలతో ప్రమాదాలు జరిగినపుడు డ్యాష్ బోర్డు కెమెరాలు రికార్డు చేసే వీడియోలు సాక్ష్యాలు గా పనికి వస్తాయని నిపుణు లు చెబుతున్నారు. భారత్‌లో ఇప్పుడిప్పుడే వీటి వినియోగం పెరుగుతోంది. విదేశాల్లో వీటి వినియోగం ఎక్కువగా వుండడం గమనార్హం. కొత్తగా మార్కెట్లోకి వచ్చే కార్లలో వీటికోసం ప్రత్యేక స్లాట్స్ అందు బాటులోకి వచ్చాయి. ఇక బైకులకూ వీటిని అమర్చు కునే వీలుంది. భారత్‌లో వీటి వాడకంపై ఎలాంటి నిషేధం లేదు. అయితే ఎడిటింగ్ చేయని, కచ్చితమైన వీడియోలను డిజిటల్ సాక్ష్యాలుగా పరిగణిస్తున్నారు.

## నీట్ ఫలితాల్లో ఆలిండియాలో అగ్రస్థానంలో శ్రీచైతన్య

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** శుక్రవారం విడుదలైన నీట్- 2026 ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంక్,3వ ర్యాంక్, 9వ ర్యాంక్ తో పాటు ఆలిండియా ఓపెన్ కేటగిరీలో తెలుగు రాష్ట్రాలు సాధించిన టాప్ 10 లో 8 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యయే సాధించి టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసుకెళ్ళింది. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1వ ర్యాంక్ ఆర్యన్ గుప్త, 3వ ర్యాంక్‌ను ఉపలక్ శ్యాగోయల్, 9వర్యాంక్ గౌరవ్ సింగ్‌తోపాటు ఆలిండియా 5వ ర్యాంక్ బురా సాయి శరన్, 6వ ర్యాంక్ కె హనీష్ సాధించిన విద్యారునతలు తెలుగు రాష్ట్రాల విద్యార్థులు కావడం గమనార్హం. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 10లోపు 3 ర్యాంకులు, 20 లోపు 6 ర్యాంకులు. 50 లోపు 12 ర్యాంకులు, 100 లోపు 18 ర్యాంకులు, 1000 లోపు 84 ర్యాంకులు, కేటగిరి ర్యాంకుల్లో 10 లోపు 8 ర్యాంకులు, 100 లోపు 67 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ...."నాణ్యమైన శిక్షణను అందిస్తూ.. అనితరసాధ్యమైన ప్రోగ్రా ములు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్, దేశంలోనే టాప్ ఫ్యాకల్టీ కారణంగానే



ఇంతటి ఫలితాలు సాధ్యమ య్యాయని తెలిపారు. నీట్ 2026లో ఎన్ని సవాళ్లు ఎదురైనా సీటు సాధించే విద్యార్థుల సంఖ్య గతఏడాది కంటే 15 శాతం పెరగడం అనేది మా కోచింగ్ సామర్థ్యానికి నిదర్శనంగా ఫీల్ అవుతున్నాం.

తెలుగు రాష్ట్రాల నుండి ఆలిండియా ఓపెన్ క్యాటగిరిలో 100 లోపు అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# నీట్ పరీక్షలో మెరిసిన బిసి గురుకుల విద్యార్థులు

**25 కంటే ఎక్కువ మందికి ఎంబిబిఎస్‌లో సీట్లు**

**70 కంటే ఎక్కువ మందికి బిడిఎస్, వెటర్నరీ, హోమియో, ఆయుర్వేదిక్, యూనానీ కోర్సుల్లో సీట్లు**


**హైదారబాద్,జులై 17,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ ఇతర వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) పరీక్ష ఫలితాల్లో బీసీ గురుకుల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. గత ఏడాది కంటే ఎక్కువ మంది ఉత్తీర్ణత సాధించడంతో పాటు 25 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు ఎంబిబిఎస్‌లో, 70 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు బిడిఎస్, వెటర్నరీ, హోమియో, ఆయుర్వేదిక్, యూనానీ కోర్సుల్లో సీటు వచ్చే అవకాశం ఉంది. బీసీ గురుకులాల నుంచి ఈ ఏడాది 193 మంది విద్యార్థులు నీట్ పరీక్ష రాయగా వారిలో 176 మంది విద్యార్థులు అర్హత సాధించారు. 165 మంది బాలికలు పరీక్ష రాయగా వారిలో 154 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. 28 మంది బాలురు పరీక్ష రాయగా 22 మంది అర్హత సాధించారు. గత ఏడాది కటాఫ్ మార్కులు బట్టి చూస్తే ఉత్తీర్ణత సాధించిన వారిలో 25 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు ఎంబిబిఎస్ కోర్సుల్లో , 70 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు బిడిఎస్, వెటర్నరీ, హోమియో, ఆయుర్వేదిక్, యూనానీ కోర్సుల్లో సీటు వచ్చే అవకాశం ఉంది. వైద్య విద్యా కోర్సులు అభ్యసించేందుకు పేద బీసీ విద్యార్థులు అర్హత సాధించడం ఆనందంగా ఉందని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. పేదలకు వైద్య విద్యను చేరువ చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయం మేరకు మెరుగైన విద్యాను బీసీ గురుకుల విద్యార్థులకు అందిస్తున్నామని ఆయన అన్నారు. గురుకుల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామనడానికి ఈ ఫలితాలు ఉదాహరణ అన్నారు.

# డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌కు 26న ఎన్నికలు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** ఎన్నికలకు వెళ్లాలని టాలీవుడ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. అసోసియేషన్ ఎన్నికలకు సిద్ధమంటూ ప్రకటించింది. అసోసియేషన్ ఎన్నికలకు వెళ్తున్నట్టు డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుమలత స్పష్టం చేశారు. ఈ మేరకు దీనికి సంబంధించి తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైనట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం అసోసియేషన్ రాజ్యాంగం, నిబంధనలు, అమలులో ఉన్న చట్టాలకు అనుగుణంగా తీసుకున్నట్లు సుమలతాదేవి వెల్లడించిన స్పష్టం చేశారు. ఈ నెల 26న పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఫలితాల ప్రకటించనున్నట్లు శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్‌లో వెల్లడించింది. అంతేకాదు ఫెడరేషన్ జోక్యాన్ని ఖండిస్తూ ఒక లేఖ విడుదల చేసింది. అయితే ఖాళీ అయిన పోస్టులకు ఎన్నికలు నిర్వహించాలని మెజార్టీ సభ్యులు డిమాండ్లు చేశారు. దీంతో ఉప ఎన్నికలకు సిద్ధమైనట్లు ప్రకటన చేశారు. అంతేకాదు ఎన్నికల పోలింగ్ తేదీని కూడా ప్రకటించారు. దీంతో 2025-2027 కార్యవర్గ ఎన్నికల ప్రక్రియను టాలీవుడ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రారంభించింది. జులై 20న నామినేషన్ల దాఖలు స్వీకరించనున్నట్లు తెలిపింది. అలాగే ఎన్నికల అధికారి అదే రోజు నుంచి పరిశీలన చేయనున్నట్లు వెల్లడించింది. జులై 22 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగనుందని అసోసియేషన్ స్పష్టం చేసింది. ఇదే నెల 26వ తేదీన ఎన్నికలు నిర్వహించడంతో పాటు, అదే రోజు ఫలితాలను వెల్లడించనున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది.

# ఎరువుల నియంత్రణ ల్యాబ్‌కు అంతర్జాతీయ గుర్తింపు

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ శాఖకు సంబంధించిన ల్యాబ్ ప్రతిష్టాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. రాజేంద్రనగర్ ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు ప్రయోగశాల (ఎఫ్సీవో) ప్రమాణాలను విజయ వంతంగా అమలు చేసి, ఎరువుల రసాయన విశ్లేషణలో అంతర్జాతీయ సాంకేతిక సామర్థ్యాన్ని నిరూపించుకుంది. ఈ ప్రయోగశాల నేషనల్ అక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ (ఎన్ఏబీఎల్) గుర్తింపు లభించింది. ఈ గుర్తింపుతో ఈ ప్రయోగశాల అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తోందని అధికారికంగా ధృవీకరించారు. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు పత్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, డైరెక్టర్ డాక్టర్ బి. గోపి, ఇతర ఉన్నతాధికారులకు అందజేశారు.





## మాతృత్వ గొప్పతనాన్ని వివరించేందుకు 'విశ్వమాంగళ్య సభ'

### హాజరుకానున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** మాతృత్వ గొప్పతనాన్ని వివరించేందుకు 'విశ్వమాంగళ్య సభ'ను నిర్వహిస్తున్నామని సభ నిర్వాహకులు వృషాలి జ్యోషి తెలిపారు. శుక్రవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లోఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ నానాటికి నశించిపోతున్న మాన వతా విలువలను పెంపొందిస్తూ, మాతృత్వ విలువలపై సమాజంలో అవగాహన కల్పించేందుకు ఈ నెల 25, 26 తేదీలల్లో యూసఫ్‌గూడలోని నేషనల్ ఇన్‌స్టి ట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎన్ఐఎం ఎస్ఎం ఈ)లో నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికిఆర్ఎస్ఎస్ ఛీఫ్ మోహన్ భవత్‌తోపాటు దక్షి ణ భారతంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది మహిళా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. వీరిలో మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, గోవా, తమిళనాడు, కేరళ ఇతర రాష్ట్రాల మాతృశక్తి ప్రతినిధులు ఉంటారని పేర్కొన్నారు. అలాగే 26న సాయం త్రం బంజారాహిల్స్‌లోని కొమురంభీం భవన్‌లో ప్రత్యేక సంభాషణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

# దిల్‌సుఖ్‌నగర్‌లో మాంగళ్య షోరూం ప్రారంభం



## ప్రారంభించిన సినీనటి మీనాక్షి చౌదరి

**హైదరాబాద్, జులై 17, ప్రభాతవార్త:** దిల్‌సుఖ్‌నగర్‌లో మాంగల్య షాపింగ్ మాల్‌ను ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై మాల్‌ను ప్రారం భించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగా లను సందర్శించి, అభిమానులతో మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్నిసృష్టించారు. మాంగల్య షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన అనంతరం సినీనటి మీనాక్షిచౌదరి మాట్లాడుతూ దిల్‌సుఖ్‌నగర్ ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉందని, వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంత మవుతుందని పేర్కొన్నారు. సకుటుంబ వస్త్రాలయం మాంగల్య షాపింగ్ మాల్ అని వివరించారు. మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ..ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం అని తెలిపారు. మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నామని పేర్కొన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఈ మాల్ ప్రారంభంతో దిల్ సుఖ్ నగర్ ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చునని వివరించారు. రూ.99 నుంచి ప్రారంభమై రూ.1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోందని పేర్కొన్నారు. 2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోందని, నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటిందని తెలిపారు.

# ఇంత నిర్లక్ష్యమా? 'డాక్టర్'ను తీసేయండి



**బాలికపై అత్యాచారం కేసులో ఆసుపత్రులను తీవ్రంగా మందలించిన సుప్రీంకోర్టు**

**శిక్షగా, బాధితురాలి కుటుంబానికి స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వాలని ఆదేశం**

**న్యూఢిల్లీ, జులై 17:** నాలుగేళ్ల అత్యాచార బాధితురాలికి సకాలంలో చికిత్స అందించడంలో విఫలమై, ఆమె మరణానికి కారణమైనందుకు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో రెండు ప్రైవేట్ ఆసుపత్రులు, వాటి వైద్యులపై సుప్రీంకోర్టు శుక్రవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. 'ఆమె పేదరాలు కాబట్టే మీరు ఆమెను నిర్లక్ష్యం చేశార్లు అని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆసుపత్రుల తీరుపై మండిపడింది. తమ విధిని నిర్వర్తించడంలో విఫలమైనందున, 'మీ పేరు నుండి 'డాక్టర్లు అనే పదాన్ని తొలగించండ్లి అని ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆగ్రహించిన కోర్టు ఆదేశించింది. మార్చి 16న ఘజియాబాద్‌లో జరిగిన నాలుగేళ్ల బాలిక అత్యాచారం, హత్యకు సంబంధించినది. చాక్లెట్లు కొనిస్తానని చెప్పి ఒక పొరుగు వ్యక్తి ఆ బాలికను ఇంటి నుంచి ప్రలోభపెట్టి తీసుకువెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. ఆ తర్వాత ఆమె సమీపంలో రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో కనిపించింది. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ కుటుంబం ఆమెను రెండు ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకువెళ్లగా, అవి చేర్చుకోవడానికి నిరాకరించాయని ఆరోపణలు ఉన్నాయి. ఆ తర్వాత ఆమెను ఘజియాబాద్ జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడ వైద్యులు ఆమె మరణించినట్లు ప్రకటించారు. ఆమెను కనుగొన్న తర్వాత రెండు గంటల పాటు బాలిక బతికే ఉందని, సకాలంలో చికిత్స అందించి ఉంటే ఆమె ప్రాణాలను కాపాడి ఉండేవారని తండ్రి వాదించారు. ఆసుపత్రులు సకాలంలో వైద్య సంరక్షణ అందించలేదన్న అతని ఆరోపణలలో నిజం ఉందని సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కనుగొంది. 'మీరు మీ విధిని నిర్వర్తించనప్పుడు, మీ పేరు పక్కన 'డాక్టర్ల అని రాసుకునే హక్కు మీకు లేద్లు అని సిజెఐ సూర్యకాంత్ ఆసుపత్రి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీకు కరుణ ఉండి ఉంటే, సౌకర్యం లేకపోతే ఆ చిన్నారితో పాటు మరో ఆసుపత్రికి వెళ్లి ఉండేవారు. ఆమె పేదరాలు కావడం, మీ ఫీజు భరించలేకపోవడం వల్ల మీరు ఆమెను నిర్లక్ష్యం చేశార్లు అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. శిక్షగా, బాధితురాలి కుటుంబానికి స్వచ్ఛంద విరాళాలు ఇవ్వాలని కోర్టు ఆసుపత్రులను ఆదేశించింది, అలా చేయని పక్షంలో ఖర్చులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది.



## ఐరోపాలో వేడిగాలులకు 12 వేల మంది మృతి

**ప్యారిస్,జులై 17:** శీతల ఖండం యూరప్‌లో వేడిగాలులు ప్రజల్లో వణుకు పుట్టిస్తున్నాయి. పలు దేశాలు హీట్ డోమ్ వల్ల ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ప్రచండ వేడి గాలులను తట్టుకోలేక ప్రజలు అల్లాడి పోతున్నారు. అనేక దేశాలలో ప్రమాదకర స్థాయిలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రికార్డు స్థాయిలో ఉష్ణో గ్రతలు పెరుగుతుండటంతో వేలాదిమంది ప్రజలు ప్రాణాలుకోల్పోతున్నారు. ఒక్క జూన్‌లో సంభవించిన వేడిగాలులతోనే 9 యూరోపియన్ దేశాలలో కనీసం 12వేల మంది చనిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## పౌరసత్వాన్ని నిర్ధారించే అధికారం ఇసికి లేదు తేల్చిచెప్పిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జులై 17:** ఒకవ్యక్తి భారత పౌరుడా? కాదా? అని నిర్ధారించే తుది అధికారం ఎన్నికల కమిషన్(ఇసి)కి లేదు. ఓటరు జాబితాలో పేరు లేకపోవడం అనేది కేవలం ఆ వ్యక్తికి ఓటు హక్కు లేదని మాత్రమే సూచిస్తుంది. అంతేతప్ప, అది పౌరసత్వాన్ని రద్దు చేసే పత్రం కాదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగింపు వల్ల పౌరసత్వం పోతుందని, దీనివల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని కొందరు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో,ఈ వివరణ ప్రాధాన్యత సంతరించుకుంది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, తప్పుగా పేర్లు తొలగింపునకు గురైన వారి కోసం సరైన అప్పీల్ వ్యవస్థ ఉండాలని కోర్టు సూచించింది. ఎన్నికల ప్రక్రియ కోసం ఎన్నికల కమిషన్ చేసే వెరిఫికేషన్ కేవలం జాబితా తయారీకి మాత్రమే పరిమితమని స్పష్టం చేసింది. ఓటరు జాబితాలో పేరు లేకపోవడం వల్ల ఎవరూ పౌరసత్వాన్ని కోల్పోరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పశ్చిమ బెంగాల్‌లో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారించిన సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. పౌరసత్వాన్ని నిర్ధారించే అంతిమ అధికారం భారత ఎన్నికల సంఘానికి లేదని తేల్చి చెప్పింది.






## రథయాత్రల తర్వాతే 'మహాప్రభు జగన్నాథ్' విడుదల: సుప్రీం

**న్యూఢిల్లీ, జులై 17:** వార్షిక జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ముగిసిన తర్వాత, అంటే జులై 28న లేదా ఆ తర్వాత, 'మహాప్రభు జగన్నాథ్' అనే యానిమేటెడ్ చిత్రాన్ని దేశవ్యాప్తంగా విడుదల చేయడానికి సుప్రీంకోర్టు శుక్రవారం అనుమతినిచ్చింది. జులై 17న జరగాల్సిన ఈ చిత్ర విడుదలను నిలిపివేస్తూ ఒడిశా హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వును సవాలు చేస్తూ చిత్ర నిర్మాతలు దాఖలు చేసిన అప్పీల్‌ను సుప్రీంకోర్టు విచారించింది. రథయాత్ర సమయంలో ఈ చిత్రాన్ని విడుదల చేయడం వల్ల ప్రజల మతపరమైన భావనలకు భంగం కలగవచ్చని, శాంతిభద్రతలకు విఘాతం కలగవచ్చని హైకోర్టు అభిప్రాయపడింది. దీంతో చిత్ర నిర్మాతలు ఆ మధ్యంతర ఉత్తర్వును సుప్రీంకోర్టులో సవాలు చేశారు. రథయాత్ర జులై 27 వరకు కొనసాగుతుందని జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం గుర్తించింది. అందువల్ల, జులై 28న లేదా ఆ తర్వాత చిత్రాన్ని ప్రదర్శించడానికి ధర్మాసనం అనుమతినిచ్చింది.'జులై 28న లేదా ఆ తర్వాత చిత్రాన్ని ప్రదర్శించడానికి తాము అనుమతిస్తున్నామ్లు అని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత చట్టపరమైన నిబంధనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సిబిఎఫ్‌సి) ఈ చిత్రాన్ని బహిరంగ ప్రదర్శనకు అనుమతించిందని కూడా కోర్టు నమోదు చేసింది. అదే ఇతివృత్తంతో రూపొందించిన ఒక టెలివిజన్ సిరీస్ ఇప్పటికే యూట్యూబ్‌లో ప్రదర్శితమైందన్న చిత్ర నిర్మాతల వాదనను కూడా కోర్టు పరిగణనలోకి తీసుకుంది. ఆ సినిమాపై లేవనెత్తిన అభ్యంతరాల ప్రాతిపదికను జస్టిస్ నాగరత్న ప్రశ్నించారు. 'ఒక యానిమేషన్ సినిమా వల్ల పిటిషనర్ల భక్తిభావం ఎలా తగ్గుతుందో తాము తెలుసుకోవాలనుకుంటున్నాము? అది తగ్గద్లు అని ఆమె వ్యాఖ్యానించారు.

## ఐదుగురు ఉగ్రముష్కరుల అరెస్టు



**అహ్మదాబాద్,జులై 17:** పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌కు చెందిన ఐదుగురు ముష్కరులను గుజరాత్ ఏటీఎస్ అధికారులు అరెస్టు చేశారు. పటన్ జిల్లా సిద్ధపూర్ తాలూకా ఖడియాల్ గ్రామంలో వీరందరినీ అదుపులోకి తీసుకున్నారు. వారిని బిలాల్ అబిద్‌భాయ్ షేరా, మహ్మద్ అయూబ్ కడివాలా, మహ్మద్ పాలన్‌పురి, షఫియా రాయిస్ ముక్తి, మహ్మద్ హాసన్ కర్దియాగా గుర్తించారు. నిందితులను మెహసానా జిల్లాలోని జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆర్.ఎంభాటియా ముందు గుజరాత్ ఏటీఎస్ అధికారులు హాజరుపర్చారు. ఈ ఐదుగురిని ఈనెల 24 వరకు గుజరాత్ ఏటీఎస్ కస్టడీకి ఆర్.ఎంభాటియా అప్పగించారు. గుజరాత్‌లో ఉగ్ర నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు యత్నిస్తూ జులై 3న ఏటీఎస్ చేతికి 8మంది ఉగ్రవాదులు చిక్కారు. ఆ ఎనిమిది మంది ముష్కరులను విచారించగా ఈ ఐదుగురి పేర్లు బయటకొచ్చాయి. నిందితుల్లో ఒకరుక్రూడ్‌బైమ్ బాంబును తయారుచేసి, పరీక్షించేందుకు విఫలయత్నంచేసినట్లు ఏటీఎస్ అధికారులు తెలిపారు.

# సింధుజలాల ఆర్బిట్రేషన్ ఖర్చు రూ.5.2 కోట్లు

### ఈమొత్తం పాకిస్థాన్‌కు అదనపుభారం అని యోచన



**ఇస్లామాబాద్,జులై 17:**భారత్‌పై అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సంస్థను ఆశ్రయించిన పాకిస్థాన్‌కు ఇప్పుడు అదే కేసు భారంగా మారింది. సింధు జలాల ఒప్పందానికి సంబంధించిన వివాదంలో భారత్ విచారణను బహిష్కరించడంతో, మధ్యవర్తిత్వ ప్రక్రియ ఆగిపోకుండా ఉండేందుకు పాకిస్థానే రెండు దేశాల ఖర్చును భరిస్తోంది. ఇప్పటి వరకు ఈ ప్రక్రియ కోసం ఆరులక్షల డాలర్లకు పైగా అంటే సుమారు రూ.5.2కోట్లకు పైగా వెచ్చించినట్లు నివేదికలు వెల్లడించాయి. విచారణ కొనసాగుతున్న కొద్దీ ఈభారం మరింత పెరిగే అవకాశం ఉందని చెబుతున్నాయి. సింధు జలాల ఒప్పందం ప్రకారం వివాదాలు తలెత్తితే మధ్యవర్తిత్వ వ్యయాన్ని భారత్, పాకిస్థాన్ సమానంగా భరించాలి. అయితే 2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. ఉగ్రవాదానికి పాకిస్థాన్ పూర్తిగా చెక్ పెట్టే వరకు సింధు జలాల ఒప్పంద అమలును నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అదే సమయంలో ఈ వివాదానికి సంబంధించిన మధ్యవర్తిత్వ ప్రక్రియ నుంచి కూడా తప్పుకొంది. కిషన్‌గంగా, రాట్లే జలవిద్యుత్ ప్రాజెక్టులపై పాకిస్థాన్ పర్మినెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌ను ఆశ్రయించింది. ఈ ప్రాజెక్టుల రూపకల్పన ఒప్పందానికి విరుద్ధమని ఇస్లామాబాద్ వాదిస్తోంది. కానీ ఇది సాంకేతిక అంశమని, ఇలాంటి వివాదాలను కోర్టు కాకుండా తటస్థ నిపుణుడే పరిశీలించాలని భారత్ మొదటి నుంచీ చెబుతోంది. రెండు వ్యవస్థలు ఒకేసారి నడవడం ఒప్పంద నిబంధనలకు విరుద్ధమని కూడా స్పష్టం చేసింది. అంతర్జాతీయ మధ్యవర్తిత్వ నిబంధనల ప్రకారం ఒక పక్షం హాజరు కాకపోయినా ట్రైబ్యునల్‌కు అధికార పరిధి ఉందని భావిస్తే విచారణ కొనసాగించవచ్చు. అదే కారణంతో పర్మినెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ పాకిస్థాన్ పిటిషన్‌పై విచారణ కొనసాగిస్తోంది. ఈ ట్రైబ్యునల్ చట్టబద్ధంగా ఏర్పడలేదని భారత్ చెబుతోంది. అందువల్ల ఆ కోర్టు ఇచ్చే ఎలాంటి తీర్పునూ తాము గుర్తించబోమని ఇప్పటికే స్పష్టం చేసింది. భారత్ విచారణకు హాజరు కాకపోయినా కేసును కొనసాగించాలంటే మొత్తం ఖర్చును పాకిస్థానే భరించాల్సి వస్తోంది. అందుకే తన వాటాతో పాటు భారత్ చెల్లించాల్సిన మొత్తాన్నీ ఇస్లామాబాద్ చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రూ.5.2 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు సమాచారం. విచారణ ఇంకా కొనసాగితే ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికే పాకిస్థాన్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి 7 బిలియన్ డాలర్ల సహాయ ప్యాకేజీపై ఆధారపడుతోంది. పన్నుల పెంపు, సబ్సిడీల కోత, అప్పుల నియంత్రణ వంటి కఠిన షరతుల మధ్య ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తోంది. ఇలాంటి సమయంలో మధ్యవర్తిత్వ ఖర్చు కూడా పెరగడం పాకిస్థాన్‌పై అదనపు భారంగా మారింది.

# అంతరిక్షంలోకి వందేమాతరం సందేశం

**న్యూఢిల్లీ,జులై 17:** భారత అంతరిక్ష ప్రయాణంలో మరో భావోద్వేగ క్షణం చోటు చేసుకోనుంది. ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా చేతితో రాసిన వందేమాతరం సందేశం ఇప్పుడు అంతరిక్షంలోకి వెళ్లబోతోంది. హైదరాబాద్‌కు చెందిన ప్రైవేటు స్పేస్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన విక్రమ్1 టెస్ట్ ఫ్లైట్1 మిషన్‌తో ఈ ప్రత్యేక పోస్టుకార్డు ప్రయాణించనుంది. రేపు ఈ ప్రయోగం జరగనుంది. స్కైరూట్ తెలిపిన వివరాల ప్రకారం మోదీ రాసిన పోస్టుకార్డుతో పాటు సంస్థ ఉద్యోగులు, పెట్టుబడిదారులు, విధాన నిర్ణేతలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రేయోభిలాషులు చేతితో రాసిన సందేశాలను కూడా రాకెట్‌లో పంపనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి మిషన్ ఆగమన్ అని పేరు పెట్టారు. భారత ప్రైవేటు అంతరిక్ష రంగానికి లభిస్తున్న మద్దతుకు ఇవి ప్రతీకగా నిలుస్తాయని సంస్థ వెల్లడించింది. స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన తొలి ఆర్బిటల్ లాంచ్ వెహికల్ విక్రమ్1. దీని ద్వారా స్వదేశీ సాంకేతిక సామర్థ్యాన్ని నిరూపించడంతో పాటు వాణిజ్య అంతరిక్ష రంగంలో భారత్‌కు మరింత గుర్తింపు తీసుకురావాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. భారత భూభాగం నుంచి వెళ్లనున్న తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్‌గా కూడా ఇది చరిత్ర సృష్టించనుంది. ఈ రాకెట్‌లో జ్ఞాపికలతో పాటు పలు సాంకేతిక ప్రదర్శన పేలోడ్‌లను కూడా పంపుతున్నారు. గ్రాహ్ స్పేస్, కాస్మోసర్వ్, డీక్యూబ్డ్, స్కైరూట్ రూపొందించిన స్కోప్ పేలోడ్‌లు ఇందులో ఉన్నాయి. అలాగే కాస్మిక్ బ్లూమ్ పేరుతో రూపొందించిన కళాఖండం, మైక్రో ఆర్ట్ పేలోడ్‌ను కూడా అంతరిక్షంలోకి తీసుకెళుతున్నారు. ఈనెల 18న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం తొలి ప్రయోగ వేదిక నుంచి విక్రమ్1 ప్రయోగం జరగనుంది. ఈ ప్రయోగానికి అవసరమైన గగనతల, సముద్ర అనుమతులు ఇప్పటికే లభించినట్లు స్కైరూట్ వెల్లడించింది.

# అధ్యక్ష ఎన్నికల్లో చైనా జోక్యం: ట్రంప్..లేదన్న చైనా






**చైనా,జులై 17:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆరోప ణలను చైనా ప్రభుత్వం పూర్తిగా ఖండించింది. 2020 అధ్యక్ష ఎన్ని కల సమయంలో తనను ఓడించడానికి చైనా భారీ డేటా హ్యాకింగ్‌కు పాల్పడిందంటూ ట్రంప్ చేసిన వాదనలు ఆధారం లేనివి, దురుద్దేశపూర్వకమైనవి అని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి స్పష్టం చేశారు. తాము అమెరికా ఎన్నికల్లో ఎప్పుడు తలదూర్చలేదని, భవిష్యత్‌లోను జోక్యం చేసుకోమని చైనా దౌత్య కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. తప్పుడు ఆరోపణలతో అమెరికా చైనాను అప్రతిష్ట పాలు చేయాలని చూస్తున్నదని ఆరోపించారు. వారి దేశంలో జరిగే ఎన్నికల్లో జోక్యం చేసుకునే ఆసక్తి ఏమాత్రం లేదని చైనా స్పష్టం చేసింది. అమెరికా దేశాధ్యక్ష ఎన్నికల్లో డ్రాగన్ దేశం చైనా జోక్యం చేసుకున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు 2020 దేశాధ్యక్ష ఎన్నికల్లో చైనా జోక్యం చేసుకున్నదని, అమెరికా ఓటింగ్ విధానం తీవ్ర ప్రభావానికి గురైందని, అయితే ఓటర్లను మార్చిన అంశంపై మాత్రం ఆయన క్లారిటీ ఇవ్వలేదు. ఎన్నికల ఫలితాలను కూడా మార్చి నట్లు ట్రంప్ నేరుగా పేర్కొనలేదు. వైట్‌హౌజ్ నుంచి ఆయన మాట్లాడుతూ ఓటింగ్ ఫ్రాడ్ జరిగినట్లు ట్రంప్ పేర్కొన్నారు. కానీ దానికి సంబంధించిన ఆధా రాలను మాత్రం ఆయన స్పష్టంగా వెల్లడించలేదు. 2020 దేశాధ్యక్ష ఎన్నికల్లో జరిగిన హోరాహోరీ పోరులో జో బైడెన్ చేతిలో ట్రంప్ ఓటమి పాలయ్యారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్, బ్యాలెట్ కౌంటింగ్ వ్యవస్థల్లో అక్రమాలు జరిగినట్లు వైట్‌హౌజ్ సుమారు నాలుగు సెక్షన్ల డాక్యుమెంట్లను రిలీజ్ చేసింది. అమెరికా ఓటరు డేటాను చైనా దుర్వి నియోగం చేసినట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇవి పూర్తిగా నిరాధా రమైన ఆరోపణలు అని చైనా ట్రంప్ వ్యాఖ్యలను కొట్టిపారేసింది.

# జాతీయ స్థాయి మహిళా షూటర్ అదృశ్యం

### హౌరా స్టేషన్ సిసిటివిలో చివరిసారిగా కనిపించిన 15 యేళ్ల బాలిక కోసం గాలింపు






**కోల్‌కతా,జులై 17:** పశ్చిమ బెంగాల్‌లో 15 ఏళ్ల జాతీయ స్థాయి షూటర్ అదృశ్యమైన ఘటన కలకలం రేపుతోంది. హౌరాకు చెందిన దమయంతి సేన్ అనే బాలిక గురువారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన తర్వాత కనిపించకుండా పోవడంతో పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. జాతీయ జట్టు ట్రయల్స్‌కు ఎంపికైన దమయంతి రాష్ట్ర షూటింగ్ వర్గాల్లో ప్రతిభావంతురాలిగా గుర్తింపు పొందింది. హౌరాలోని ఉమాచరణ్ భట్టాచార్జీ లేన్‌లో నివసిస్తున్న దమయంతి గురువారం మధ్యాహ్నం ఇంటికి అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు బయటకు వెళ్లింది. అయితే చాలా సేపటికీ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు స్నేహి తులు, షూటింగ్ సహచరులు, బంధువుల వద్ద ఆరా తీశారు. ఎలాం టి సమాచారం లభించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో అదృశ్యమైనట్లు ఫిర్యాదు చేశారు.పోలీసుల దర్యాప్తులో భాగంగా హౌరా రైల్వే స్టేషన్ సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించగా, గురువారం ఆమె నాలుగో, ఐదో ప్లాట్‌ఫారమ్‌ల మధ్య సంచరిస్తున్న దృశ్యాలు నమోదయ్యాయి. ప్రస్తుతం అదే ఆమె చివరిసారిగా కనిపించిన నిర్ధారిత ఆనవాళ్లుగా అధికారులు పేర్కొన్నారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ఆమె ఆ తర్వాత ఎటు వెళ్లిందనే అంశంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దమయంతి తల్లి సోషల్ మీడియాలో చేసిన పోస్టులో, 'ఈ రోజు ఉదయం 10 గంటల సమయంలో హౌరా రైల్వే స్టేషన్‌లోని 4, 5వ ప్లాట్‌ఫారమ్‌ల వద్ద నా కుమార్తె దమయంతి సేన్ చివరిసారిగా కనిపించింది. అప్పటి నుంచి ఆమె ఆచూకీ తెలియడం లేదు. ఆమె గులాబీ రంగు హాఫ్ టీషర్ట్, హాఫ్ ప్యాంట్ ధరించి ఉంది. ఆమె గురించి ఎవరికైనా సమాచారం తెలిసినా లేదా కనిపించినా వెంటనే క్రింద ఇచ్చిన ఫోన్ నంబర్‌కు సమాచారం అందించండి'అని విజ్ఞప్తి చేశారు.

## నదుల అనుసంధానంతో ఉనికిని కోల్పోతున్నాం: గిరిజనుల తీవ్ర నిరసన

**భోపాల్,జులై 17:** గిరిజన ప్రజలు ముఖ్యంగా మహిళలు గత కొన్ని రోజులుగా వినూత్నంగా నిరసన చేస్తున్నారు. దేశంలోని తొలి నదుల అనుసంధాన ప్రాజెక్ట్ వల్ల తమ ఉనికి కోల్పోతున్నట్లు ఆందోళన చెందుతున్నారు. మెడకు ఉరితాళ్లు తగిలించుకోవడంతో పాటు చితిపై పడుకుని, నడుం లోతు నీటిలో నిల్చొని నిరసన తెలుపు తున్నారు. తమ సమస్యలు. డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశంలోని తొలి నదుల అనుసంధాన కార్యక్రమం ఊపందుకున్నది. రూ.44,605కోట్ల వ్యయంతో కెన్‌బెత్వా నదీ అనుసంధాన ప్రాజెక్ట్ చేపడుతున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఛతర్‌పూర్ జిల్లాకుచెందిన గిరిజనులు ఈ ప్రాజెక్ట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వ్యవసాయ భూములు, అడవులు, నీటి వనరులు, జీవనోపాధి, సాంస్కృతిక గుర్తింపును తాము కోల్పోతున్నట్లు ఆందోళన చెందు తున్నారు. పూర్తి నష్టపరిహారం చెల్లించకుండా తమ భూములను స్వాధీనం చేసుకున్నారని, ఆందోళన చేస్తున్న తమపై తప్పుడు కేసులు పెడుతున్నారని, పలుకుటుంబాలను అధికారిక పునరావాస జాబితాల నుంచి మినహాయించినట్లు ఆరోపించారు. మరోవైపు భూములు కోల్పో వడం, పునరావాసం, నష్ట పరిహారం వంటి డిమాండ్ల కోసం జై కిసాన్ ఆర్గనైజేషన్ నాయకుడు అమిత్ భట్నాగర్ నేతృత్వంలో ఈప్రాంత గిరిజనులు గత కొన్ని రోజులుగా వినూత్నం గా నిరసనలు చేస్తున్నారు. ఈ ప్రాంత గిరిజనుల ఆందోళనలు, నిరసనలకు ప్రతిపక్ష పార్టీలు తమ మద్దతు తెలిపాయి. అయితే గిరిజనుల ఆరోపణలను అధికారులు ఖండిస్తున్నారు. అలాగే వారితో చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు, వారి డిమాండ్లు నెరవేర్చేం దుకు ప్రయత్నిస్తామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.







# ఇరాన్‌పై భారీగా అమెరికా బాంబుదాడులు

### చాబహార్ టవర్ ధ్వంసం, ముగ్గురు మృతి

**టెహ్రాన్, జులై 17:** ఇరాన్‌లోని పౌర మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకొని అమెరికా ఆరో రోజు రాత్రి దాడులు చేసింది. దీంతో పలు నగరాల్లో కీలక మార్గాలు దాదాపు మూసుకుపోయాయి. దేశంలోని దక్షిణ ప్రాంతంలో దీవులు, నగరాలపై అమెరికా బాంబుల వర్షం కురిపించింది. అహ్వాజ్, ఖేష్మ్, దాష్తి, సిరిక్, బందర్ ఈ లెంగేలో భారీగా పేలుళ్లు వినిపించాయి. బందర్ ఈ ఖమీర్‌లో రెండు వంతెనలు ధ్వంసమయ్యాయి. బందర్ అబ్బాస్‌లో పేలుళ్లు వినిపించాయి. హార్ముజ్ ప్రావిన్స్‌లో రోడ్డు రైల్వే నెట్‌వర్క్‌ను అమెరికా లక్ష్యంగా చేసుకుంది. ఇక ఇరాన్ షహర్‌లో ఎయిర్‌పోర్టుపై దాడి చేసింది. దీంతో నగరంలో విద్యుత్తు సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడింది. ఇక్ కిష్ ద్వీపంలో దాడులతో అక్కడ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అమెరికా దాడుల్లో ముగ్గురు చనిపోయినట్లు ఇరాన్ వెల్లడించింది. చాబహార్‌లోని మారిటైమ్ కంట్రోల్ టవర్‌పై మూడోసారి అమెరికా దాడి చేసింది. మరోవైపు తాజా విడత దాడులు ముగిశాయని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈదాడుల్లో ఫైటర్‌జెట్లు, డ్రోన్లు, యుద్ధనౌకలను వినియోగించినట్లు వెల్లడించింది. రక్షణ, లాజిస్టిక్స్,నిఘా, మారిటైమ్ సామర్థ్యాలను తాము దెబ్బతీసినట్లు తెలిపింది. ప్రస్తుతం పశ్చి మాసియాలో దాదాపు 50,000 అమెరికా మిలిటరీ సిబ్బంది పనిచేస్తున్నట్లు చెప్పింది. మరోవైపు అమెరికా దాడులకు ప్రతిస్పందనగా ఖతార్,బహ్రెయిన్‌పైఇరాన్‌క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది.

**కుప్పకూలిన చాబహార్ టవర్**

అమెరికా దళాలు పదేపదే దాడులు చేయడంతో చాబహార్ రేవు తీవ్రంగా దెబ్బతిన్నది. అక్కడ ఉన్న మారిటైమ్ వాచ్‌టవర్‌పై మూడుసార్లు దాడులు చేయడంతో అది కుప్పకూలింది. దీనికి సంబంధించిన ఫొటోను అమెరికా రక్షణమంత్రి పీట్ హెగ్సెత్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. భారత్‌నుంచి అఫ్ఘానిస్థాన్, మధ్య ఆసియా దేశాలకు ఈ పోర్టు మార్గం అత్యంత కీలకమైనది.

## 24గంటల్లో హార్ముజ్‌ను దాటింది మూడు నౌకలే!



**టెహ్రాన్, జులై 17:** అమెరికా–ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. దీంతో హార్ముజ్ జలసంధిలో నౌకల రవాణాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. 24 గంటల వ్యవధిలో ఈ మార్గం నుంచి కేవలం మూడు నౌకలే ప్రయాణించాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. బుధవారం 11నౌకలు హార్ముజ్‌ను దాటగా, గురువారం ఆ సంఖ్య మూడుకు పడిపోయినట్లు షిప్పింగ్ డేటా వెల్లడించింది. ఇరాన్ సంబంధిత నౌకలపై అమెరికా దిగ్బంధనం, వరుస దాడుల నేపథ్యంలో చాలా నౌకలు తమ ప్రయాణాన్ని నిలిపి వేసుకుంటున్నాయని తెలిపింది. కొన్ని నౌకలు హార్ముజ్ నుంచి యూటర్న్ తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నాయని పేర్కొంది. కాగా మిరాన్ అనే ఇంధన ట్యాంకర్, ఎల్పీజీని మోసుకొస్తున్న నోరిటీ అనే నౌక ఇరాన్ నిర్దేశించిన మార్గంలో హార్ముజ్‌ను దాటినట్లు షిప్ ట్రాకింగ్ సంస్థ కెప్లెర్ వెల్లడించింది. అయితే, గల్ఫ్ ఆఫ్ ఒమన్ వద్ద అమెరికా వాటిని అడ్డుకున్నట్లు పేర్కొంది. ఇక, ఇరాక్ ఇంధనంతో వెళ్తోన్న మరో నౌక కూడా గల్ఫ్ నుంచి వెనక్కి మళ్లినట్లు తెలుస్తోంది.

**మరో నౌకపై దాడి:** ఇదిలా ఉండగా ఒమన్ తీరానికి 19 నాటికల్ మైళ్ల దూరంలో ఓ ట్యాంకర్‌పై దాడి జరిగినట్లు యుకె మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ ఏజెన్సీ వెల్లడించింది. గుర్తుతెలియని క్షిపణి.. నౌకను తాకినట్లు పేర్కొంది. అయితే, ఆ ట్యాంకర్ వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ ఘటనలో నౌకలోని సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు, అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ కూడా భీకరంగానే విరుచుకుపడుతోంది. జోర్డాన్‌లో అమెరికా యుద్ధ విమానాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జిసి వెల్లడించింది. ఉత్తర ఇరాక్‌లోని కుర్దిష్ అసమ్మతి గ్రూప్‌పై టెహ్రాన్ దాడి చేసింది. ఈ ఘటనలో 9 మంది మరణించినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు.

# సంక్షిప్త వార్తలు

## తక్కువ కరెంటు వినియోగించండి: ప్రజలకు ఇరాన్ వినతి



**టెహ్రాన్, జులై 17:**పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనకరంగా మారుతున్నాయి. అమెరికా–ఇరాన్ పరస్పరదాడులతో ఆ ప్రాంతం భగ్గుమంటోంది. తాజాగా ఇరాన్ చేసిన ప్రకటన అక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. తమ విద్యుత్ మౌలిక సదుపాయాలపై అమెరికా దాడులు చేసినట్లు ఇరాన్ ధ్రువీకరించింది. విద్యుత్ తక్కువగా వాడాలని దేశ పౌరులను కోరింది. ఈ మేరకు ఆ దేశ విద్యుత్ శాఖ వెల్లడించింది. ఇరుదేశాల మధ్య ఇటీవల మరోసారి ఉద్రిక్తతలు చెలరేగిన తర్వాత విద్యుత్ మౌలిక సదుపాయాలపై అమెరికా దాడులు చేసినట్లు ఇరాన్ అంగీకరించడం ఇదే తొలిసారి. ముఖ్యంగా దాడుల తీవ్రత అధికంగా ఉన్న దక్షిణప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరాన్ ప్రభుత్వం కోరింది.

## దేశంలో సత్వరమే ప్లాస్టిక్ నోట్ల కరెన్సీ: ఆర్బీఐ

**ముంబయి,జులై 17:**దేశంలో పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టే దిశగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ కసరత్తు చేస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ పైలట్ ప్రాజెక్టును త్వరలోనే ప్రారంభించి, 2027 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. తొలి దశలో భాగంగా రూ.10, రూ.20 వంటి తక్కువ ముఖ విలువ కలిగిన నోట్లతో ఈ ప్రయోగాన్ని ప్రారంభించాలని ఆర్బీఐ యోచిస్తోంది. ప్రస్తుతం చలామణిలో ఉన్న కాగితపు నోట్లను రద్దు చేయకుండానే, దశలవారీగా ఈ కొత్త పాలిమర్ నోట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు.

## కేదార్‌నాథ్‌యాత్రలో భారీ వర్షాలు, విరిగిపడిన కొండచరియలు



**రుద్రప్రయాగ్,జులై 17:** కుండపోత వర్షాల కారణంగా కేదార్‌నాథ్ పాదయాత్ర మార్గంలో గౌరికుండ్‌కు వెళ్లే దారిలో పలుచోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా అధికారులు కేదార్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతం శిథిలాలను తొలగించే పనులు అధికారులు చేపట్టారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించి, ప్రయాణ మార్గం సురక్షితమని తెలిపిన తరువాతే యాత్ర ప్రారంభమవుతుంది. పనులు పూర్తయ్యేవరకు యాత్రికులు అప్రమత్తంగా ఉండాలని రుద్రప్రయాగ్ జిల్లా విపత్తు నిర్వహణ అధికారి రాజ్వార్ సూచించారు.

## నీట్ పేపర్ లీక్ కేసు: సిబిఐకి ఢిల్లీ కోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ, జులై 17:** నీట్ యుజి పేపర్ లీక్ కేసులో అరెస్టయిన దినేష్ బివాల్, వికాస్ బివాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లపై స్పందన తెలియజేయాలని రౌస్‌అవెన్యూ కోర్టు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ)ని కోరింది. ఈ అంశంపై సమాధానం, వాదనల కోసం విచారణ జులై 23కి వేసింది. ప్రత్యేక సిబిఐ న్యాయమూర్తి అజయ్ గుప్తా సిబిఐకి నోటీసు జారీ చేసి వారి స్పందనను కోరారు. నిందితుల తరపున న్యాయవాది ఎ.పి. సింగ్ హాజరుకాగా, సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నీతూసింగ్ నోటీసును స్వీకరించి, సమాధానం దాఖలు చేయడానికి సమయం కోరారు. దీంతో వారం రోజుల సమయమిచ్చింది.

## పట్టాలు దాటుతున్న స్కూల్‌వ్యాన్‌ను ఢీకొన్న రైలు: ముగ్గురు మృతి



**కోల్‌కతా,జులై 17:** రైల్వే క్రాసింగ్ వద్ద గేటు వేయకపోవడంతో స్కూల్ వ్యాన్ పట్టాలు దాటేందుకు ప్రయత్నించింది. ఇంతలో వేగంగా వచ్చిన రైలు దానిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులతో సహా ముగ్గురు మరణించారు. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో కర్ణసుబర్ణ రైల్వే స్టేషన్ సమీపంలోని లెవల్ క్రాసింగ్ వద్ద గోవిందాపూర్ రైల్ గేటు తెరిచి ఉన్నది. 10మంది పిల్లలతో వెళ్తున్న బెర్హంపూర్‌లోని స్కూల్‌వ్యాన్ రైలు పట్టాలను దా టేందుకు ప్రయత్నించింది. ఇంతలో వేగంగా వచ్చిన లోకల్ రైలు దానిని ఢీకొట్టింది.

# మెస్సీ మ్యాజిక్ ఫైనల్లోనూ కొనసాగేనా?

## చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగుతున్న అర్జెంటీనా * వరుసగా రెండో కప్‌తో చరిత్ర సృష్టించే దిశగా మెస్సీ సేన




**అట్లాంటా, జులై 17:** సాకర్ వరల్డ్‌కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగుతోంది. వరుసగా రెండో కప్ అందుకోవడంపై దృష్టి సారించింది. ఫైనల్లో యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్ తో తలపడనుంది. ఫైనల్లోనూ నెగ్గి చరిత్ర సాధించాలని మెస్సీ సేన పట్టుదలతో ఉంది. అట్లాంటా వేదికగా జరిగిన రెండో సెమీఫైనల్లోనూ ఇంగ్లాండ్‌ను చివరి నిమిషాల గోల్స్‌తో అర్జెంటీనా చిత్తుచేసింది. బ్రెజిల్ తర్వాత వరుసగా రెండు సార్లు ప్రపంచకప్ గెలిచిన జట్టుగా రికార్డు సృష్టించే దిశగా అర్జెంటీనా ఫైనల్లోకి దూసుకెళ్లింది. క్వార్టర్ ఫైనల్, సెమీఫైనల్లో మెస్సీని ఆపడంపైనే ప్రత్యర్థి జట్లు దృష్టి పెట్టగా, అర్జెంటీనా అదే అవకాశంగా మల్చుకుని గెలుపొందింది. వరుసగా రెండో ఫైనల్ సమరానికి సిద్ధమైంది.

**ఇంగ్లాండ్ ఆధిక్యం చాటినా..**

ఫుట్‌బాల్‌లో చిరకాల ప్రత్యర్థుల మధ్య జరిగిన సెమీఫైనల్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. దీంతో తొలిఅర్ధభాగం గోల్ లెస్‌గా ముగిసింది. 55వ నిమిషంలో ఆంథోనీ గోర్డాన్ ఇంగ్లాండ్‌కు మెరుపు గోల్ అందించి ఆ జట్టును 1-0తో ఆధిక్యంలో నిలిపాడు. మ్యాచ్ చివరి దశకు వచ్చే వరకు కూడా అర్జెంటీనా గోల్స్ సమం చేయడంలో విఫలమవడంతో అందరూ ఇంగ్లాండ్ గెలుస్తుందని భావించారు. ఇంగ్లాండ్ శిబిరంలో సంబరాలు కూడా మొదలయ్యాయి. 1966 తర్వాత తొలిసారి వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరువయ్యామని ఇంగ్లాండ్ ప్లేయర్లు కూడా అతివిశ్వాసానికి పోయారు.

**కొంపముంచిన అతి**

గోల్ కొట్టిన తర్వాత ఇంగ్లాండ్ చేసిన తప్పిదమే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసింది. రెండో గోల్ కోసం ప్రయత్నించి అర్జెంటీనాను కోలుకోలేని దెబ్బ తీయాల్సింది పోయి, ఇంగ్లాండ్ ఆటగాళ్లు డిఫెన్స్‌తో కాలయాపన చేయాలని చూశారు. బంతిని తమ ఆధీనంలో ఉంచుకుని మ్యాచ్‌ను ముగించాలనే అతి జాగ్రత్తతో ఇంగ్లాండ్ ఆట బెడిసికొట్టింది. ఇక్కడే మరోసారి డిఫెండింగ్ ఛాంపియన్ అద్భుతం చేసింది.

**మెస్సీ మ్యాజిక్, మెరుపు గోల్స్**

గత మ్యాచ్‌ల్లోలాగే చివరి నిమిషం గోల్స్‌తో చెలరేగింది. మెస్సీతో పాటు కోచ్ థామస్ టుచెల్ పన్నిన వ్యూహాలు అద్భుతంగా పనిచేశాయి. గోల్ వెనుకబడినప్పటికీ అర్జెంటీనా తమ ఆట తీరును మార్చలేదు. మైదానంలో తన ఆలోచనలు, వ్యూహాలతో మ్యాచ్‌ను శాసించగలనని మెస్సీ మరోసారి నిరూపించాడు. మెస్సీని గోల్స్ చేయకుండా ఆపగలిగింది కానీ, అతను మ్యాచ్‌ను నడిపించకుండా ఇంగ్లాండ్ అడ్డుకోలేక పోయింది. 85వ నిమిషంలో మెస్సీ ప్లానింగ్‌తో ఎంజో ఫెర్నాండెజ్ గోల్ చేశాడు. ఇక ఇంజూరీ టైమ్‌లో మెస్సీ మరో మ్యాజిక్ పాస్‌తో ఇంగ్లాండ్ డిఫెన్స్‌ను గందరగోళంలో పడేస్తూ వచ్చిన ఆ బంతిని లౌటారో మార్టినెజ్ గోల్‌గా మలిచాడు. మెస్సీ గత రెండు మ్యాచ్‌లలో స్వయంగా గోల్ చేయకపోయినా, సహచరులకు అసిస్ట్‌లు అందించి మ్యాచ్ డిసైడర్‌గా నిలిచాడు. అర్జెంటీనా కేవలం లియోనెల్ మెస్సీపైనే ఆధారపడే జట్టు కాదని... ఫెర్నాండెజ్, మార్టినెజ్, అల్వారెజ్ వంటి యువ ఆటగాళ్లతో కూడిన ఛాంపియన్ల సైన్యమని గత మ్యాచ్‌లతో స్పష్టమైంది.

**ఛాంపియన్ టీమ్**

ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ తన స్థాయికి తగ్గ ఆటతీరుతో చెలరేగుతూ ఫైనల్ వరకు వచ్చింది. దాదా మ్యాచ్‌ల్లో ప్రత్యర్థి జట్టు ఆధిక్యం చాటినా చివరి కొన్ని నిమిషాల్లో ఛాంపియన్ ఆటతీరుతో గెలుస్తూ వస్తోంది. రౌండ్32లో కేప్ వెర్డే, ఆతర్వాత ఈజిప్ట్, క్వార్టర్ ఫైనల్లో స్విట్జర్లాండ్ జట్లు అర్జెంటీనాను గట్టిగానే ఢీకొట్టాయి. కానీ ఒత్తిడిని ఎలా జయించాలో తెలిసిన అర్జెంటీనా ప్రతిసారీ విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లోనూ అదే పునరావృతమవుతే మాత్రం అర్జెంటీనాకు రెండో కప్ ఖాయం.





## జపాన్ ఓపెన్ సెమీస్‌లో సింధు

### ఈసీజన్‌లో మూడో సెమీస్ * పత్యర్థి వాకోవర్

**టోక్యో, జులై 17:** భారత ఏస్ షట్లర్ పీవీ సింధూ... జపాన్ ఓపెన్ సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో జపాన్ ప్లేయర్ నోజోమి ఒకుహరాతో పీవీ సింధు తలపడాల్సి ఉంది. అయితే గాయంతో కుహర వైదొలగడంతో సింధుకు వాకోవర్ లభించింది. దీంతో తొలిసారి జపాన్ ఓపెన్‌కు చేరుకుంది. ఈ సీజన్‌లో సింధూకు ఇది మూడో సెమీఫైనల్. దీనికి ముందు మలేషియా సూపర్100, ఆస్ట్రేలియా సూపర్ 500 ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీల్లో సెమీస్ వరకు వెళ్లింది. కాగా 2023 డెన్మార్క్ ఓపెన్ తర్వాత మళ్లీ మూడేళ్లకు సూపర్ 750 ఓపెన్ బ్యాడ్మింటన్ సెమీఫైనల్ చేరింది. రెండుసార్లు ఒలింపిక్ మెడలిస్ట్ అయిన సింధూ... సెమీఫైనల్లో చైనాకు చెందిన చెన్ యుఫెతో తలపడనుంది. సింధూ, యు ఫె ముఖాముఖిలో 6-8 తో ఉంది. సింధూ సెమీఫైనల్లో యు ఫైపై గెలుపొందితే జపాన్ ఓపెన్ లో ఫైనల్ చేరిన తొలి భారత షట్లర్‌గా సింధూ నిలవనుంది. కాగా భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీకి ప్రి క్వార్టర్ ఫైనల్లో చుక్కెదురైంది. ధృవ్ కపిల, తనీషా క్రాస్టో జోడీ 20-22, 17-21తోవరుస గేమ్‌ల్లో చైనా జోడీ చేతిలో పరాజయం పొందింది.

## విండీస్ దిగ్గజం గ్యారీ సోబర్స్ కన్నుమూత



**బార్బడోస్, జులై 17:** వెస్టిండీస్ దిగ్గజ ఆల్‌రౌండర్ సర్ గ్యారీ సోబర్స్(89) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత ఆరోగ్య సమస్యలతో బార్బడోస్‌లోని తన స్వగృహంలో మృతిచెందారు. క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా, అత్యంత ప్రతిభావంతుడైన క్రికెటర్‌గా సోబర్స్ పేరు గాంచారు. ఎడమచేతి వాటం పేస్‌తో పాటు ఆర్థడాక్స్, రిస్ట్‌స్పిన్ బౌలింగ్ కూడా సోబర్స్ చేయగలరు. 16వ ఏట ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ప్రవేశించిన సోబర్స్.. 1954 నుండి 1974 మధ్య వెస్టిండీస్ తరఫున 93 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి 57.78 సగటుతో 8032 పరుగులు సాధించారు. అలాగే 34.03 సగటుతో 235 వికెట్లు పడగొట్టారు. 1958లో పాకిస్థాన్‌పై 365 పరుగులు చేశాడు. ఈ రికార్డును 1994లో బ్రియాన్ లారా అధిగమించాడు. కౌంటీల్లో మాల్కం నాష్ బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు కొట్టిన తొలి క్రికెటర్‌గా నిలిచాడు. పురుషుల క్రికెట్‌లో ఐసీసీ ఇచ్చే అత్యున్నత వార్షిక పురస్కారం సర్ గార్ఫీల్డ్ సోబర్స్ అవార్డు ఆయన గౌరవార్థం పెట్టబడింది. ఈ పురస్కారం అన్ని ఫార్మాట్లలో పురుషుల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాడిని అందజేస్తారు. సోబర్స్ మృతి పట్ల ఐసీసీ, బీసీసీఐతో పాటు పలువురు క్రికెటర్లు సంతాపం తెలిపారు.

## రోహిత్ రిటైర్మెంట్ పక్కానా?



**లండన్, జులై 17:** ఇంగ్లాండ్‌తో లార్డ్స్ వేదికగా జరిగే మూడో వన్డేనే హిట్‌మ్యాన్ రోహిత్‌శర్మకు చివరి మ్యాచ్ కానుందని, అతని రిటైర్మెంట్ పక్కా అన్న వార్తలు మీడియాలో షికారు చేస్తున్నాయి. రోహిత్ రిటైర్మెంట్ సందర్భాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు అతని తల్లిదండ్రులు గురునాథ్ శర్మ, తల్లి పూర్ణిమ శర్మ లండన్‌కు చేరుకున్నారని తెలుస్తోంది. అంతర్జాతీయ క్రికెట్‌లో తన భవిష్యత్తుకు సంబంధించిన ఈ విషయంపై రోహిత్‌కు ముందే అవగాహన ఉందని, అందుకే తన ఫేర్‌వెల్ మ్యాచ్ సమయంలో కుటుంబ సభ్యులు స్టేడియంలో ఉండేలా ఏర్పాట్లు చేసుకున్నాడని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే దాదాపు రెండు దశాబ్దాల పాటు సాగిన ఈ రోహిత్ కెరీర్‌లో ఈ పరిణామం అత్యంత భావోద్వేగంతో ఉండడం ఖాయం.

2027 వన్డే ప్రపంచ కప్ దృష్ట్యా భవిష్యత్తు ప్రణాళికలను పరిగణనలోకి ఉంచుకొని, ఇంగ్లాండ్ పర్యటన తర్వాత వన్డే ఫార్మాట్‌లో రోహిత్‌ను ఎంపిక చేయకూడదని బీసీసీఐ సెలక్షన్ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని రోహిత్‌కు మేనేజ్‌మెంట్ ఇప్పటికే వివరించిందని సమాచారం. 2027 వన్డే వరల్డ్ కప్ ప్లాన్స్ లో తన పేరు లేదని, ఆ టోర్నీ కోసం యువ క్రికెటర్లను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని భావిస్తున్నట్లు చెప్పారని తెలిస్తోంది. అయితే దీనిపై అటు బీసీసీఐ నుంచి కానీ, ఇటు రోహిత్ శర్మ నుంచి గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన లేదు. ఈ ప్రచారాలకు లార్డ్స్‌లో ఆదివారం జరిగే మూడో వన్డేలో సమాధానం దొరికే ఛాన్స్ ఉంది.

## విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టిన జో రూట్



**కార్డిఫ్, జులై 17:** రెండో వన్డేలో ఇంగ్లాండ్‌కు విజయాన్ని అందించిన జో రూట్..విరాట్ కోహ్లీ రికార్డును అధిగమించాడు. ఛేజింగ్‌లో అజేయంగా 99 పరుగులతో నిలిచి రెండో వన్డేలో ఇంగ్లాండ్‌కు 4 వికెట్ల విజయాన్ని అందించాడు. ఈ క్రమంలో వన్డే లక్ష్యఛేధనలతో జో రూట్ 2వేల పరుగులకు పైగా చేసి.. అత్యధిక సగటు కలిగిన ప్లేయర్‌గా నిలిచాడు. విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరాడు. ఈ జాబితాలో టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని అగ్రస్థానంలో ఉన్నాడు. ధోని 75 ఇన్నింగ్స్‌ల్లో 102.71 సగటుతో 2876రన్స్ చేయగా..జోరూట్ 47ఇన్నింగ్స్‌ల్లో 91.59 సగటుతో 2473 రన్స్ చేశాడు. విరాట్ కోహ్లీ 105 ఇన్నింగ్స్‌ల్లో 6235 రన్స్ సాధించగా, అతని సగటు 89.07. వన్డేల్లోకి తిరిగి వచ్చిన జో రూట్... భారత్‌తో సిరీస్‌లో చెలరేగి ఆడుతున్నాడు. తొలి వన్డేలో 76 పరుగులతో అజేయంగా నిలిచాడు. రెండో వన్డేలోనూ 99 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మొత్తంగా అజేయంగా 175 రన్స్ సాధించాడు.

234 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లండ్ ఆరంభంలోనే 2 వికెట్లు కోల్పోయినా, రూట్ నిలకడగా బ్యాటింగ్ చేస్తూ హ్యారీ బ్రూక్, సామ్ కరన్, జోస్ బట్లర్, విల్ జాక్స్‌లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి ఇంగ్లాండ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. 45వ ఓవర్ తొలి బంతికే అట్కిన్సన్ బౌండరీ కొట్టడంతో జో రూట్ 99 నాటౌట్‌గా నిలిచిపోయాడు. వన్డే చరిత్రలో 99 నాటౌట్‌తో అజేయంగా నిలిచిన తొలి ఇంగ్లండ్ బ్యాటర్‌గా రూట్ మరో రికార్డు నెలకొల్పాడు. అలాగే భారత్‌పై 1000 వన్డే పరుగులు పూర్తి చేసిన మూడో ఇంగ్లండ్ బ్యాటర్‌గా నిలిచాడు.




## రూ.7764 కోట్లతో లాభాల్లో జియో జోష్

**ముంబయి,జులై 17:** ముకేష్ అంబాని ఆధ్వర్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ తొలిత్రైమాసికంలో రూ.20,946 కోట్ల నికరలాభం ఆర్జించింది. గతఏడాది 26,994కోట్లతో పోలిస్తే నికరలాభం 22శాతం తగ్గింది. గత ఏడాది తొలి ప్రతైమాసికంలో ఏసియన్‌పెయింట్స్‌లో రూ.8924కోట్ల రిలయన్స్ తన వాటాలు విక్రయించడంవల్ల వన్‌టైమ్ లబ్ధికింద లాభంలో వృద్ధిని చూపింది. ఆయిల్‌టు కెమికల్స్, రిటైల్, డిజిటల్ వ్యాపారాలు రాణించడంతో మెరుగైన ఫలితాలు కంపెనీ ప్రకటించింది. కంపెనీ రాబడులు 25శాతం వృద్ధిచెంది రూ.2.48 లక్షలకోట్లనుంచి 3.11లక్షల కోట్లకు పెరిగింది. రిలయన్స్ డిజిటల్ విబాగం జియో ఈసారి భారీ లాభాలునమోదుచేసింది. గతఏడాదితోపోలిస్తే 9శాతం వృద్ధితో రూ.7764 కోట్లు ఆర్జించింది. 12శాతం వృద్ధితో రూ.39,173 కోట్లు రాబడులు సాధించింది. సమీక్షా త్రైమాసికంలో ప్రతి కస్టమరునుంచి సగటు ఆదాయం రూ.215.6కి పెరిగితే సగటు డేటా వినియోగం నెలకు 43.7 జిబికి చేరిందని కంపెనీ ప్రకటించింది. ఈ త్రైమాసికంలోనే కంపెనీ 89 లక్షలమంది కొత్త చందాదారులను చేర్చుకోగలిగింది. జియో ఫైనాన్షియల్స్ షేర్లు ఇంట్రాడేలో ఆరుశాతంపెరిగింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబయి,జులై 17:** మిశ్రమ అంతర్జాతీయ సంకేతాలు ఉన్నప్పటికీ శుక్రవారం దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో బలమైన కొనుగోళ్లు నమోదవడంతో పాటు టెక్ మహీంద్రా, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ త్రైమాసిక ఫలితాలు అంచనాలకు మించి రావడం మార్కెట్లకు ఊతమిచ్చింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ జూన్ త్రైమాసికఫలితాలపై నెలకొన్న సానుకూల అంచనాలు కూడా భారీ షేర్లలో కొనుగోళ్లను పెంచాయి.

మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు నష్టాల్లో ముగియడం వల్ల లాభాలు ప్రధానంగా లార్జ్‌క్యాప్ షేర్లకే పరిమితమైనట్లు స్పష్టమైంది. ఎస్అండ్‌పీ బీఎస్ఈ సెన్సెక్స్ 964.58పాయింట్లు పెరిగి 78,151.45 వద్ద ముగిసింది. నిఫ్టీ50 సూచీ 261.55పాయింట్లు ఎగసి 24,334.30వద్ద స్థిరపడింది. ఐసీఐసీఐ బ్యాంక్ షేరు 2.52 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.48 శాతం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.55 శాతం లాభపడి నిఫ్టీ ర్యాలీకి ప్రధానంగా దోహదపడ్డాయి. విస్తృత మార్కెట్ బలహీనమేబీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.19 శాతం క్షీణించింది. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 0.76 శాతం పడిపోయాయి. బీఎస్ఈలో 1,722 షేర్లు లాభపడగా, 2,500 షేర్లు నష్టపోయాయి. 193 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. రూపాయి, బంగారం, ముడి చమురువిదేశీ మారకద్రవ్య మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి స్వల్పంగా బలపడింది. పాక్షికంగా మార్పిడి రేటున్న రూపాయి విలువ గత ముగింపు 96.4200తో పోలిస్తే 96.2800 వద్ద ట్రేడైంది. ఎంసీఎక్స్‌లో ఆగస్టు 5, 2026 డెలివరీ గోల్డ్ ఫ్యూచర్స్ 0.24 శాతం పెరిగి రూ.1,40,687 వద్దకు చేరాయి. అంతర్జాతీయ మార్కెట్లో సెప్టెంబర్ 2026 డెలివరీ బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 1.66 డాలర్లు (1.97 శాతం) పెరిగి 85.89 డాలర్లకు చేరుకుంది.

ఫెడరల్ బ్యాంక్ షేరు 6.55 శాతం ఎగిసింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 2.99 శాతం లాభపడింది. తొలి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ నికర లాభం రూ.830 కోట్లకు పెరిగింది. టెక్ మహీంద్రా 3.96 శాతం ఎగసింది. జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి కంపెనీ స్థిరమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. విప్రో షేరు 1.04 శాతం పడిపోయింది. కంపెనీ నికర లాభం 4.69 శాతం తగ్గి రూ.3,356.3 కోట్లుగా నమోదైంది.

అమల్ షేరు బలమైన త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో 20 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. సియట్ షేరు 7.28 శాతం క్షీణించింది. వీవర్క్ ఇండియా మేనేజ్‌మెంట్ షేరు 6.68 శాతం పడిపోయింది. ఇండోబెల్ ఇన్సులేషన్స్ షేరు 14.82 శాతం ఎగిసింది. సుందరం బ్రేక్ లైనింగ్స్ నుంచి మొత్తం రూ.14.75 కోట్ల విలువైన నాలుగు దేశీయ ఆర్డర్లు పొందినట్లు కంపెనీ వెల్లడించింది. పాలీక్యాబ్ ఇండియా షేరు 3.99 శాతం క్షీణించింది. కాలిబర్ మైనింగ్ అండ్ లాజిస్టిక్స్ ఐపీఓకు తొలి రోజే మంచి స్పందన లభించింది. శుక్రవారం సాయంత్రం 4:36 గంటల నాటికి ఎన్ఎస్ఈ గణాంకాల ప్రకారం, ఆఫర్ చేసిన 78.35 లక్షల షేర్లకు గాను 92.02 లక్షల షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో ఇష్యూ 1.17 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఈ ఐపీఓ జూలై 17న ప్రారంభమై జూలై 21న ముగియనుంది. ఒక్కో షేరు ధర బ్యాండ్‌ను రూ.402 నుంచి రూ.424 మధ్య నిర్ణయించారు.


## రూ.12వేల కోట్ల నిధుల సమీకరణకు ఎన్టీపీసీ



**న్యూఢిల్లీ,జులై 17:** ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎన్టీపీసీ రూ.12వేల కోట్ల వరకు నాన్‌కన్వర్టిబుల్ డిబెంచర్ల జారీ ద్వారా నిధులు సమీకరించే ప్రతిపాదనను ఈ నెల 24న జరిగే బోర్డు సమావేశంలో పరిశీలించనుంది. ఈ మేరకు సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం అందించింది. జూన్ 30 ముగిసిన తొలి త్రైమాసికానికి సంబంధించిన ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను కూడా ఆడిట్ కమిటీ సమీక్ష అనంతరం ఇదే సమావేశంలో బోర్డు ఆమోదించనుంది. నిధుల సమీకరణలో భాగంగా భద్రత కలిగిన లేదా భద్రతలేని, రీడీమ్ చేయగల, పన్ను విధించే లేదా పన్ను మినహాయింపు కలిగిన, క్యుములేటివ్ లేదా నాన్‌క్యుములేటివ్ నాన్‌కన్వర్టిబుల్ డిబెంచర్లు జారీ చేయాలని సంస్థ ప్రతిపాదించింది. మొత్తం సమీకరణ పరిమితి రూ.12వేల కోట్ల వరకు ఉండనుంది. ఈ ప్రతిపాదనకు కంపెనీ రానున్న వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదం అవసరమని ఎన్టీపీసీ వెల్లడించింది. దేశంలో అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఉన్న ఎన్టీపీసీ ప్రస్తుతం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తితో పాటు పునరుత్పాదక ఇంధన రంగంలోనూ భారీ పెట్టుబడులు పెడుతున్నందున మూలధన అవసరాలకోసం ఈ నిధుల సమీకరణ చేపడుతోంది.

ఈ ఏడాది ప్రారంభంలో, విద్యుత్ గ్రిడ్‌కు మరింత సౌలభ్యం కల్పించేందుకు కేవలం 25 శాతం లోడ్‌తో కూడా పనిచేసే సబ్‌క్రిటికల్ బొగ్గు ఆధారిత విద్యుత్ యూనిట్లను పునరుద్ధరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది. జలవిద్యుత్, గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి, బ్యాటరీ నిల్వ సామర్థ్యం తగిన స్థాయిలో లేకపోవడంతో గ్రిడ్ సమతుల్యత బాధ్యత ప్రధానంగా బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలపైనే ఉందని కంపెనీ పేర్కొంది. ఎన్టీపీసీకి చెందిన మొత్తం థర్మల్ విద్యుత్ ప్లాంట్లు విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉన్న సమయంలో కూడా కనిష్ఠంగా 55 శాతం లోడ్‌తో పనిచేసే సాంకేతిక సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని, గత మే నెలలో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ రూ.ఐదువేల కోట్ల వరకు ఎన్‌సీడీల ద్వారా నిధులు సమీకరించేందుకు ఆమోదం తెలిపింది.

డేటా సెంటర్లతో కలిసి సంయుక్త సంస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ నాలుగో త్రైమాసికంలో నికర లాభం వార్షిక ప్రాతిపదికన 15.5 శాతం తగ్గి రూ.197 కోట్లకు చేరగా, ఆదాయం మాత్రం 46.7 శాతం పెరిగి రూ.912.6 కోట్లకు చేరింది. ఇక నిధుల సమీకరణ ప్రతిపాదన ప్రకటనకు ముందు, ఎన్టీపీసీ షేరు ఎన్ఎస్ఈలో 0.16 శాతం క్షీణించి రూ.341.90 వద్ద ముగిసింది.




## ఫెడరల్ బ్యాంకు లాభాలు రూ.1177 కోట్లు

**ముంబై,జులై 17:** ప్రైవేట్ రంగ ఫెడరల్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో నికరలాభాన్ని పెంచుకోవడంతో బ్యాంక్ భవిష్యత్ రుణ వృద్ధి, నికర వడ్డీ మార్జిను, ప్రొవిజనింగ్ ధోరణి, యాజమాన్యం ఇచ్చిన మార్గదర్శకత్వంపై పెట్టుబడిదారులు దృష్టిసారించారు. ఎన్ఎస్ఈలో ఫెడరల్ బ్యాంక్ షేరుధర రూ.326.60 వద్ద గత ముగింపుతో పోలిస్తే దాదాపు 5 శాతం పెరిగి రూ.341.50 వద్ద ట్రేడైంది. జూన్ త్రైమాసికంలో ఫెడరల్ బ్యాంక్ రూ.1,177 కోట్ల నికర లాభం నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన రూ.862 కోట్లతో పోలిస్తే ఇది 36.6 శాతం వృద్ధి. ఎన్ఐఐ అంచనాలను మించిబ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 26.1 శాతం పెరిగి 2,946 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది 2,337 కోట్లు. మార్కెట్ అంచనా రూ.2,851 కోట్లు కాగా, బ్యాంక్ దానిని అధిగమించింది. ప్రొవిజన్లు తగ్గింపు బ్యాంక్ ప్రొవిజన్లను గత ఏడాది రూ.400 కోట్ల నుంచి రూ.317 కోట్లకు తగ్గించింది. మరోవైపు పన్ను వ్యయం రూ.294.4 కోట్ల నుంచి రూ.402.7 కోట్లకు పెరిగింది. స్థూల ఎన్‌పీఏ నిష్పత్తి 1.62 శాతం నుంచి 1.52 శాతానికి తగ్గింది. నెట్ ఎన్‌పీఏ నిష్పత్తి 0.20 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గింది. ప్రొవిజన్ల తగ్గింపు, ఎన్‌పీఏ నిష్పత్తుల మెరుగుదల బ్యాంక్ రుణ బుక్ నాణ్యత బలపడుతున్నట్లు సూచిస్తున్నాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఫెడరల్ బ్యాంక్ షేర్లు గత 12 నెలల్లో 61 శాతానికి పైగా లాభపడ్డాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 28 శాతానికి పైగా పెరిగాయి.

## ఆర్‌బీఎల్ బ్యాంక్ తొలి త్రైమాసిక లాభం 26.6 పెరుగుదల




**ముంబై,జులై 17:** ప్రైవేట్ రంగ ఆర్‌బీఎల్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో నికర లాభం 26.6 శాతం పెరిగి రూ.254 కోట్లకు చేరుకుంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో ఈ లాభం రూ.200 కోట్లుగా ఉంది. బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 12 శాతం పెరిగి రూ.1,654 కోట్లకు చేరుకుంది. నిర్వహణలాభాలు 31.3శాతం పెరిగి రూ.923 కోట్లకు చేరగా, గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ.703 కోట్లుగా నమోదైంది. బ్యాంక్ ప్రొవిజన్లు వార్షిక ప్రాతిపదికన రూ.442 కోట్ల నుంచి రూ.599 కోట్లకు పెరిగాయి.

త్రైమాసిక ప్రాతిపదికన చూస్తే గత త్రైమాసికంలోని రూ.678 కోట్లతో పోలిస్తే తగ్గాయి. ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. గ్రాస్ ఎన్‌పిఎ గత త్రైమాసికంలోని 1.45 శాతం నుంచి 1.30 శాతానికి తగ్గగా, నెట్ ఎన్‌పీఏ 0.39 శాతం నుంచి 0.37 శాతానికి తగ్గింది. బ్యాంక్ నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ మాత్రం 4.41 శాతం నుంచి 4.13 శాతానికి తగ్గింది. అంటే 28 బేసిస్ పాయింట్లు క్షీణించింది. బ్యాంక్ డైరెక్టర్ల బోర్డు డెట్ ఇన్‌స్ట్రుమెంట్ల ద్వారా రూ.10వేల కోట్ల వరకు నిధులు సమీకరించేం దుకు ఆమోదం తెలిపింది. అలాగే మొత్తం రుణ పరిమితిని రూ.40,000 కోట్ల వరకు పెంచేందుకు కూడా అనుమతి ఇచ్చింది.

ఎమిరేట్స్ ఎన్‌బీడీ ప్రతినిధులకు బోర్డులో స్థానంఎమిరేట్స్ ఎన్‌బీడీ కొనుగోలు ప్రక్రియ తర్వాత ఎన్బీడీ ప్రతినిధులను బ్యాంక్ బోర్డులో నియమించాలని ప్రతిపాదించింది. ఇందులో సూర్యనారాయణన్ సుబ్రహ్మణియన్‌ను స్వతంత్ర డైరెక్టర్‌గా, షేన్ కీత్ నెల్సన్, పాట్రిక్ జాన్ సుల్లివన్‌లను నాన్‌ఇండిపెండెంట్ డైరెక్టర్లుగా నియమించనున్నట్లు వెల్లడించింది.




## పూనావాలా ఫిన్‌కార్ప్ నికరలాభం రూ.308 కోట్లు

**ముంబై,జులై 17:** పూనావాలా ఫిన్‌కార్ప్ తొలి త్రైమాసికం ఆదాయంలో బలమైన వృద్ధి, మార్జిన్ల మెరుగుదల, ఆస్తుల నాణ్యత స్థిరంగా కొనసాగడం వల్ల కంపెనీ నికర లాభం గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు ఐదు రెట్లు పెరిగింది. రూ.308 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.62.6కోట్లు మాత్రమే. వరుస త్రైమాసిక ప్రాతిపదికన కూడా మార్చి త్రైమాసికంలోని రూ.255 కోట్ల నుంచి లాభం పెరిగింది. కంపెనీ మొత్తం ఆదాయం సంవత్సర ప్రాతిపదికన 77.8శాతం పెరిగి 2,337 కోట్లకు చేరుకుంది. గతఏడాది ఇదే కాలంలో ఇది 1,314 కోట్లు. 2026 జూన్ 30నాటికి కంపెనీ అసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ 67,054 కోట్లుగా నమోదైంది. నెట్ ఇంటరెస్ట్ ఇన్‌కమ్ వరుస త్రైమాసికంతో పోలిస్తే 10.9 శాతం పెరిగి రూ.1,415 కోట్లకు చేరుకుంది. నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ కూడా 9.05 శాతం నుంచి 9.10శాతానికి మెరుగుపడింది. ప్రీప్రొవిజన్ ఆపరేటింగ్ ప్రాఫిట్ 12.9 శాతం పెరిగి రూ.785 కోట్లకు చేరుకుంది. లాభదాయకత సూచికల్లోనూ కంపెనీ పురోగతి సాధించింది. రిటర్న్ ఆన్ అసెట్స్ గత త్రైమాసికంలోని 1.81 శాతం నుంచి 1.98 శాతానికి పెరగగా, గతఏడాది ఇదేకాలంలో ఇది0.68శాతంగాఉంది. ఆస్తుల నాణ్యత కూడా మరింత మెరుగుపడింది. స్థూల నిరర్థక ఆస్తులు 1.44శాతం నుంచి 1.37 శాతానికి, నెట్ నిరర్థక ఆస్తులు0.74శాతం నుంచి 0.70శాతానికి తగ్గాయి. కంపెనీ రుణ పుస్తకంలో స్టేజ్1 ఆస్తుల వాటా 97.6 శాతానికి పెరిగింది. కంపెనీ సెక్యూర్డ్ అన్‌సెక్యూర్డ్ రుణాల నిష్పత్తి 53:47గా కొనసాగింది. పూనావాలా ఫిన్‌కార్ప్ మూలధన పరంగా కూడా బలమైన స్థితిలో ఉంది. కంపెనీ క్యాపిటల్ అడిక్వసీ రేషియో 19.46 శాతం, జూన్ 30 నాటికి కంపెనీ వద్ద రూ.4,012 కోట్ల లిక్విడిటీబఫర్ ఉంది. రుణాల సమీకరణ వ్యయం 7.72 శాతానికి చేరుకుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.